UNIVERSAL LIBRARY
OU_204873
UNIVERSAL LIBRARY

OUP—552—7-7-66—10,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 83\B57M Accession No. 3646

Author భమిడిపాటి కామేశ్వరరావు

Title మాటవరస

This book should be returned on or before the date last marked below.

మాటవరస

[తేలికరచనలు]

భమిడిపాటి కామేశ్వరరావు

పబ్లిషర్సు : అద్దేపల్లి అండ్ కో
సరస్వతీ పవర్ ప్రెస్
రాజమహేంద్రవరము

Saraswathi Power Press, Rajahmund
Printed and Published by
A. Lakshmana Swamy Naidu
For Addepally & Co, Educational Publish
Order No. 4346/1947

మాటవరస (2)	1931
మాటవరస (3)	1933
మాటవరస (4)	1934 భూకంపం పేపరుమిల్లు విమానంమీద పన్ను
మాటవరస (5)	1937
మాటవరస (6)	1938
మాటవరస (7)	1943

[మాటవరస (1)—1930

రాజమండ్రీ

ఆర్ట్సు కాలేజీలో

22—3—1930 తారీఖున

పూర్వ విద్యార్థి సంఘ వార్షికోత్సవ సందర్భములో

శ్రీ నిడమర్తి జలదుర్గా

ప్రసాదరాయుడు గారి

అధ్యక్షత క్రింద జరి

గిన సభలో చదివినది.]

చుట్టా, బీడీ, సిగరెట్.

చుట్టా, బీడీ, సిగరెట్లు త్రిమూర్తులని చెప్పవచ్చు. వీటికి జన్మస్థానం అమెరిక్కా అని విఖ్యాతరూపమైన పొగాకు. ఈ రూపాల్లోనే కాక, పొగాకు, అనేకమైన ఇతర ఆకారాల్లో, భూమిమీద, కర్మవశంచేత, అవతారాలు ఎత్తుతుంది; తను నాశనం అయిపోయి ప్రపంచాన్ని నడిపిస్తోంది. పొగాకు ఇతరులకోసం తగులబడిపోతోంది. అదే, చుట్టా, బీడీ, సిగరెట్, స్వరూపం! పొగాకు ఇతరుల నిమిత్తం పొడుమైపోతోంది. అదే ముక్కుపొడుం స్వరూపం! (భావంలో మూకుతూక్ స్వరూపం)! పొగాకు ఇతరులకై, ఎండి, కుళ్ళి. అష్టమైన మానవులకోటి కలిసి ముక్కముక్కలు అవుతోంది. అదే మసాలా స్వరూపం! పొగాకు ఇతరులకొరకై, సున్నమై నలిగి

పోతోంది. అదే పట్టీ స్వరూపం! పొగాకు ఛత్రులకీ, శిబిచక్రవర్తికీ మల్లే నిజశరీరం కండలు చెండి ఇస్తోంది. కొందరు ఉద్యోగులు ఏకచేరీలోనో పనిమధ్యలో ఉండి, కొంటెవి జాగ్రత్త చేసి పట్టి గెల్చిన పొగాకుముక్క ఆవళింగానే అమాంతంగా కొరుక్కు తింటారు, పటికబెల్లం తిన్నట్టు. దాన్ని 'కచేరీ తాంబూలం' అంటారు—అదే కచేరీ తాంబూల స్వరూపం! ఇప్పుడు మనం పొగాకు యొక్క ధూమలక్షణాం వెల్లడిచేసి శ్రీమూర్తులనీ గురించి మాత్రమే కొంచెం ఆలోచిద్దాం (ప్రపంచంలో ఉండే ప్రతీమారుమూలలోనూ పొగాకు మతం వ్యాపించే సెయ్యదానికి ఎక్కువ అవకాశం ఉంది గనక!)

చుట్ట అనే వస్తువు పొగాకుకి తాదాత్మ్యస్వరూపం—అనగా అభేదస్వరూపం. కాని కొందరిమతం వేరు. కొన్ని చుట్టల్లో పొగాకుకాడలు మాత్రమే ఉంటాయనిన్నీ, మరికొన్నింటిల్లో పారేసిన చుట్టపీకెల కళేబరాలుంటాయనిన్నీ, వారి అభిప్రాయం. అయినప్పటికీ చుట్టయొక్క పొత్తి పొరాలు ప్రకృతి పురుషులనిన్నీ, వాటిమూలంగా పరమాత్మ కణకణలాడుతో వ్యక్తమౌతాడనిన్నీ అందరూ ఒప్పుకుంటారు. బీడీ లోపలిభాగం పొగాకు తుక్కు అయినప్పటికీ, బాహ్యం మాత్రం వేకపత్రం—తునికీ ఆకు, కొండొకచో జిల్లేడు. సిగరెట్టు లోపలిభాగం, అనేక ఓషధుల సాహాయ్యంచేత పొగాకుయొక్క కసటు పోగొట్టుగుని నవ్యసౌరభం ఆర్జించి, కాకితపు దాంపత్యంకలిగి ఉన్న నవీనావతారం. సిగరెట్

స్వరూపం కాక, తక్కిన రెండూ హిందూదేశానికి చెందినవే అని ఒప్పుకోవచ్చు. బీడీ మహమ్మదీయులది, ఆపత్రంకూడా వారి దేశంలోనే దొరుకుతుంది. ఆమాట ఋజువు చేసుకోవచ్చు పొగాకు అమెరికాలో, ఒక తెల్లఆసామీ ప్రయాణంచేస్తూ కనిపెట్టినట్టు చెబుతారు గాని, వొట్టిమాట! అది ఈ దేశందే అని చెప్పడానికి అనేకనిదర్శనా లున్నాయి. సోమపానం, ధూమపానం గురించి సెలవిచ్చినట్టే ధూమపత్రంగురించి కూడాఅనేకమంది ఋషులు స్పష్టంగా, తేగేసి, సెలవిచ్చారు వెనక బాగా చుట్టకాల్చడంచేత ధూమబిరుదు తెచ్చుగున్న ఒకాయనయొక్క సంతతి వాడేట ధౌమ్యుడనే అబ్బాయి! ఇంకా ఇతరనిదర్శనాలు కావలిస్తే, 'రిసర్చి' చేస్తే, మనకి ఏవిధంగా సాక్ష్యాలుకావాలంటే ఆవిధంగా, రాగిరేకులు, తాళపత్రగ్రంథాలు, నాణాలు వగైరాలు దొరుకుతాయి. మనకి, ప్రతికూలంగా ఉండేవికూడా దొరికితే దొరకవచ్చుగాని అది రిసర్చిగనక వాటిని కప్పిపుచ్చడం లో ప్రత్యవాయము లేదు. అందుకని చుట్టగురించి మన స్వవిషయంలా మాట్లాడుకోవచ్చు. చుట్ట అంటించడానికి పూర్వం చివరకొన పంటితో కొరుకుతారు—చివరమెలెట్టి వుండడంవల్ల ఓచివరనించి ఓచివరికి గాలిలాగటానికి రాధారిలేదేమో అనేభయంచొప్పున. బీడీ వెలిగించడానికి పూర్వం, దాన్నితల్లకిందులుగా పెదవులలోపలికి పట్టుగుని, పెదవులుబిగించి, వెలిగించబోయే వేళ్ళకి ఆవిరి పెడతారు—కొంత ఆవిరితడి దానికితగిలి అది హెచ్చు తగ్గులు

లేకుండా గుండ్రంగా కాలుకుంటూ రావడానికిన్నీ, లోపల వేంచేసి ఉన్నటువంటి పొగాకురేణువులు పీల్చే చివర నక్కి ఉండి, బీడీ వెలిగించి ఆదుర్దాగా పీల్చగానే, ఆ మొదటి పీలువులోనే గొంతుకలో ప్రవేశిస్తాయేమో, వాటికిముందస్తుగా ఉద్వాసన చెప్పకపోతే ఎల్లాగురీ, అనే అభిప్రాయంతో టీసీ! సిగరెట్టు ముట్టించడానికి పూర్వం, దాన్ని పుస్తకంలాంటి బల్లపరుపు ప్రదేశంమీద ఉంచి, అరిచేత్తో నొక్కి, ఇటూ అటూ రెండుమూడుసార్లు అప్పడాల కర్రసుత్తే దొల్లించి, తీసి, పుస్తకాన్నెత్తి, మెల్లిగా తాటిస్తారు—అది లోగడ కట్టుబారి ఉండినట్టయినా పొగ సజావుగా రాకపోతుందేమో అని భయమేసి. ఇలాగ్గా ఈస్వరూపాలు జీవం దాలుస్తాయి. ఈమూడింటిలోకీ బీడీ అదోకమోస్తరు "జంతువు. ఏమాత్రం వ్యవధానం లేక పెద్దపనిలోఉండి ఒక్కదమ్ము, లిస్తాలో, లాగిపోడానికిమాత్రం టైము సరిపోయే పెద్ద ఉద్యోగస్తులూ, కాసికి చాలావస్తాయిగదా ఎప్పుడు పారేసినా పారెయ్యొచ్చు, మనస్సుకేమీబాధ లేకుండా--అనుకునే కొద్దివాళ్ళూ, ఎవళ్ళైనా చేయిచాస్తే, క్షోభ లేకుండా వాడికి ఓటివ్వొచ్చును--అనేవాళ్ళూ వగైరాలు బీడీసేవిస్తారు. అయితే, ఓ కాలిబీడీలకి ఓఅగ్గి పెట్టినా అధమంకాలాలి గనుకనున్నూ, ఎక్కడేనా ఆ జంతువు తాలూకు ఒక నెరుసు పడిందంటే ఆ చుట్టుప్రక్క ప్రాంతం అంతా దగ్ధపటలం అవుతుందనే భయంచేతనున్నూ దాని ప్రచారం కొన్ని కొన్ని చోట్ల ఉంటుంది.

ఇక చుట్టా సిగరెట్లని రెండింటినీ మాత్రమే పోల్చాలంటే, చుట్ట మోటు, సిగరెట్టు నీటు, చుట్ట నల్లజాతి, సిగరెట్టు తెల్ల జాతి. చుట్టఅంతా పొగాకే గనక, అది పత్రగంధము, కాబట్టి ఆధునికం. ఇంగ్లీషుచదువుకీ సిగరెట్టుకీ సంబంధం ఉందని ఋజువు చూపించడానికే సిగరెట్టు కాకితంతో చేశారని కొందరనమ్మకం. చుట్టవాసన చుట్టకంపు, సిగరెట్టువాసన సిగరెట్టుపరిమళం. ఆ పరిమళం గ్రహించలేనివాడు తనకి మళ్ళీ మహా ఇంగ్లీషువచ్చునని ఏ మొహం పెట్టుకుని చెప్పుకోడం అని కొందరి ఊహ. ఏమంటే! ఆ సిగరెట్టువాసన కేవలం ఆ ఇంగ్లీషు వాసనేనండీ!

ఈ రెండు స్వరూపాలూ కూడా వాయురూపేణా మాయమై, జగత్తంతా చివరకి మాయగదా అని చెప్పక చెబుతూంటాయి. అవి వెలిగి వెలిగి బూడిదకూడా అవుతాయి. ఆ విషయంలో చుట్టబూడిదే పేరుపొందింది. దాన్ని కొందరు చదువు పిలుపులు పిలవక "చుట్ట విభూతి" అంటారు. కొందరు రహస్యంగా చుట్టకాల్చేవాళ్ళు అల్లాంటి విభూతి జాగ్రత్తగా ఖాళీ అగ్గిపెట్టెల్లో కిందరాలకుండా విదిపి అది కురుపులకి మందుగా వాడుతున్నారట, మతాబా బూడిద వాడినట్టు! సిగరెట్టు విభూతికి అంత తెల్లదనంలేదు, పేరూలేదు. అందుకనే అది జాగ్రత్తచెయ్యరు. కొందరు, తక్కినవేళ్ళతో సిగరెట్టు పట్టుకుని చూపుడువేలు ఒక్కటే మాత్రం ఆడిసయించి, ఆ విభూతి ఊడగొడతారు. మరి కొందరు దాన్ని తర్జనీ మధ్య

మాలతో నొక్కి ఉంచి, ఒక్క చిటికెలో ఆ విభూతి విసర్జిస్తారు. క్రియకి, గాలి గాలిలో కలిసిపోతుందర్రా అని ఈ రెండూ కూడా సెలవిచ్చినా, వీటిల్లోనూ మళ్ళీ కొంత తేడా ఉంది. సిగరెట్టుముట్టుకి అంతా ఆఖరికి శూన్యమే అంటుంది. చుట్ట అల్లా అనదు. చుట్టకాల్చేవాళ్ళు ఉమ్ములు వేస్తుంటారు. (ఉమ్ములవిషయంలో వీళ్ళని మించేవాళ్ళు మరోళ్ళున్నారు, మసాలా కిళ్లీలవాళ్లు! ఆ ఉమ్ముల అభిప్రాయం ఏమంటే, చివరికి జగత్తంతా గాలిలో కలిసిపోదు, ఉంటే జలప్రళయం ఉండచ్చుస్మీ! అని. ఉంటే ఉండడం ఎంచేతంటే, కొందరు కొందరు చుట్టేశ్వరులు ఆ ఉమ్మి మింగేస్తారు. చుట్టలో పొగాకు చుట్టుగుని ఉండడంవల్ల దాన్లోనే ఎక్కువ తిరగడం ఉంది. సిగరెట్టులో వక్రత లేదుగాని, చీలిపోడం ఉంది. చుట్టలో ఉండేచేదు, రంగు, గిర వగైరాలు సిగరెట్టులో మృగ్యం. ఆరిందా జనంమధ్య ఉన్నప్పుడు సిగరెట్టే పీల్చాలి అనిన్నీ, తప్పనిసరియై ఇతర స్వరూపాలు దొరకనిస్థలంలో మాత్రం బీడీ ఊదుకోవచ్చుననిన్నీ, కేవలం బాహ్యానికి వెళ్ళి కాల్చడానికే చుట్టపుట్టిందనిన్నీ సిగరెట్ పక్షపాతులైన స్నేహితులు వాదిస్తారు. కాని, ఒంటరిగా ఉన్నవాడికి చుట్టే చుట్టం. ఎంచేతంటే, ఒక్కొక్కడు, కుర్చీలో కూర్చుని, చుట్టకాలుస్తూ, పొగకేసి చూస్తూ, గంటలకి గంటలు గడుపుతూ, పర్యవసానం శూన్యం అయినా దీక్షగా ఏదో ఆలోచిస్తూన్నట్టు గంభీరంగా ఉండగలడు. సిగరెట్టువాడు అలా ఉండజాలడు. చుట్ట

వాడు, తను ఏదో మూల కూర్చునిఉన్నా, ప్రపంచం జరగడం విషయంలో తన ఖండాయింపు కూడా కొన్ని వాళ్ళు ఉన్నట్టు కనిపిస్తాడు. కాని, కిల్లీనమిలే ప్రైమూలోనే చుట్టకాల్చడానికి వీల్లేకపోవడం చుట్టయొక్క దౌర్భాగ్యం. ఆ కాలం సిగరెట్టుది. అందుకనే, భోజనమై, తాంబూలం వేసుకుని, అద్దం ఎదట "నెక్టై" ముడేసుగుంటూ, పెదవి చివర సిగరెట్టు ఊగిసలాడుతుండగా, అప్పుడే మాటలు చెబుతూ, నాగరికత కాపాడుతూన్న ఉద్యోగులు తొమ్మిదిన్నరకి ఇళ్ళల్లో దొరుకుతారు. చుట్టకాల్చడానికి దాన్ని పళ్ళతో దబాయించి పట్టుగోవాలి. అందుకని, ఇవతలచివర అగ్ని కవతల చివర (లాలా) జలం. సిగరెట్టుని పళ్ళతో నొక్కినవాడు వొఠ్ఠి అభాంద్రాపీనుగు. వాడు, అది ఎంతకోమలం అయినదో గ్రహించనివాడు; వాడిపళ్లు ఊడకొట్టినా పాపంలేదన్నాడు ఒక సిగరెట్టిస్టు! అంచేత, దాన్ని పెదవులతో పట్టాలి. ఆమాటకొస్తే కొందరు ప్రజ్ఞావంతులు పెదవి చివరతో కూడా సిగరెట్టుని నిలబెడతారు, మీసం మీద నిమ్మకాయ నిలబెట్టినట్టు. అందుమూలాన్ని, సిగరెట్టు ఇవతలకొన తడిగా ఉండదు. ఆ కారణంవల్ల, సిగరెట్టులోని అద్వితీయవిశేషం ఏమిటంటే, అది మధ్యరంగంలో తీసి, ద్వితీయుడికిఇచ్చి, వాడిప్రాణం రక్షించచ్చు, ఆట్టే ఎంగిలి కలియకుండా! ఈ అవాంతరం తప్పిపోయే టందుకుగాను, కొందరు మిత్రులు ముందే సిగరెట్టుని సమద్విఖండనచేసి చెరోసగం మొదట్లోనే పుచ్చుగుంటున్నారు. ఇది అరుదు. చుట్ట

జంతువుకి ఇల్లాంటి ప్రజ్ఞలేదు. కాని అందులో విశేషం మరోటి ఉంది. కాల్చేఆసామీయే దాన్ని తల్లకిందులుచేసి పెదవులతో పట్టుకోవచ్చు. ఇది కొన్ని కొన్నిరకాల సోదరసోదరీమణులలో అభ్యాసం. చుట్టపొగ ముక్కులోంచి తెప్పించడం అంత సులభం కాదు; అందులో పాటి ఆకు మరీ శను. ముక్కులోంచి పొగలొస్తూ ఉంటేనే కొందరు సిగరెట్టు కాల్చడం. చుట్ట కాలుస్తూ మాట్లాడితే, కథవధాలు వగైరాలు పలకవు: విశేషాలకి చిరాకు. సిగరెట్టుకాలుస్తూన్నప్పుడు, ఓష్ఠ్యంతప్పు, కడమా అక్షరాలన్నీ, మాతి ఏవంకరగానో పెట్టిపలకవచ్చు, పళ్ళకి ఏమీ లేదుగనక! చుట్టలో మరో చిక్కుంది. ఎవరో అస్తమానం ఇలాగ పనిమానుకుని పీలుస్తూంటేగాని ఆరి పోతుంది, వెధవ ఆరిపోడం ఇదీను! అందులో చుట్టఆరిపోడం ఉండదే, అది నా సొంత ప్రారబ్ధాల్లో ఒకటి. అందుకనే కొందరు చుట్టకాలుస్తూండగానే ఏమరుపాటుగా నిద్రపోయినా ఏమీ ప్రమాదంలేదు. అది పట్టుతప్పి పడిపోయేవేళకి ఆరే ఉంటుంది. కాని, సిగరెట్టు ఎక్కువ బాధ్యతవహించిన ప్రాణి. సిగరెట్టుని అంటించి ఒదిలిపెడితేసరి, దానిపని అది క్రమేపీ చేసుకుంటూ పోతుంది, వెనకాల కొందరు లాగేవాళ్ళు ఉన్నాసరే, మానినాసరే. అనగా దానికి చూపిస్తే అందుకు పోగల తెలివి ఉంది. సిగరెట్టుకి పునర్జన్మలేదు. చుట్ట చాలా పాపం చేసుకున్న ఘటం గావును, దానికి పునర్జన్మలు ఉన్నాయి. అనగా, ఎవడేనా సోదరుడు కాల్చేకాల్చేచుట్ట

ఆరిపి, తలపాగ లోనో, గోచమూలో పెట్టి కాస్సేపటికి మళ్ళీముట్టిస్తూంటాడు. అది వాడికి బాగుండో, తప్పనిసరో గాని కడంవాళ్లుచస్తారు. మంచిచుట్ట వాసనేస్తేనే డోక్కునే వాళ్లు, చుట్ట యొక్క జన్మాంతరవాసన తోటిఘూర్ణిల్లుతారు. చుట్టలో మరో పేచీ ఉంది. ఒకొక్కప్పుడు దానికి చిన్న "బుసి" ఉండి, పీల్చేవాడికి అంకిళ్లు పడిపోయినా సరే, పొగమాత్రం రాదు, చచ్చినా! దాంతోటి, ఆపీల్చేవాడికి ఊహాకోపం జాస్తీఅయి చుట్టు పక్కవాళ్ళని చంపాలని ఉంటుంది. అల్లాకొంత ప్రయత్నించి, కొనకి, ఏకాగితమో చుట్టబెట్టుగుని ఎల్లానో ఇదవుతాడు. సిగరెట్టులో ఈక్షోభ లేదు చుట్టవల్ల పళ్ళన్నీ జీవితంలోనే పొగచూరడం కాక, పెదవి మీద వాతలుకూడాను. అదీగాక, చుట్టకాల్చడం అనేది ఒక పనిలా కనిపిస్తుంది, సిగరెట్టు కాల్చడం పనిగాని పని—అందుకనే సిగరెట్టు చదువుకున్నవాడికోడి! చుట్ట వెనకంతో, ఇప్పుడూ, ఎప్పుడూ అంతే! సిగరెట్టు స్వల్పకాలంలోనే మారుతుంది, కొత్తమార్కుది దిగుతుంది. ఇంత తెలివితేటలతో ఉన్న సిగరెట్టు కాల్చడం వల్ల ఉండే లాభాలు తియ్యడానికీ, ఉన్నాయేమో చూడడానికీ, ఓకమిటీవారు పనిచేస్తున్నారు, సులోచనాలు పెట్టుగుని. ఇది కాల్చడంవల్ల ఉండే ఖర్చు లెక్కవెయ్యడానికి మరోకమిటీ ఉన్నారు. వీరి రిపోర్టులు తేలేయోగ్యత కనిపించదు.

హెచ్చుతగ్గులు ఎల్లా ఉన్నాసరే, నేను చుట్టమానను.

మానేస్తే భూ-వాయు సమస్య పరిష్కారం కాదు ఈ ముక్కలే నాకు శరణు...అన్నాడు ఒకడు.

"ఎముక మిగిల్చి మాంసమువెల్ల భక్షించు
    క్షయరుగ్మతలకు వజ్రాయుధంబు
లోహమాందూరాల లొంగక సాధ్యమా
    కఫవాతములసిత కార్ముకంబు
శూలాన పొడిచిన లీల శూల జనించు
    అల యజీర్ణవ్యాళ సిద్ధౌషధంబు
మబ్బుపట్టిన యంత బొబ్బలు పెట్టించు
    మబ్బసాములకు సూర్యోదయంబు
జనుల నగ్నిముఖుల నొనరించు నీ చుట్ట
కంపులెల్ల పొగనంపుచుట్ట
దోమ బాధ తొలగ ద్రోయును పొగచుట్ట
చుట్ట మహిమలెన్న శూలి కగునె"

మంచిచెడ్డలు ఎల్లా ఉన్నా సరే నేను బీడీ మానను. మానేస్తే, హిందూ-మహమ్మదీయ సమస్య పరిష్కారం కాదు. ఈ ముక్కలే నాకు శరణు-అన్నాడు ఇంకోడు.

దాడీ ముందుగ వచ్చెను
    బీడీ తరువాత వచ్చె విధవిధములుగా
    బీడీ పొగలకు పాద్షా
    వడీ కావనడి పురుషుడెల్లా హైనం.

నులుపు బలుపులు ఎల్లా ఉన్నా సరే నేను సిగరెట్టు మానను.

మాన్తే, ప్రాచ్య-పాశ్చాత్య సమన్వయ పరిష్కారం కాదు. ఈముక్కలే నాకు శరణు-అన్నాడు మరొకడు.

నాగరికత లేని ప్రజ
సిగరెట్ చవి చూడకుండ సిగరెట్ పొగరెట్
సిగసిగరెట్ పొగపొగరెట్
సిగరెట్ పొగరెట్టటంటు చెప్పను "న్యూట్రల్జీ"

ఇలాగ్గా, ధూమ విషయంలో హిందువులు యథాశక్తి పనిచేస్తున్నారు. కాని అంతా సహకరిస్తేగాని కార్యం నెరవేరదు. అంతా చేతులు కలిపి పనిచెయ్యాలి. ధూమము, కీర్తికిన్నీ సున్నేకీ తెలుపు కాబట్టి, ఏనాడు హిందూదేశమంతా ఏకమై పొగపీల్చి వదలుతుందో, నాడే ఈ దేశపు శుభ్రకీర్తి దశదిశలా వ్యాపిస్తుంది. స్త్రీలుకొందరు ఇంగ్లీషు నేర్చి, పురుషులతో సమానం అవడానికి చేస్తూన్న యత్నాలలో సిగరెట్లు సేవిస్తూ ఉండడం శుభసూచన. ఈ ధూమ స్వరూపాలని కనిపించినప్పుడల్లా అంటిస్తే, లోకకల్యాణం అట్టే దూరం ఉండదు.

రౌండు టేబుల్

ఓ చోట జరగబోయే రౌండుటేబిల్ కాన్ఫరెన్సులో వెయ్యవలసిన టేబిల్ గురించి మాటామాటా వచ్చింది. రౌండు టేబిల్ అనేది ఏదో ఊరికే గుండ్రంగా ఉండడమే కాక

సంపూర్ణంగా ఉండాలని కొందరన్నారు. మరికొందరు అట్లా వీలుకేదనిన్నీ, భూమిగాని మరి ఇతర గ్రహాలు కాని, అవి నడిచేదారులు గాని, ఏవీసంపూర్ణధోరణిలో లేవనిన్నీ, అందు చేత అయినదానికీ కానిదానికీ సంపూర్ణం అంటూ కూర్చోక పట్టి పూర్ణం ముందు పుచ్చేసుకుని ఆ పైని "సం" దెబ్బలాట ఆడితే, కడుపు నిండుతుందనిన్నీ, కాబట్టి ప్రస్తుతం టేబిల్ యొక్క ఆకారం కోడిగుడ్డులా ఉంటుందనిన్నీ, వాదించారు. టేబిల్ యొక్క ఆకారం ఎల్లా ఉన్నా అది కొంతేనా ఇటూ అటూ జరగాలంటే, టేబిల్ యొక్క ప్రతీకోడుకీ కింద చక్ర ప్రయోగం చెయ్యక తప్పదని మరికొందరు తెలివిగలవారు అన్నారు.

శారదాబిల్లు

శారదాబిల్లు శాసనం అయినా దాన్ని జనం శారదా బిల్లు అనే వాడుతూంటారు. ఈ పరిపాలనలో జనం ఆబాల గోపాలంగా ఉచ్చరించిన పేర్లల్లో ఇదొకటి. కాని ఈ మాట యొక్క వాడకం, అర్థం, వ్యాఖ్యానం పాత్రల్ని బట్టి ఉంటోంది. కొందరు దాన్ని 'శార్ధపు' బిల్లు అన్నారు— అనగా దీనితో శార్ధాలు ఆఖరు అనో, లేక దీనితో శ్రోత్రియత్వానికి శార్ధం అనో. కొందరు ఇది 'సరదా' బిల్లు అన్నారు— అనగా దీనితో జనానికి ఎక్కడలేని షోకులూ బయల్దేరు

తాయని గావును. శారద అంటే సరస్వతి గనక ఈ బిల్లువల్ల ఆడవాళ్ళు మాటలు నేర్చి మరి ఎవ్వరి మాటా లెక్కచెయ్యరు అని కొందరు. శారద అంటే 'నూతనం' అని అర్థం గనక ఈ క్రొత్తబిల్లుని శారదాబిల్లు అన్నారని కొందరు. శారద అంటే అసహ్యమైనది అని ఉంది గనక అల్లాంటి వాళ్ళ బిల్లుని శారదా బిల్లు అన్నారని కొందరు. శారదా అంటే శరదృతువులో జనించింది అని అర్థం. ఇది కూడా శరదృతువుయొక్క సామీప్యంలో పుష్పించింది కాబట్టి ఇది శారదాబిల్లు అన్నారని కొందరి మతం. శారద అంటే ఏడేసిపత్రాలు ఒకొక్క వర్ణం దగ్గరఉన్న అరటిచెట్టు అనికూడా ఉంది కదా, ఇందులో కూడా ఏకస్తూ ఏడుసార్లు ప్రతిపర్యాసకీ పత్రాలు అనే విడాకులు పుచ్చుకోడం ఉంటుండగదా అని దీన్ని శారదాబిల్లు అని ఉంటారు అని కొందరి వాదన. శా అంటే దేవతాపూజ, ర అంటే శూన్యం(అయి) దా అంటే మాపులు(ఎక్కువవుతాయి) గనక ఇది శారదాబిల్లు అని ఒకరు. శా అంటే సామర్థ్యం ర అంటే నశించి ద అంటే భేదాలు (ఎక్కువవుతాయి) గనక ఇది శారదా బిల్లు అని ఒకరు. శా అంటే శ్రేష్ఠుడు (కూడా) ర అంటే శిరస్సు (వంచి) దా అంటే భార్యని (వేడుకోవాలి) గనక దీన్ని శారదాబిల్లు అన్నారని ఒకరు. శా అంటే తేజస్సు (తో) ర అంటే వజ్రం (లాంటిదేహాలతో) ద అంటే ఓర్పుతో (జనం పుడతారు ఇప్పటి కుష్ఠిరకం కాకుండా) అంచేత ఇది శారదాబిల్లు అని ఒకరు. శా అంటే

లక్ష్మి (ఉండాలి), ర అంటే మన్మథపరిపాలన (ఉండాలి), దా అంటే వైరాగ్యం (లాభంలేదు అనేటట్టు వస్తుంది) గనక దీన్ని శారదాబిల్లు అన్నారని ఒకరు. ఒక ముసలావిడ ఈమధ్య మాట్లాడుతూ "అయితేనూ, ౧౪ ఏళ్ళలోపల పిల్లలు పెద్దమనుషులు కాకూడదంటూ పైవాళ్లు రూలు పెట్టారట నిజమేట్రా, అబ్బాయి!" అని కొడుకుని అడిగింది. రేపు ఏప్రిల్ ఒకటో తారీఖు లగాయితు ౧౪ ఏళ్ళలోగా ఇండియాలో పెళ్ళిళ్లు చెయ్యకూడదని దీని అర్థం అని ఒకావిడ వాదించింది. "అయితే, ఈ బిల్లు రెండుమూడేళ్ళదాకా ఆచరణ లోకి రాదంటారు నిజమేనా?" అని కొందరు అనుకుంటూంటారు —అల్లాఅయితే బాగుండునని వాళ్ళ లోపలఅభిప్రాయం. ఒకవేళ అల్లా జరిగితే, ప్రస్తుతం పెళ్ళిచేసిన వాళ్ళలో కొందరు పశ్చాత్తాపపడతారు.

ప్రిన్సిపాలు కాదలచినవారికి ఉండవలసిన లక్షణాలు

(ఒక కమిటీవారి అభిప్రాయం).

౧. ప్రిన్సిపాలు పొడుగేనా ఉండాలి, జబరదస్తీగా నేనా ఉండాలి, పిల్లేకొస్తే రెండిందాలా ఉండాలి.

౨. ప్రిన్సిపాలు ఇంగ్లీషే చెప్పాలిగాని, తెలుగూ, హిందూస్తానీ, శాస్త్రంకాదు.

3 ప్రిన్సిపాలు కడుంవికాకపోతే పీడాపోయిరి అధమం

సిగరెట్టయినా నాగరికతతో పీల్చడానికి తగిన గుండెధైర్యం కలిగి ఉండాలి.

౪. ప్రిన్సిపాలు అనవసరం పాలుకి రెండుసందర్భాలలోనేనా పైవారితో ఓడిపోయే స్వభావం కలిగి ఉండాలి.

౫. ప్రిన్సిపాలు మూలంగి తెలివి, అపూర్వప్రజ్ఞా కలిగి ఉండాలి. పాఠం చెప్పనక్కర్లేదు. దాన్నిబట్టి ఇతరులు ఆయన తెలివి స్థిరపడుతుంది.

౬. ప్రిన్సిపాలు సూత్రాలు ఉన్నాయికదా అని వాటిని అక్షరాలా యథాతథంగా ఆచరణలో పెట్టరాదు.

౭. ప్రిన్సిపాలు స్వజనాన్ని ప్రేమించాలి.

౮. ప్రిన్సిపాలు కొంత దాన ధర్మ బుద్ధి కలిగి ఉండాలి.

౯. ప్రిన్సిపాలు ఒకవేళ అఖండమైన తెలివికలిగి ఉన్నా, ఉద్యోగాల్ని పరీక్షకి పెట్టించకుండా ఆపకూడదు.

౧౦. ప్రిన్సిపాలు తెలివి ఉంటే, పనిచేసేవాడైనా ఎవరో ఒకమహామహుడి మాటలా వినాలి కాని, ఏదేనా చెప్ప వెళ్ళినప్పుడు తరుముకొని రాకూడదు. కుర్రాడి ఇష్టాలు కలపనూకూడదు.

౧౧. ప్రిన్సిపాలు తనకి రాకపోతే రాసేట్టు ఊరుకోవాలి గాని, ఏరోజుకు ఆరోజు పాఠం ఎవరి దగ్గరో చెప్పించుకుని క్లాసులోకి తయారుగు రాకూడదు.

౧౨. ప్రిన్సిపాలు తన సబ్జెక్టు అయేది కాకపోయేది, ఒకటేమిటి నాకన్ని సమానమేఅని ప్రతీదానిమీదా ఎక్కడ

బడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు లెక్చరు ఇవ్వడానికి (ఇంగ్లీషులో) తగినవాడు కావాలి! లేకపోతే, ఆయన తాలూకా బోర్డు ఎలిమెంటరీస్కూలు పుస్తకంలో తక్కువ అనుకుంటారు.

వార్తలు

౧. ఆంధ్రవిద్యార్థుల సమావేశం యొక్క కార్య క్రమం యావత్తున్నూ ఇంగ్లీషు భాషలోనే జరిగి ఉండడం వల్ల, వారు తమభాష మానుకోడంలో ప్రకటించిన స్వార్థత్యాగానికి సానుభూతి కనపరుస్తూ అక్కడ హాజరుకాని ఆంధ్రదేశీయులు ఒక తీర్మానమున్నూ, అరిటిపండు వొలిచినట్టు భావబోధ అయి ఉండడంవల్ల ఆమోదం వెలిబుచ్చుతూ హాజరైన ఆంధ్ర స్త్రీ బాలవృద్ధులు ఒక తీర్మానమున్నూ యేడకూలేని తమ ఇంగ్లీషుని శ్రమపడి ఆంధ్రవిద్యార్థులు నిలబెట్టినందుకు తమ అమితకృతజ్ఞత గుమ్మరిస్తూ లండన్ కవులు ఒక తీర్మానమున్నూ గావించి పంపినారని లోగడ ప్రచురింపబడిన సంగతి కల్లవార్త అని మావిలేఖరి పంపిన సవరణ నేడే మాకు చేరింది.

౨. జంతువులకూతలు, పిట్టలకూతలు, లోకంలో తక్కిన శబ్దాలన్నీ తానొక్కడే పుట్టించి సభని రంజింప చెయ్యదల్చుకున్న ఒకధ్వనికాడు టిక్కెట్టు పెట్టగా, హాస్యానికి వేంచేసిన నూరురూపాయల జనమూ, అతడు రంగంమీదకి

వచ్చేదాకా ఉండబట్టలేక, ఆయా జంతుపక్షుల ధ్వనిభేదాలు సునాయాసంగా చెయ్యి మొదలు పెట్టగానే, హాస్యగాడు టికట్టు సొమ్ము వాపసుచేసి, అట్టి అద్భుతచిత్రకళ సభవారు అభ్యాసంలేకుండానే ఆర్జించినందుకు వారిలో ఒకరికైనా మెడలు ఇవ్వకమానరని ఇచ్చేశారు. ఆ మెడలు ఒక విద్యార్థి పడినందుకు ఆ క్రములు ఎల్లానో తీసుకుని చేసుకుని కొంచెం గర్వపడాలి.

3. ఒక గ్రామఫోను కంపెనీవాళ్లు గొప్పగాయకుల దగ్గిర్నుంచి ఉచితంగా రికార్డులు పుచ్చుకోడానికి రాగపిల్లిలో దిగగానే, ఆంధ్రగాన విద్యాభక్తులగు ప్రముఖులు చాలమంది, తమకు ఆహ్వానం రాకపోయినా, కంపెనీవారికి తమరి ఆహ్వానం చేసే సంకల్పం మనస్సులో ఉన్నట్టు దివ్యదృష్టిని కనిపెట్టి, వెళ్ళగా, కంపెనీవారు స్వాగతపత్రం ఇవ్వనందున వీరు కోపంతో వెనక్కి నిష్క్రమించి సినిమాలో చేరాలని యత్నించుతున్నారని తెలిసింది.

4. రైల్వే ప్రయాణీకుల సంఘాలు కలిసి ఎన్నుకున్న ఒకాయన ప్రయాణీకుల కష్టాలగురించి రిపోర్టు తయారు చెయ్యడానికి రైల్లో తిరిగితిరిగి కనిపెట్టిన సంగతి ఏమిటంటే!— రైల్వేకంపెనీవారికిన్నీ ప్రయాణీకులకున్నూ ఎంతో అన్యోన్యంగా ఉన్నందుకు మిక్కిలి సంతోషం అవుతోంది. జనులు కంపెనీవారి మాట జవదాటడం లేదు. కంపెనీవారు రైలు పెట్టెల్లో "ఎంగిలి మూయవద్దు" అని రాసిన ప్రకారంగానే

జనం అంతా పెట్టెలోపలే, జాగ్రత్తగా, అవతలికి చెదరకుండా, ఉమ్ము వేస్తున్నారు. మరిన్ని కంపెనీవారు "దొంగలున్నారు, జాగ్రత్త" అని ఎల్లానూ రాసేశారుగదా, ఊరుకుంటే వారు వమావేశమై చిన్నపుచ్చుకుంటారేమో అని ఎంతో అయిష్టంతో చాలామంది దొంగతనాలు యథాశక్తిగా చేస్తూనే ఉన్నారు. ఇది శాంతిసూచన—అని.

౫. నిలక్రితం మాపిడిపురంలో అయి ఉన్న పెళ్ళి సందర్భంలో, కన్యాప్రదానే, పెళ్ళికొడుకువాళ్ళు కడుగుతూన్న సమయంలో, కన్యాప్రదాతకి ముచ్చెమటలూపోసేటట్టు ఓ తేలు అంటపొడిచింది. ఎంతవెతికినా తేలు దొరకలేదు. చివరకి పెళ్ళికూతురుగు అన్నగారు తన బ్యాటరీలైటు తెచ్చి "ఫోకస్" చేసిన మీదట, ఆ తేలు ఎంతా కిణుకూ బెణుకూ లేకుండా పెళ్ళికుమారుడియొక్క మడవ సెరడల్లో మకాంచేసి ఉన్నట్టు తెలియువచ్చింది.

౬. లక్షపిల్లినగరంలో చాలామంది జేరి, భార్యాభర్తలు విడాకులచట్టం ఉంటేనే చాలా బాగుంటుందని, ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ అభిప్రాయానికి ప్రతికూలంగా ఉన్నవాళ్ళని వాళ్ళు లోపలికి రానియ్యలేదు. దూసుకుపోయి వచ్చినవాళ్ళని నోరెత్తనివ్వలేదు. ఈ తీర్మానం వ్యాసుచేసినవారిలో చాలమంది భార్యలూ కారు, ఆఖరికి భర్తలేనా కారు.

౭. ఎలక్ట్రిక్ దీపాలు పెద్దగాలికి ఆరిపోయే స్వభావంకలిగి ఉండడంచేతనున్నూ—(అంటే ఆ గాలికి తీగెలు

తెగుతాయి, తెగితే దీపాలు నిద్దరోతాయి), అవి ఉంటే దెయ్యంలా ఉండడం, పోతే ఏమ్యం అయిపోవడమేగాని సన్నంగా ముత్తెం అల్లాచేసి అట్టే పెట్టుగోడానికి వీలులేనివి అవడంచేతనున్నూ, చటుక్కున ఏసిగరెట్టేనా అంటించుగోడానికి గాని, ఏకొయ్యేనా వెచ్చబెట్టుగోడానికి గాని, ఈషన్మాత్రమయినా ఉపచరించేవి కాకపోడంచేతనన్నూ, రాత్రేళ్ళు కూడా నిస్తేజంగా ఉండి ఏగ్యాసులైటేనా పట్టగలితేగాని కంటికి ఆనకుండా చీకటిచేత ఆవరింపబడి ఉండే రకంవి అవడం చేతనున్నూ ఇంకా నిదానంగా కొంతకాలం పరిశీలనచేసిన మీదటగాని మేము అట్టే తొందరపడము అని చంద్రాపుర జనులు చేసుకున్న తీర్మానం, వారి జ్ఞానతేజానికి నమూనా.

౮. ఆంధ్రపేపర్ మిల్లంటే చప్పరించిన వాళ్ళల్లోకొందరు ఇవ్వాడు మిల్లుపొగవొదిలి, కూతట్టి, తిరిగేసరికి బయల్దేరిన కాగితంచూచి తమరూ తెల్లపోయి "ఇంతాచేసి కాగితమేనా, పోదూ!" అని మళ్ళీ చప్పరించారు.

౯. కలవలపట్నం అనేనగరంలో పౌరులంతాపట్టి తమ ఊరిస్కూలు హెడ్డుమాస్టరుగారి పని సరిగా లేకపోవడం చేత ఆయన్ని శిక్షించదల్చుకుని, ఆయన్ని పూర్తిగా తీసెయ్యడానికి చేతులురాక, ఆయన "హెడ్" మాత్రం తీసేసి మేష్టరీమాత్రం అట్టేపెట్టారు. ఆయన హెడ్ ఒక దీర్ఘమైనవ్యాధి అనిన్నీ, ఆట్టివ్యాధి ఏలోకాన్నీ లేని మరియొకర్ని వారు అస్థానే వేళారసిన్నీ వినబడింది.

౧౦. నగరవాసులూ, అక్షరాస్యులూ అయిన ఆంధ్రజనం యావద్విశిష్టం ఎరుగున్న పేర్లనుగురించి కాఫీహోటల్లో ఒకరావుగారు మాట్లాడుతూ, "గయోపాఖ్యానం, వీరేశలింగం, భక్తచింతామణి, కాశీమజిలీలు, అపవాతనామనా!" లాంటివి సెలవిచ్చాడు. ఈ లిస్టులో "నమస్తే"గాని, "శౌరిభజింతున్" గాని చేర్చే సూచన్లు ప్రతీనోటా గోచరిస్తూనే ఉన్నాయి.

౧౧. ఒకపట్టణంలోని కాఫీహోటళ్ళ యెదటవీధి భాగాలున్నూ, సోడాషాపుల ముంగటి వీధిభాగాలున్నూ, నాటక వగైరాశాలల చుట్టుపట్లవీధులున్నూ, కంకరలేని వీధి భాగాలున్నూ, కావలసినవారి యిళ్ళమొదల వీధి భాగాలున్నూ అహోరాత్రమ్నూ తడిసే ఉండడంవల్ల వీధులు తడిపేయత్నంలో అంతమంది తమకి తోడ్పడుతూన్నందుకు ఆ పట్టణ మునిసిపాలిటీవారు తమపౌరుల్ని అభినందించారు.

౧౨. గోదావరీతీరజనులు పుణ్యజనులనిన్నీ, ఋషులనిన్నీ ఎక్కడివాళ్ళో అనుకుంటారు. పుణ్యజనులుఅనడంలో ఆశ్చర్యం లేదు, ఈయుగంలో. కాని ఇక్కడ ఋషులుఉండడం మాత్రం నిజం. ఎందుచేతంటే, మెయిన్ రోడ్డు మీద ఎక్కడ చూసినా ముక్కుమూసుకుంటూను, స్మరించుకుంటూ ఉంటారు.

[మాటవరస (2)—1931

ఆర్ట్సు కాలేజీలో

24—1—1931 తారీఖున

పూర్వ విద్యార్థి సంఘ వార్షికోత్సవ సందర్భములో

శ్రీ గంటి లక్ష్మన్నగారి

అధ్యక్షత క్రింద జరి

గిన సభలో ఆసాం

పూర్తిగా చదివినది.]

బలరామయ్యగారి ఇంగ్లీషు తమ్ముడు

వెనక, మా జంగరి! మల్లేనే మాతమ్ముడుకూడా పెద్దబాల శిక్ష పట్టి, పలకా బలపా పుచ్చుకుని వీధిబళ్లోకి వెళ్ళేవాడు. కాని, మాకు మరీ దగ్గిరవాళ్ళల్లో కొందరు ఇంగ్లీషుని వెలిగించడం ప్రారంభించారు. వాళ్ళమీద పోటీకొద్దీ, వాళ్ళు కొంత పక్కబెదురుగా ఉంటూండడానికి మావాణ్ణి ఇంగ్లీషులో పడేశాం. ఇంగ్లీషు అనడంతోటే డబ్బుఖర్చు. ఖర్చు లేకుండా రాజవిద్య ఊరికే ఎల్లా అబ్బుతుంది చెప్పండి అక్కడికీ, మా వాడికి, దులాపీఖర్చు లేదు పైగా మా వాడు అయినకాడికి ప్రతీక్లాసులోనూ రెడ్డీకం వేసుగుని కదలకుండా, కూర్చుని, ఇల్లంతా ఒకడుకి తీసుగురాలేదు, వాడిధర్మమా అని. నేచెప్పితే గర్వంలా కనిపిస్తుంది—మా వాడు ఎటిమనుకు

ఏకసంతగ్రాహి. తోటి వాళ్ళు చాలామంది ఏక్లాసులో బడితే ఆక్లాసులో మకాం వేస్తూండడం, మావాడు ఎక్కడా ముచ్చటకైనా ఫేలవకుండా, చదివేచప్పుడూ లేకుండా ఇట్టే దాటుతూండడం. అంచేత మావాడికి అన్ని మెప్పులే, అన్నీ బహుమతీలే వాడికి చదువుపిడుగు, కరిత్రపహిల్మాన్ అనే బిరుదాలు కూడా ఉండేవి, కాగ్రత్తనంచీ. మరిపైక్లాసు చదివిత్తామా మాన్దామా అని ఒక్కొక్క పెద్దమెట్టుదగ్గిర మేం లోపాయికారీగా ఆలోచిస్తూ ఉండేవాళ్ళం. ఆలోచన ఎందుకంటే తరవాత తరవాత దేవుడు రక్షించి మావాడు చెయ్యగల ఉద్యోగంలో ఆర్జించగలసొమ్ములో ఖర్చులన్నీపోగా మిగలగల డబ్బువల్ల, చదువు పెట్టబడేసొమ్ముకి వడ్డీడబ్బులేనా కిడతాయా కిట్టవా అనే సందేహం చొప్పున. మరి లోపాయికారీగా ఎందుకంటే, డబ్బు ఖర్చుకి మేం సందేహిస్తున్నాం అని వెల్లడి అయితే, మా పరిపాటి సన్నగిల్లుతుందేమో అనే భయం చొప్పున. ఇంటిలో ఎవరో పెద్దమనిషి చక్కావచ్చి, నాతో ఈమాటచెప్పి ఆమాటచెప్పి, "ఇంకా చూస్తావేమిటయ్యా, బలరామయ్యా! మీరు జమీందార్లు. మీవాడు నీమువచ్చి మిరపకాయ వంటివాడు, చూపిస్తే అందుకుపోతాడు. వాణ్ణే చదువు మాన్పించేరుగనక! సరకం నారకం అయితే నేను మానిపించమనే పట్టుకుదును. ఓముక్క వచ్చేవాడికి చెప్పించకపోతే, త్యాస్త్రాసికిటయ్యా చెప్పించడం! చాల్చాలు. ఎవడేనావింటే నవ్విపోతారు. తక్షణం పట్టం పంపించెయ్, శంఖంలో పోస్తే

గాని తీర్థంకాదు. అని నన్ను కోప్పడుతూండడం, దాంతోటి నేనుపొంగిపోయి, పైకిమ్మాత్రం చప్పరిస్తూ, ఏ తలో తాకట్టెట్టి మా వాణ్ణిపై క్లాసుకి పంపిస్తూండడం. ఇల్లాగ్గా జరుగుతోచ్చేది. మొట్టుమాట మా వాడుచదువులో సరసరా జువ్వలాగ పైకిలేచి, ఇంగ్లీషులో బాఘా తడిసి, నాని, ఊరిఊరు కున్నాడు. మాలో వీడికొక్కడికే ఇంగ్లీషురావడంవల్ల, వీణ్ణి మేం "ఇంగ్లీషుతమ్ముడు" అని వాడుతూంటాం.

మరి ప్రస్తుతం. మా వాడితో కలిసి చదువుతూ చిన్న క్లాసులోనే ఫేలిపోయి మానేసిన వాళ్ళవని, ఇప్పుడు, మూడుపువ్వులూ ఆరుకాయలూ గా ఉంది. అచ్చే, మరో చమత్కారం! వాళ్ళల్లోనూ ఎంత చిన్నక్లాసులో ఫేలై ఎంత పెంద్రాళే ఇంగ్లీషు మానేసినవాడై ఉంటే, అంతపని కొచ్చే వాడూ, అంత సంపాదనపరుడూ అయిపోయాడు. మా వాడో! చదువుకునేటప్పుడు వీడిపని ఎంత ప్రభగా ఉండేదో ఇప్పుడు అంత నస్త్రరంతిగా ఉంది. వీడికి ఉద్యోగం ఇస్తాననే ప్లాసి ఎవడూ కనపడ్డు. ఎక్కడేనా ఉద్యోగం ఖాళీగా ఉందని తెలిసి ప్రయత్నించడానికి వెడితే (అనుకుంటే తిప్పు, ఇల్లా వెళ్ళడానికి బోలెడైందని!) ప్రతీఅధికారీ మావాడితో "నువ్వేంపని చెయ్యగలవ్?" అంటాడటగాని, "నువ్వు ఎంత పెద్దపరీక్ష ప్యాసయినావ్?" అని అడగనే అడగట్ట!! ఏమైతేం, వీడికి ఒక్కడమ్మీదీ ఇంటో పడేద్దామనే ఊహా లేదు, పడెయ్యగలప్రజ్ఞలేదు. తనూ, పెళ్లాం (ఆవిడ దగ్గిర మేం అసలు మాట్లాడలేం!) ఇద్దరు కూతుళ్ళూ

(వీళ్ళకి ఎప్పుడూ ఒళ్లు నసిగా ఉండదు)—వీళ్ళంతా ఉమ్మడి సంసారంలోనే. అంచేత మా వాడికి ఊహూ మొహమాటం. అసలు వాడికి నోట్లో నాలిక లేదు. పైగా వాడిదంతా అతిసుకుమారం! పైమీద కందువాకుడా జరువే. ఓ గజం నడపలేడు—కారో, విమానమో కట్టిస్తాడు. ప్రతీదీ దర్జాగా ఉండాలంటాడు. సొమ్ము రావలసినచోట దాక్షిణ్యం అంటాడు, ఇవ్వవలసినచోట తూర్పుమొహంగా తిరిగి దణ్ణంపెట్టివచ్చే య్యాలంటాడు. వీడు చదివింది ఏమిటో మాకు తెలియదు, ప్రపంచానికి అక్కర్లేదు, (వాడేం జేశాడు, మేమే చదివించాం లెండి!) దైవచింత ఉందేమో అంటే, దేవుణ్ణైనా గుహాన్నైనా అంటాడు; పైగా మన దేవుళ్ళు మనకంటె బొత్తిగా అన్యాయం అంటాడు. సరి, మనిషిమాద్దాం అంటే వాడిమతం నాకిమతం ఒక్కమోస్తరుగా కేసున్నాయి. పోని మనిషేనా రాముల్లా ఉన్నాడేమో అంటే, అబ్బే, ఆకోలు తొంగినంతనేపే గానీ, విప్పేస్తే నువ్విషీవంట్లో పంపు మాంసం లేదు. అడ్డీ గెడ్డం నెత్తురు లేదు. ప్రొద్దె ఎముకలపోగు. ఎవడేనా తనకి అన్యాయంచేస్తే, వాణ్ణి

శాస్త్ర రకాలించడం అంటూలేదు—వాడిపాపాన్ని వాడే పోతాడ అంటాడు, లేకపోతే ఇంటోవాళ్ళమీదా నామీదా కోప్పడతాడు, లేకపోతే తనగదితలుపు రాముల్లా పెద్ద గడియ వేసుగుని ఒక్కడూ కూర్చుని అవతలవాణ్ణి తిడతాడు. ఏవ ళ్ళేనా బంధువులు తిటస్థించినప్పుడు వాళ్ళతో—పెన్ననంగతే

అయినా, లేకపోతే లేనిసంగతాయినా—ఏదో వొకటి యథాశక్తి అప్యాయం కనపరుస్తూ కలిమిడిగా మాట్లాడ్డం మావాడు ఎరగడు. ఎక్కడేనా రక్తస్పర్శ ఉన్నవాళ్ళల్లో ఏదేనా కష్టం వచ్చినప్పుడు వాళ్ళని కాస్త పరామర్శ చెయ్యకపోతే బాగుండదని వీడికి తెలియదు. ఆవిధానం అసలు తెలియదు. తన సంసారాన్ని అత్తారింటి దగ్గిరించి తీసితెచ్చుకోడం తనకి సిగ్గట, ఇంకోళ్ళన్ని వెళ్ళి తీసుకురమ్మంటాడు; ఏమనుకుంటారూ! కిస్తువసూలు కోసం పొలాలమీదికివెళ్ళి రారా అంటే, అక్కడ ఏమీ తోచదంటాడు. మొన్నమట్టుకి మొహట్టుకు గెంటగా వెళ్ళి, వసూలుసొమ్ము సాదరుఖర్చుకి చాలక, నోటు రాసుకుని ఇంటికొచ్చాడు. పోనీ, అయ్యా, ఎప్పుడేనా తేలొస్తే ఎవడేనా పైజారుచ్చుకుని పచ్చడికింద కొట్టడూ! మాతమ్ముడేం జేశాడూ! "తేలు ఎంత మంచి దనుకున్నారు! దోషం అంతా దాని కొండిది. కొండి పట్టేస్తే, అది ఎంతో సాధువైపోతుంది. నేను పట్టుకుంటున్నా, చూడండి!" అని రెండువేళ్ళతో పట్టాలని యత్నించాడు నేర్పుగా. కాని, దానిముండమొయ్యా, తేలు, అంతకంటె ఎక్కువ నేర్పుగా ఒకదెబ్బని రెండువేళ్ళ మీదా కూడా కుట్టింది. ఇక, పాము అంటే అసలే లక్షలేదు. మాతమ్ముడికి రాత్రెళ్ళు చీకట్లో వెళ్ళడం భయం. ఏమిరా అంటే, "పురుగూ బుట్రా ఉంటాయేమో అని బెదురుగాని దొంగభయం ఉన్నవ్వాణ్ణించీ లేదు." అంటాడు. దొంగలంటే జ్ఞాపకం వచ్చింది. మొన్న ఈమధ్య ఒకమునిసిలాయన ఇంటో

దొంగ లడ్డారు. ఆయన జీవితం అంతా మాటలు చెబుతూనే ఉన్నవాడైనా, దొంగాణ్ణి పట్టడంలో—ఎల్లాగనుకున్నారు మళ్ళీ—భల్లూకపట్టు పట్టేశాడు. తరవాత వారానికి మా ఇంటికీ దొంగలొచ్చారు. అప్పుడు మా తమ్ముడు మెలుకువగానే ఉండి, మొహంమీదికి కూడా శాలువ లాగి కప్పుగుని పడుకున్నాడు గాని, వాళ్లు ఒక్క వరసని ఇల్లంతా వీధిలో పెడుతూంటే కేకలేనా వెయ్యలేదు. ఏమిరా అని మొన్నాడు కనుక్కుంటే, కేకలేస్తే తనకి నామర్దాట. పైగా, తను అప్పుడు మెలుకువగా ఉన్నాడో, నిద్దరలో ఉన్నాడో అది ఓ పెద్ద స్వప్నసమస్యట, ఆ అవస్థ గురించి ముందు ముందు శాస్త్రం రాస్తానన్నాడు. పోనీ, తనుసొమ్ము తేకపోతే పీడాపోయింది, నేను ఎవో మాసికలుపడి తెచ్చిన డబ్బెట్టి బజార్లోంచి ఏమన్నా వస్తువులు తేరా అంటే, టైం లేదంటాడు. ఒక్కొక్కప్పుడు ఇంట్లో పోరు పడలేక బజారికి వెడతాడా, ఆఖరికి కూరలు తేవడమేనా తెలిసుదు. ఎక్కడకి దాళా ఉంటుందని మా వాడు ఎరగడు. కొనుక్కునే వస్తువులు మంచివో కావో ఎరగడు. వంకాయకి ముచిగి దళసరిగా ఉండాలనీ, ములక్కాడ మెలితిప్పితే తిరగాలనీ, వెలక్కాయలు డీకిక్కులు కొట్టి చూచుగోవాలనీ, బెండకాయ చివర విరుగుకుపడాలనీ, ఆనప కాయ గోరు దిగేటట్టు ఉండాలనీ, వగైరాలు మావాడికి బొత్తిగా తెలియవు. అట్టా—వెళ్ళడం. వెళ్ళి, దుకాణదార్ని 'ఈసరకు మంచిదేటయ్యా!' అనడం. అంటే అతను 'బంగా

రం అండి. ఫస్టు. మానాణ్యమైన సరుకండి.' అంటాడు. లేక పోతే, అమ్మకో దల్చినవాడు తనసరుకు చవకచేత్త అంటాడా, చెప్పండి! దాంతోటి, మావాడు, "అంగాతే, ధర సిసత్రేనా?" అంటాడు. అంతేగాని, పిశెంత, శేరెంత, తులం ఎంత అని అడగడు. ఎంచేతో తెలుసునా? ఏవస్తువు ఏలెక్కని ఉంటుందో ఎరగడు. ఓమాటు కస్తూరికని వెళ్ళి, 'పిశెంత?' అని అడిగాట్ట. అది మొగలుచేసుకుని, ఉన్నాడి ప్రశ్నలు వేస్తున్నాడు. దుకాణదారు, "అయ్యా! మాదగ్గిర రొండు మాటల్లేవు. వాకబు చెయ్యండి. తేడావస్తే రెట్టింపు మునరా యిస్తాను" అంటాడు. అంటే మా వాడు, 'అయ్యా బేరం చెయ్యడం నాకు అసహ్యం. ధర విషయమా! మీ యిష్టం వచ్చినట్టు పుచ్చుకోండి. ఓకట్టు అయినా సరే మనకి అ లక్ష్యం లేదు. సరుకు మంచిది కావాలి. త్వరగా యిప్పించండి, నాకు టైం లేదు' అంటాడు. అంత ముళ్ళమీద మంచుంటే బేరాలు ఎల్లా కుదురుతాయి! ఆవళంగా ఏవో తెచ్చి ఇంటో వేస్తాడు. అక్కణ్ణించి, స్నేహితుల్తో జేరి పేకాట, లేకపోతే, వాడిల్లాంటివాడు, ఏ డల్లాంటివా డంటూ ఊళ్ళోవాళ్ళమీద యాగీ. ఇంతోటిశ్రమకీ మధ్యమధ్య ఫలహారం. ఓనాడు సీతాఫలాలు ఇంటి కమ్మొస్తే, మావాడే బేరంజేశాడు. అమ్మే అమ్మ అర్థణాకి అయిదు చెప్పింది. మా వాడు, "నాకు అయిదక్కర్లేదు. నాలుగే చాలు. ఏరి తీసుకుంటాను మంచివి" అన్నాడు. అసలు మంచివి ఏరి తీసుకునే

పద్ధతినే అయిందని దాని ఉద్దేశం. ఏం చెప్పనూ! ఇవన్నీ అల్లా ఉండండి. పోనీ, ఇంతిక్కొట్టుగుని తినేరకం కాకూడదూ! సమస్తం ఇంట్లో ఉంటాయిగా! తన కేమన్నా లోటు రానిస్తామా? పొద్దస్తమానం తెగ చిరుతిండి. చిరుతిండి వాళ్ళకి అసలుతిండి సూటు. అయినాసరే, భోజనంవేళ అయేసరికి, గంటలప్రకారం, విస్తట్లో అన్నం పడాలంటాడు. కిడంవి ఎల్లానూ గంటలప్రకారం జరుపుగోలేం, భోజనమేనా జరపాలని మావాడి పట్టుదల. ప్రతీరోజూ ఇంట్లో రూల్సుప్రకారం ఎల్లా దేవుళ్ళాడుతుంది, చెప్పండి! తిండి తిండని ఇంతబులబాటమే గాని, తీరా విస్తరిదగ్గిరికి, వచ్చేసరికి ఒక్క వాయేనా కలుపుగోకుండా, మెతుకులు, కోడిచిమ్మినట్టు చిమ్మి విస్తరంతా కళ్ళంఅల్లాచేసి చక్కా పోతాడు. అంచేత, "నాయనా, సంపాదనా వద్దు, సమారాధనా వద్దు, నువ్వు అనుకుంటూన్న ఆత్మగౌరవం చెడగొట్టుగోకు, లోకవ్యవహారం నేర్చుగోకు, పోనీ ఇంత భోజనంచెయ్యడమేనా నేర్చుకోరా. వంటికి మంచిది. 'శరీరమాద్యం' రా." అని అనేక కాలం నించి మాతమ్ముడికి నూరిపోస్తున్నాను. వాడికి జ్ఞానోదయం కాలేదు.

భోజనోపదేశం

ఏమని నూరిపోశావూ అని అడగరేం? మనవిచేస్తాన్నా! వెనక, మాప్రసిడెంటుగారు నాకు నూరిపోసిన ప్రకారమే. వారు ప్రతీ పెళ్ళిళ్ళిందుకీ వెళ్ళేవారు. మొదటి వడ్డొచ్చి

కొన్ని పెళ్ళిళ్ళూ, తద్వారా విందులూ, ఆగిపోవడం నించి వారాగ్రహించి మూఢమి అనగా మూఢం పెట్టిన సూర్య భోజన నియమం అనేవారు. శారదచట్టంవల్ల పెళ్ళివిందులు అసలే మూలబడిపోయిన ఈ సంవత్సరం క్రితం వరకూ, వారు పాలుకి యాత్రై అరవై విందులకేనా వెళ్లేవారు. వారు ఒక చోట కొంతకాలం సూపాధ్యక్షులుగా ఉండి పిదప స్వయంకృషి చేత అఖిల ప్రపంచ భోజన మహామండలికి గౌరవాధ్యక్షులు అయారు. విశేషించి, భోజనానికి పడగత్తారు. వారి పతాకానికి చిహ్నాలు—పీట, ఆకు, రాగిచెంబు, మానచక్రం, ఈ క్రింది సూత్రంగా వారు సెలవిచ్చేవారు:—.

"విందులకి తప్పకుండా వెడుతూండు, దాటపెట్టకు. భోజనం పెడతానన్నప్పుడు తినకపోతే, మళ్ళీ అప్పట్లో దొరకదు. అన్నింటికీ తయారీ అవసరం. విందుకి మరీ అవసరం. టిక్కట్లవిందుకి తెగ అవసరం. విందుసంగతి రెండు మూడు రోజుల పూర్వం తెలిస్తే, చూచాయగా తెలిస్తే చాలు, ఆహారం తగ్గించుకో, లేక ఛేది స్వీకరించు. మరీ శ్రోత్రియుల పక్కని కూచోవలిసొస్తే, అధాత్తుగా మడికట్టుకోడం అవసరం అయితే చొక్కా తీసేసి, బిళ్ళగోచీ పెట్టి, పైమీద పంచ సన్నంగా మడతెట్టి, ఎత్తెత్తి అడుగులేస్తూ, జనాన్ని తప్పుకోమను. అగ్రం వున్న ఆకు చూసుకుని, ఉనె తీసెయ్! ప్రారంభించడానికి పూర్వం తెల్లబోయి మాట్లాడుతూ కూచుని సైం

పాడుచేసుకోక, అంటులేని మిఠాయి వగైరాలు రుచిచూచి పేచీవస్తే, వడ్డించలేదను. జలపదార్థానికి కూడా స్థలాక్రమణ రోగం ఉంది గనక, భోజనసంపూర్తి కాందే, ఉదకం తాగకు. తరవాత ఎక్కడేనా ఇంకోరింటో కాబోయే విందు చూపు మేరలో ఉంటే తప్ప, వప్పు 'డబుల్ డోస్' చెయ్యి. కొండొకచో మాగాయిటెంక వడ్డించినట్టయితే, వెంటనే మజ్జిగ తెప్పించి అందులో అవి ప్రవర్ధమాన్నే నానేయ్. ఆవడలు వడ్డించేటప్పుడు దిక్కులుచూస్తూ కూచోక అవి దధిసమేతంగా పడ్డాయా లేదో, సరిగా పడ్డాయో లేదో గమనించు."

అంటే మాతమ్ముడు, "సరిగా పడ్డంవేమిటి? నాకు తెలియనట్టు చెబుతాంవే అన్నయ్యా!" అన్నాడు.

"సరిగా అంటే సరిసంఖ్యలో, అనగా, రెండు, నాలుగు, ఆరు ఇల్లాపడవలసినవే గాని అవి, బేసిగా దిగకూడదు. అవి కొంతవరకు పుచ్చుకొంచి, వడ్డించేవాణ్ణి దగ్గిరికిపిల్చి, చెవులో చెప్పు, "పూర్వాశ్రమం" తెప్పించండి' అని.

"పూర్వాశ్రమంఅంటే ఏమిటన్నయ్యా!" అన్నాడు మావాడు.

"ఎంతసత్తెకాలంరా నీది! పూర్వాశ్రమం అంటే కారపుగారె. ఇంకా పెరుగులో పడనప్పుడు అదేగా మరి దాని జన్మ! అవి అందిన వెంటనే మరోమా వడ్డించే వాణ్ణిపిల్చి (మొదట వాడే అయితే దిష్టికిగలచ్చు) "నిజస్వరూపం" పట్రమ్మను. అది కారంలేని అసలుగారె. క్షీరాన్నం పట్రాగానే ఎన్నడూ

వర్జించుకోకు. తెచ్చిన కోస్తంలోది చాలా భాగం అయిపోయిన తరువాత, మిగిలిపోయినవుంటే పులుసన్నంలో బోర్లించవచ్చు; అప్పుడే నీకు జీర్ణప్రవర్ధకరా గంభీర సామగ్రి దక్కుతుంది.”

మా వాడు—ఒకవేళ పైవి ఆవేళ చెయ్యకపోతే.

నేను—ఎలాగో ఒకటి చెయ్యక మానరు. లడ్డూలు చేస్తారనుకో. ఏంజేస్తావు?

మా వాడు—అమాంతంగా తినెయ్యడమే.

నేను—పడిసిన్నట్టే ఉండు. అవి ముందు నేతివో నూనెవో కోట్టాలి. అందుచేత్తం, అవి చిదిపి వాటిల్లో నెయ్యి వర్జించుకో, ఆ ముక్కలు నేతివా, నేతిమీద నెయ్యినుంచిది, సెగ లేసు. కాక అది నూనెదా, నెయ్యి కలిసింది గనక వాసన కొడుతుంది, విసర్జించు.

మా వాడు—గారు ఆక్షేపనయించదన్నట్టా ?

నేను—కతి తెలుసునప్పుడు ఏకాకి!

“ఏదైనా తీపివస్తువు ప్రత్యేకంగా తినటం పాపం. అది ఎప్పుడూ పకోడీలాంటి కారప్పువస్తువుతో చెరిసగాయి స్వాహాలాగ లాగవలసిందే.”

మా వాడు—ఏమో! కారమే ఎక్కువ తినాలని నా ఉద్దేశం!

నేను—ఏ ఉద్దేశం ఎవరికి ఉండాలిరా, ఇందులో ప్రవేశమేనా లేని వాడివి! కృష్ణుని ఉద్దేశం రా అదీ! “సుఖం అనగా, తీపేనా! దుఃఖం అంటే కళ్లమ్మట నీళ్లుగనక, కారమేనా ? అయితే విను. సుఖదుఃఖే అనగా తీపికారాలు రెండున్నూ

అనగా లడ్డూ పకోడీలు రెండున్నూ సమే కృత్వా అనగా రెండు సమరాసులుగా ఇదెంతో అదంతే చొప్పున చేసి, లాభా లాభౌ అనగా లడ్డూలలో ద్రాక్షలు గాని పకోడీలలో ఉల్లిపాయలుగాని లభించినా లభించకపోయినా, జయాజయౌ నీకు చాలా నయించినా నయించకపోయినా చలించక ఏకగుణంతో ఉండి, తతఃతరువాత, యుద్ధాయ అనగా లడ్డూపకోడీ లడాయికి యుజ్యస్వ అనగా తయారు కావోయ్ అబ్బాయీ! నైవంపాపం అవాప్స్యసి అనగా ఇల్లాచేస్తే సిన్న చీమంతైనాపాపం చుట్టుగోదు"—అని.

మాతమ్ముడు—నాకు చాలా చాలా వడ్డించమని అడగడం సిగ్గు అన్నయ్యా!

నేను—అప్పుడు నువ్వు వడ్డించే ఆయనతో, "ఇల్లా ఒక్క రవ్వ విడవండి" అని విస్తట్లో వేలుపెట్టి చూపించి, వేలు అల్లానే ఉంచి, ఒరిగి పక్క-పంక్తిలో ఉన్న ఎల్లయ్యగారితో రాచకార్యం ఉన్నట్టు పెద్దవాక్యం మాట్లాడుతూండు. కావలిసినంతా వడ్డనయినం కీగంట గమనించి, అప్పుడు నువ్వు సరిగ్గా తిరిగి వడ్డించే వాడిమీద తమాషాగా ఖస్సుమను. వడ్డన ఆలస్యం ఎప్పుడేనా అయితే, ధప్పళం ముక్కలు పరామర్శించు. అందుకనే అవి పెద్దసైజులో ఉండడం. వీలైనప్పుడల్లా "రెడ్ హిట్" చేస్తూండు—అనగా మిశ్రమం. ఒకవేళ పచ్చిమిరపకాయ తెప్పించి ఉప్పులో అద్ది కొరకచ్చు. ఆ పనికి పప్పులో పచ్చిమిరప 'రెడ్‌హిట్' సాల్ట్‌యాక్టు

అంటారు. అల్లానే పప్పు రెడ్ విత్ ధప్పళం! మా ప్రెసిడెంటుగారు ఇల్లాంటి నూతనదాంపత్యాలు అనేకం కనిపెట్టి ప్రపంచానికి కళ్లు తెరుస్తూంటారు! జిలేబీ విశేషంగా తినేటందుకు వీలు ఏర్పడడానికి వారు జిలేబి రెడ్ విత్ --మజ్జిగపులుసు! అనేవి స్వానుభవంబుగాక కనిపెట్టారు. అప్పట్టు మరిచిపోయాను. చేతికి చాలా జిడ్డు పట్టుగుంటే వీపునుబట్టి కాళ్ళకో గడ్డానికో పట్టించు."

సంగతు

(౧) ఒకానొక జైలులో ఉన్న ఒక మగఖైదీని చూడడానికి అనుజ్ఞ కోరుతూ ఆఖైదీ పెళ్ళాం దరఖాస్తు చేసింది. అనుజ్ఞ రాలేదు. కొన్నాళ్ళకి ఆఖైదీ యొక్క స్నేహితుడు ఒకాయన ఖైదీని చూడడానికి దరఖాస్తు చేశాడు, అనుజ్ఞ ఇచ్చారు, చూశాడు. మళ్ళీ కొన్నాళ్ళకి ఆఖైదీ భార్య చూడడానికి అనుజ్ఞకోసం దరఖాస్తు చేసింది. అనుజ్ఞ ఇచ్చారుకాదు. మన్లోమనమాట, రెండో సారివెళ్ళి చూసిన మొగాడు, ఆవిడేట! వేషం! పగలట!

(౨) 'బొంబాయిలో పగటిచుక్క కనపడిందిట. అది ఆసలు చుక్కే! తెల్లారకట్ల వచ్చే చుక్కని చాలామంది ఎరుగరు. అసలు తెల్లారకట్లవాళ్ళు అసలే చూడరు. ఆచుక్క కాంతికి నీడ ఉంటుంది. ఆదిసాలుకి రెండు నెల్లపై చిలుకు అల్లా పొడుస్తుంది. ఆ కాలంలో అది సూర్యోదయం తర్వాతగుడా కనిపిస్తుంది. ఈ వేళ ౧౦ గంటలకి నేచూశాను' అని మావిలేఖరి వ్రాశాడు. పగటి

చుక్కకి ఇంతపట్టింపు ఎందుకన్నాడు ఒక ద్రావకప్రియుడు.

(౩) 'లాటీ' అనే జంతువుయొక్క జననాభివృద్ధి క్రమాల గురించి రిసర్చిచేసి పర్యవసానం తేల్చడానికి ఒక చోట ఒక కమిటీ పెట్టారు, ఆ కమిటీవారికి పొసగక వారు రెండిటికింద చీలిపోయారు. ఒకరు ఇంగ్లీషునా ఒకరు తెలుగునా ఆలోచించారు. ఇంగ్లీషు ఆలోచనపరులు అన్నదేమిటంటే,

లాటీ అనే దాన్లో ఉంటున్న వస్తుతత్వం క్ర— అనగా ఇంగ్లీషులో 'ఫ్రెడ్'! ఈ 'ఫ్రెడ్' ఉన్న ప్రదేశమే లాటీయొక్క జన్మస్థలం. ఈ 'ఫ్రెడ్' ఎక్కడెక్కడ ఉందంటే—వెస్ట్ ఫ్రెడ్ జెన్ను అనే పేరుగల ఇండియామంత్రిలోనూ, H. E. ఎడ్వర్డ్ ఫ్రెడరిక్ లిండ్సేవుడ్ అనే స్వంతపేరుగల రాజప్రతినిధిలోనూ, H. E. బర్డ్వుడ్ — అనే పేరుగల్గి వెళ్ళిపోయిన ప్రధాన సేనానిలోనూ, ఉంది. ఆమాటకొస్తే H. E. చెట్వోడ్ అనే పేరుగల ప్రస్తుతప్రధానసేనాని పేరులోకూడా చాలాభాగం ఉంది

ఇక తెలుగు కమిటీవారలో కొందరు చెప్పిందేమిటంటే, అలా ఈలా కాకుండా సిసలైన తెలుగు "లా" అనేదానికి "టీ" పార్టీ పరమై వచ్చాడు, ప్రయోగరీత్యా 'లాటీ' సిద్ధిస్తుంది —అని.

మరికొందరు అది అసలు 'లాతీ' గాని 'లాటీ' కాదన్నారు. అనగా లా=లాఅనేది, తీ=తీశేయ్ అని. అంటే సీ లా తీశేయ్ నా లా తీస్కో అని అన్వయించారు.

(౬) ఒకమునిసిపాలిటీలో ఉండే చాలామాతుల్లో మూడు

నాలుగుమాత్రమే అదృష్టంకొద్దీ బాగుపడ్డాయి. ఎంచేతంటే వాటిల్లో మనుష్యులు పడి చచ్చిపోడం మూలాన్ని నీళ్ళు తోడించేసి, బురదా, మరి లోగడ పడిపోయినవాళ్ళ ఎముకలూ వగైరాలు పైకి లాగించెయ్యడంచేత. తక్కిన వాటిల్లోగూడా ఎప్పుడు మనుష్యులు పడుదురా, ఎప్పుడు అవి బాగు చేయించి పుణ్యం కట్టుకుందామా అని మునిసిపాలిటీవారు శక్తివంచన లేకుండా నిరీక్షిస్తున్నారు. పురుషుల్ని తీసెయ్యండి, స్త్రీలైనా నడుం కట్టి ముందుకి అంగవెయ్యరా అని వారి ఆశ.

(౫) ఓ పట్టాన్ని ఏ ఉద్యోగమూ కాని ఈ దినాలలో, చాలామందికి, అయాచితంగా, వర్ణవివక్షతలు లేకుండా, ఆశ్రయింపులూ, సిఫారసులూ, లంచాలూ లేకుండా అవడం గొప్ప శుభసూచన. ఏవీ అంటే, మన సెన్సస్ ఉద్యోగాలు. కొందరు, ఇంగ్లీషు తిన్నగా రాకపోయినా, 'జనాభాలెక్కలు' అని వాడితే తేలికగా ఉంటుందని, ఏ తప్పుడుగానో ఇంగ్లీషే వాడుతూంటారు. 'మీకు సెన్సస్ ఉన్నాయిటండీ?' అని కొందర్ని అడుగుతూంటే అవతలవారు 'లేవండీ' అంటూండడం వినిపిస్తూంటుంది.

(౬) ఆర్. టి. సి. (R. T. C.) యొక్క (అనగా రాజమండ్రీ ట్రైనింగు కాలేజీ కాదు, రౌండు టేబిల్ కాన్ఫరెన్సు) ధోరణి చూస్తే అది మాంచి రసకందాయపట్టులోనే జరిగింది. ఆ రసంయొక్క వయినం:—అక్కడికి స్త్రీలనికూడా పిలవడం, అదొకశృంగారం. ఒకళ్లు వెడతారనుకున్నది మరొకళ్ళు

వెళ్ళడం హాస్యం. ఒక అఖండుడు మరణించడం కరుణం. ఇండియాకి ఇంకా ఏమిచ్చారో తెలియకుండానే, అంతా ఇచ్చేసేవా అని మేక్డోనాల్డుగారిని చర్చిల్ కంపెనీవారు కోప్పడడం, రౌద్రం. ఇంగ్లండులో ఇప్పుడు కొందరు లేబరైట్లు చేస్తూన్న ప్రయత్నం వీరం: ఆ సమయంలోనే, కర్మవశాత్తూ కొందరు తీసుకుంటూన్న చర్యలు భయానకం. ప్రజల్లో కొందరిస్థితి భీభత్సం. సైమన్‌జ్యుష్ వారి పంచాంగం మూలపడేశాం అని పైకి అని అందులో చెప్పిన ప్రకారమే క్రియలు జరపడం, అద్భుతం. వెనకటించీ ఇండియాలో కోరుతూన్నదీ, ప్రస్తుతం ఇంగ్లండునించి వారు కోరుతూన్నదీ శాంతం.

(౨) ఓ పెద్దమనిషి ఓ అబ్బాయికి ఓ పెళ్ళిసంబంధం తప్పించెయ్యాలని బయలుదేరి, వాణ్ణి నిరసిస్తూ, పిల్ల నివ్వదల్చిన ఆయనదగ్గిర ఇల్లా అన్నాడట :—

అయ్యా! మీరు పిల్ల నివ్వదల్చిన వాడికి 'మెరామకాలాబులా' అనేపాటకూడా రాదు. వాడు గయోపాఖ్యానం ఎరగడు. వాడు తెలుగు క్లాసులోకూడా అల్లరి చెయ్యలేదు. వాడు ముందు ముందుకి మెట్రిక్ప్రివింగుకేనా పనికిరాడు. అతణ్ణి రౌండుటేబిల్ కాన్ఫరెన్సుకేనా పంపడానికి వీల్లేదు, చివరికి.

(౩) ప్రస్తుతం ట్రేడ్‌డిప్రెషన్‌లో ఉన్నాం, అనగా వర్తక మాంద్యం, అంటే డబ్బుకాటకం. దేనికైనా సరే సమాధానాలు చెప్పి పారెయ్యడానికి ఇది ఓ పెద్ద కారణంకింద ఏర్పడింది. ఈమధ్య ఓ కుర్రాణ్ణి "ఏం అబ్బాయి, లేట్‌గా వచ్చా

వేం ?" అని మేష్టరు అడిగితే, "ఏం లేదండి. డ్రేక్ డిప్రెషన్ గదా !" అన్నాట్ట. మేష్టరు "అప్రస్తుతంగా మాట్లాడక సరియైన సమాధానం చెప్పు !" అన్నాడట. అంటే కుర్రాడు, "నిజమేనండీ, సార్ ! ఇదివరకు చేతులో డబ్బాడుతూంటే జట్కామీద వచ్చేవాణ్ణి, ఈవేళ నడిచివచ్చాను, లేటయింది" అన్నాట్ట! తనరాబడినిబట్టి చూసి, "డబ్బు కాటకంవల్ల, రోగాలు తగ్గిపోయినాయి" అన్నాడు ఓ డాక్టరు. "రోగాల సంఖ్య తగ్గలేదూ ! డబ్బుకాటకంవల్ల రోగాలు ఇంటికగ్గిరే కుదిరి పోతున్నాయి" అని వారి స్నేహితు డన్నాడు. దీనికి కారణం, పదణాలవెండి మాత్రమే గల మన రూపాయే అని కొందరంటారు. కొందరు, అసలు ఈ తెగులు ప్రపంచానికే వచ్చింది, ఇండియాకిమాత్రమే కాదన్నారు. కొందరికి ఈ సంగతి ఇల్లా వస్తుందని అయిదేళ్ళక్రింద టే తెలుసుట, మనతో చెప్పారట, మనం వినిపించుగోలేదు. ఏమైతేం ! వస్తువు ఉన్నవాడికోట్టో మట్టి. ఈ మధ్య ఓ ఆయన క్షౌరం చేయించుకుని మంగలాడికి పదహారు కొబ్బరి కాయలు ఇచ్చాడు. ఋణదాతలు ఋణస్థుల్ని నిర్బంధం చేస్తున్నారు. అంచేత ప్రస్తుతం అన్నీ చవక అయినట్లే దివాలాలుకూడా చవక అయినాయి. ఇదివరలో కొన్నిసి వేలకే దివాలాలు గాని, ఇప్పుడు కొన్ని కొన్ని వందలకే. టంకశాలల్లో రూపాయలు కొట్టించి దేశంమీద చిమ్మిస్తే డబ్బు జబ్బు కుదురుతుంది అని ఒకాయన అన్నాడు. కొందరు,

వెళ్ళడం హాస్యం. ఒక అఖండుడు మరణించడం కరుణం. ఇండియాకి ఇంకా ఏమిచ్చారో తెలియకుండానే, అంతా ఇచ్చేసేవా అని మేక్డొనాల్డుగారిని చర్చిల్‌కంపెనీవారు కోప్పడడం, రౌద్రం. ఇంగ్లండులో ఎప్పుడూ లేబరైట్లు చేస్తూన్న ప్రయత్నం వీరం: ఆ సమయంలోనే, కర్మవశాత్తూ కొందరు తీసుకుంటూన్న చర్యలు భయానకం. ప్రజల్లో కొందరిస్థితి భీభత్సం. సైమన్‌జట్టు వారి పంచాంగం మూలపడేశాం అని పైకి అని అందులో చెప్పిన ప్రకారమే క్రియలు జరపడం, అద్భుతం. వెనకటించీ ఇండియాలో కోరుతూన్నదీ, ప్రస్తుతం ఇంగ్లండు నించి వారు కోరుతూన్నదీ శాంతం.

(౭) ఓ పెద్దమనిషి ఓ అబ్బాయికి ఓ పెళ్ళిసంబంధం తప్పించెయ్యాలని బయలుదేరి, వాణ్ణి నిరసిస్తూ, పిల్ల నివ్వదల్చిన ఆయనదగ్గిర ఇల్లా అన్నాడట :—

అయ్యా! మీరు పిల్ల నివ్వదల్చిన వాడికి 'మెరామహాలాబులా' అనేపాటకూడా రాదు. వాడు గయోపాఖ్యానం ఎరగడు. వాడు తెలుగు క్లాసులోకూడా అల్లరి చెయ్యలేడు. వాడు ముందు ముందుకి మేష్టరీట్రైనింగుకేనా పనికిరాడు. అతణ్ణి రాంకుటేబిల్ కాన్ఫరెన్సుకేనా పంపడానికి వీల్లేదు, చివరికి.

(౮) ప్రస్తుతం ట్రేడ్‌డిప్రెషన్‌లో ఉన్నాం, అనగా వర్తక మాంద్యం, అంటే డబ్బుకాటకం. దేనికైనా సరే సమాధానాలు చెప్పి పారెయ్యడానికి ఇది ఓ పెద్ద కారణంకింద ఏర్పడింది. ఈమధ్య ఓ కుర్రాణ్ణి "ఏం అబ్బాయి, లేట్‌గా వచ్చా

వేం?" అని మేష్టరు అడిగితే, "ఏం లేదండి. క్రెడిట్ డిప్రెషన్ గదా!" అన్నాట్ట. మేష్టరు "అప్రస్తుతంగా మాట్లాడక సరియైన సమాధానం చెప్పు!" అన్నాడట. అంటే కుర్రాడు, "నిజమేనండీ, సార్! ఇదివరకు చేతులో డబ్బాడుతూంటే జట్కామీద వచ్చేవాణ్ణి, ఈవేళ నడిచివచ్చాను, లేటయింది" అన్నాట్ట! తనరాబడినిబట్టి చూసి, "డబ్బు కాటకంవల్ల, రోగాలు తగ్గిపోయినాయి" అన్నాడు ఓ డాక్టరు. "రోగాల సంఖ్య తగ్గలేదూ! డబ్బుకాటకంవల్ల రోగాలు ఇంటికగ్గిరే కుదిరి పోతున్నాయి" అని వారి స్నేహితు డన్నాడు. దీనికి కారణం, పదణాలవెండి మాత్రమే గల మన రూపాయే అని కొందరంటారు. కొందరు, అసలు ఈ తెగులు ప్రపంచానికే వచ్చింది, ఇండియాకిమాత్రమే కాదన్నారు. కొందరికి ఈ సంగతి ఇల్లా వస్తుందని అయిదేళ్ళక్రిందటే తెలుసుట, మనతో చెప్పారట, మనం వినిపించుగోలేదు. ఏమైతేం! వస్తువు ఉన్నవాడికోట్టో మట్టి. ఈ మధ్య ఓ ఆయన క్షౌరం చేయించుకుని మంగలాడికి పదహారు కొబ్బరి కాయలు ఇచ్చాడు. ఋణదాతలు ఋణస్థుల్ని నిర్బంధిస్తున్నారు. అంచేత ప్రస్తుతం అన్నీ చవక అయినట్టే దివాలాలుకూడా చవక అయినాయి. ఇదివరలో కొన్నిసి వేలకే దివాలాలు గాని, ఇప్పుడు కొన్ని కొన్ని వందలకే. టంకశాలల్లో రూపాయలు కొట్టించి దేశంమీద చల్లిస్తే డబ్బు జబ్బు కుదురుతుంది అని ఒకాయన అన్నాడు. కొందరు,

చూస్తూంటేసరి, ధరలు వాటంతట అవే పెరుగుతాయి అన్నారు. అది "ధర తగ్గుట హెచ్చుకొరకే" అనేది ప్రమాణంగా ఇచ్చారు.

(౯) ఆంధ్రా యూనివర్సిటీ స్థలనిర్ణయం రెండింటితో బయల్దేరి, మూడు మించి నాలుగులోకి వెళ్ళింది. నాయకత్వానికి పోటీ ఇద్దరితో మాత్రమే బయల్దేరింది. ఇదికూడా ముగ్గుర్లోకి వెళ్ళిందా, నలుగుర్లోనూ పడిందన్నమాటే!

(౧౦) ఒక పల్లెటూరి శాస్త్రుల్లుగారు, పట్నవాసపు చుట్టంతో మాట్లాడుతూ :—

శా—చూడండీ! శారదాభిల్లుకుగారు కులాసాగా ఉన్నట్టా?

చుట్టం—ఆ. ఏం?

శా—ఆయనది మహాగొప్ప ముందుచూపు.

చు—ఏం? ఎల్లా కనిపెట్టారు?

శా—ఆయన అప్పుడు శాసనం చెయ్యించకపోతే, అన్ని పెళ్ళిళ్లు అప్పుడు జరిగి ఉండవు. అప్పుడు గనక జరిగి ఉండకపోతే, ఇప్పుడు, డబ్బుకాటకం మూలాన్ని అసలే జరక్కపోను.

చు—చిత్రం. ఏమిటి సెలవు?

శా—ఆయన గట్టివాడే!

చు—ఈశ్వరి అనుగ్రహం!

(౧౧) ఇండియాలో డబ్బు కాటకం గురించి ఆలోచించి, సలహా చెప్పడానికి "నాల్టరు" దొరగారు వచ్చారు. ఇంతమంది

ాడగా 'సాల్టరు' వారే ఎందుకు వచ్చారంటే: ప్రజల్లో ాగాదా ప్రారంభం "సాల్టు" తో అయింది గనక ప్రభుత్వం రు ఓ డిగ్రీ పైన ఉండడానికి "సాల్టరు" గారిని పిలిపించాడు.

(౧-౨) షణ్ముఖం అనే ఆయనకి ఈమధ్య లాటీ దెబ్బలు లాయిట. అతనిమీద పోలీసువారు అక్రమ సంఘం (అన్ ఫుల్ ఎసెంబ్లీ) నేరం మోపారట. అతడొక్కడే ఉన్నాడని లీసువారు కూడా ఒప్పుకున్నా, అతని పేరులో అయిదుకంటే క్కువ ఉంది గనక అతనిమీద ఆ కేసు పెట్టవలసొచ్చిందని లవిచ్చారట.

ర్థుల ఏకాంతపు రిమార్కులు

కొంతకాలం కింద ఒక వేసంగిలో ఆంధ్రదేశపు కాలేజీ ద్యార్థుల సమావేశం మహాపురంలో జరిగింది. ఒక పెద్దభవనం రకి మాట్లాడి దానిచుట్టూ పందిళ్లు వేశారు. చాలమంది చ్చేశారు. ఉన్నతాదర్శాలతో భోజనవసతి ఏర్పాటైంది. ట్రెండెమ్ముల విద్యాలయం గురించీ, పరీక్షల నాశనం గురించీ, సిరకపు మెంబర్లని తీసెయ్యడం గురించీ, కొత్తైన తీర్మానాలు మోదింపబడి గ్రంథస్థం చెయ్యబడ్డాయి. రాత్రేళ్ళప్పుడు ందేళ్ళక్రింద చాపలేసుగుని విద్యార్థులు గుంపులు గుంపులుగా ఇష్టాగోష్ఠి మాట్లాడుకుని నవ్వుకుంటూ ఉండేవారట. రా సన్నిహితుడైన ఒక విద్యార్థి ఆ వయినాలు యావత్తూ

చెప్పిన మీదట మాకు తెలిసింది. కొందరు అశ్లీలాలే మాట్లాడుతునే వారట. అవి మినహాయించేశాం. కొందరు నిందావాక్యాలే అంటారుట. అవీ విడిచిపెట్టాం. ఒకచోట మాత్రం చదువుని గురించి ముచ్చటిస్తూ, అధ్యాపకుల ప్రత్యేకత్వాలు స్థాపించే లక్షణాలు చెప్పుకుంటున్నారట. అధ్యాపకుల్లో ఎవరూ అప్పుడు అక్కడ లేకపోవడంవల్ల ప్రతీ వాడూ దాపరికం లేకుండా మనస్సులో ఉన్నది అనేశారుట. వాళ్లు తమ సంభాషణల్లో యథాలాభంగా ప్రయోగిస్తూండేటన్ని ఇంగ్లీషు ముక్కలు ప్రయోగించకుండా ఆ భావాలు మాత్రం గమనిస్తే, ఈ క్రింది మాదిరిగా ఉంటాయి :—

ఒకడు—హారిబుల్ అని ప్రిన్సిపాల్తో మొరపెడదాం.

రెం—నిజమేనండీ. మా ప్రిన్సిపాలు గవర్నరులా ఉంటాడు.

మూ—సరె! మా ప్రిన్సిపాలు మట్టివిఘ్నేశ్వరుడులా ఉంటాడు. ప్రిన్సిపాలు వద్దు పెద్దపద్దూ! ఆ పద్దు చివరకి అట్టేపెట్టి ముందు కథంతా కొట్టేద్దాం.

నా—మా ఫిలాసఫీ మేష్టరూ......

రెం—ఇంకా ఇల్లేనా అలక్కుండా ముగట్లోనే శుభమల్లా ఫిలాసఫీ ఏమిటయ్యా! కొంచెం శాంతించి వ్యవహరించు. అసలు ఫిలాసఫీ ఓ గ్రూపేనా పులిహోరా ఒక పిండివంటేనా! చివర చివరకి ఫిలాసఫీ!

నా—మీరు ప్రతీదీ నిలువునా చీరి అడ్డంగా నరికేలా ఉన్నారే! మీరే కానీండి,

రెం—మా సైన్సు మేష్టరు బి. యే. ప్రెసిడెన్సీ ఫస్టు. గా ఎం. యే.! ఆచరణ భాగంలో ఆయన నిధ. న అరచేతులు అరిగి ఉన్నాయి. ఆయనకి మిఠాయి లు కష్టం. ఉండ పళంగా నోట్లో వేసుకుని నొక్కడం నికి అలవాటు. తద్వారా, ఆయన, ప్రశ్న ప్రెస్సు ంచి ఏదో ఒక విశేషం కనిపెట్టాడు. అందుకు ఓ కంపెని ఫ్ఫు ఆయనకి ఓ పాతిక వేలు పారేశారు.

అ—మా వాడూ వచ్చి ఒక పుస్తకం తీసి తెగ చదువుతాడు. ంట వేరే స్వంత ముక్క ఊడిపడదు. కుర్రాళ్ళ కేసి స్తే ఆయనకి భయం, బోర్డు కేసి తిరిగి ఉన్నప్పుడు ర్యం.

ఆ—మా వాడికి తెలుగు రాకపోవడం వల్ల ఎవడైనా ంగుని మాట్లాడితే తన్ను తిట్టడం అనుకుని ఫైన్ తగి వేస్తాడు. సైన్సుడిపాజిటు కింద కట్టిన మూడు రూపా ు ధరావతూ మొదటి మాసంలోనే చాలా మందికి రు.

మొ—మా సైన్సు మేష్టరు ప్రైవేటు క్లాసులు. తిను ధపడి ఇంకోన్ని బాధపడితేగాని ఆయనకి తోచదు! ెక్క పట్టంలో చెబుతున్న అంశం కుర్రాళ్ళకి తెలి దు. ఆయనకీ తెలియదు. ఏమన్నా అంటే 'నాకు ుకం కంఠతా వచ్చును. రాసినవాడికి కూడా ఇంత

మూ—మా మేష్టరు సాధారణంగా క్లాసుకి రాడు. వర్జా! పాఠం చెబుతున్నా చుట్టకాల్చడం మానడు. అయితేం, కొన్ని పాఠాల్లో మామూలువాళ్లు చెప్పే విషయం అంతా ఒక్క లెక్చర్లోనే మళ్ళీ చూడక్కర్లేకుండా చెప్పేస్తాడు.

అ—మా వాడికి ఆక్షేపణలేదు. ఉన్నంతమాత్రం అంత అద్భుతంగా ఎవ్వడూ చెప్పలేడు. ప్రాక్టికల్ లో వస్తువులు మాత్రం స్వంతాస్తిలా చూసుకుని నల్లపూసంత రాలుస్తూ ఉంటాడు.

ఆ—మా మేష్టర్ని ఈమధ్య బదలాయించేశారు. వెంటనే మాకు శాస్త్రపాఠాలు సుగమం కావడం ప్రారంభించాయి.

నా—మా లెఖ్ఖల మేష్టరు చదరంగంలో ఘట్టు. అట్టాం రెన్ను తణిఖీచెయ్యాడు. కుర్రాళ్ళకి లెక్క ప్రయత్నించటానికి యిచ్చి ఆకాస్త వ్యవధిలోనే సరికొత్త ఇంగ్లీషునవల చదువుతూంటాడు. అతడు వేసినలెక్క రాకపోవడం ఎవ్వరూ ఎరగరు. ఏదేనా చిక్కు లెక్క అంతగాగాని పేచీపెడితే ఒక్క పొడుంపట్టు పీల్చేసరికి ఆన్సరు ఊడిపడిందన్న మాటే!

ఏ—మా మేష్టరు బుక్కులో లెఖ్ఖలు నాలుగు బాగా రుక్కేసుగువస్తాడు. అందులో వోటి నిమ్మళంగా బోర్డు మీద రాయబోతూండే సమయానికిగాని ఎవడేనా కా

...త్రమో, కోప్పడి, ఆ కుర్రాణ్ణి ఇంటికి పొమ్మంటాడు. ...చేత ఎవడేనా కుర్రాడు ఇంటికి పోవాలంటే ...తే సరి.

ఆ——మా మేష్టరు తను చెప్పే లెఖ్ఖ ఏ పేజీలో ఉందో ... పేజీలో వేళ్ళో పుస్తకం పట్టుగుని వస్తాడు. రేఖాగణితంలో ...వ్యా లెయ్యడానికి పుస్తకం బల్లమీద బోర్లిస్తాడు. ...ర్లించకుండా మామూలుగా పెడితే గాలికి పేజీలు తిరు...గిరితే మళ్ళీ పట్టుకోడం కష్టం. బొమ్మ వేస్తాడు. ఎవరేనా ...కు తెలియడం లేదండీ' అంటే 'నాకూ తెలియడం ...కోయ్, చిత్రంగా లేదూ! మాగొప్ప లెఖ్ఖ!' అంటాడు. బొమ్మలో ఎవడేగీతలు ప్రతిపాదిస్తే ఆగీతలు గీస్తాడు. ...త్తంమీద, బొమ్మ, పచ్చీసుగళ్లలా తయారై గంట ...వుతుంది. కాని, ఏది ముఖ్యం అంటాడో అదే పెద్ద ...షలో వచ్చి తీరుతుంది.

అరు——మా వాడు మన్మథ విగ్రహం. ఇంగ్లీషు మాష్టా... గంటకి 60 మైళ్ళ రేటు. వస్తూనే, పుస్తకంలో ఏదో పేజీ ...ద్యమని, ఒకటో లెఖ్ఖ చెప్పరించి, రెండోది చూడమని, ...డోది తను నోటంట అంటూ నాలుగోది బోర్డుమీద ...సి అయిదో లెఖ్ఖ ఆధారంవల్ల, ఆరో లెఖ్ఖ ఆన్సరు నోటిని ...ప్పమంటాడు. కుర్రాడు ఏడవాలి. లెఖ్ఖలమాట అలా ఉన్నా ...ని, మనిషీ మాటా చాలు, కడుపు నింపుతుంది.

పిలిచేదట ! విశాలంగా చుట్టినా అందగా ఉండే తలపాగా ! ఇంగ్లీషు మాట్లాడ్డం నేర్చుగోడానికి దొర్లు ఆయన్ని ఆశ్రయించాలి. అంతగుచ్చుగునే చూపు ఎక్కడా ఉండదు సింహం చూపు! పాఠం తయారీలేని రకాలకి గంటంతా తలవంపే. ఓ గంటఆయన చెప్పడం వింటే ఆరుగంటలు విడిగా ఇంటిదగ్గిర కూచుంటేగాని విన్న సంగతులు తెలివిగలవాడుకూడా హారాయించుగోలేడు. తొణకడు. తిడుతూన్నా దీవిస్తూన్నా మొఖంలో మార్పు ఉండదు. ప్రజ్ఞ అమోఘం. శాస్త్రం ఆయనికి వ్యాఖ్యవిలి. హృదయం నవనీతం. తూలనాడ్డం ఎరగడు. కాని చంపేస్తాడని అందరికీ భయమే. బ్రహ్మరుద్రుల్ని లక్ష్య పెట్టడు.

మూ—మాహిస్టరీ మేష్టరు దొరలాగ టీక్ గా ఉంటారు. దొరసాన్ల సరసనికూచుంటే ఆయన్ని దొరే అనుకోవాలి గాని గత్యంతరంలేదు. ఆయన ఇంగ్లీషు ఎం. యే. కి అయిదుసార్లుకట్టి ఫేలై విసిగెత్తి చివరికి హిస్టరీకి కట్టి లటక్ మని పాసయారట. పెదిమి కదలకుండా మంచి ముత్యాలు రాల్చినట్టు పదాలు దొర్లిస్తూ, హిస్టరీ వృత్తాంతం ఈషణ్మాత్రమూ లేని అఖండవాక్యాలు అనేస్తాడు.

మొదటి—మా మేష్టరు, కర్మనశ ! నోట్సు నోట్సు నోట్సు వాటికి అంతూ ఆఖరూలేదు—ఒక్కొక్కప్పుడు దారీ తెన్నూ ఉండదు. ఇక్కడికి ఆయన్నొక్క ఖైందు బుక్కులు అయి

ణిక్షచేసి, తను ఓపెద్ద బైండుబుక్కులో నోట్సు రాసు
న్నారు. అందులో ప్రతీరోజూ లెక్చరు ఆఖరుకాగానే (లెక్చ
ంటే డిక్టేషనే—ఆయన డిక్టేటరే!) ఆ తారీఖేసి సంతకం చేసు
నేవాడు, నిరుడు ఆ తారీఖున సంతకం ఎక్కడుందో, ఈయేడు
ాడా సరిగా అక్కడికే అయి అక్కడే సంతకం పడాలి. ఎక్క
నా నిరుడు చమత్కరిస్తే, ఈ యేడుకూడా అక్కడే చమత్క
ించడం కూడా నోట్సు! లేకపోతే నాలిక తెంపుకునేవాడు.
మాటు మాకు రాకింటే రోతపుట్టి ఆయన తాలూకు పెద్ద
ిండులాగేసి దాచేశాం. దాంతో మాకు వారం రోజులు
లవొచ్చింది.

నా—మా మేష్టరు పిడుగు! దేశాన్నిబట్టి చరిత్రచెప్ప
కరకోక, కాలాన్నిబట్టి చెప్పేస్తాడు. ప్రతీవారం కుర్రాళ్ళకి
ంతవారమే. బుద్ధాయిల్ని దిద్దినరిగేస్తాడు.

అయి—మా హెస్టరీ మేష్టరు ప్రిన్సిపాల్ని ... రకాయిస్తూం
ాడు. ఓమాటు ప్రిన్సిపాలు వెళ్ళి ఏదో క్లాసుకి ఆయన్ని
... డెన్ను వెయ్యమన్నాడు. ఆయన 'అది నా పనికాదు'
... పక్కిడికి తిరిగి జవాబు చెప్పాడు. ఆయన రోజూ ప్రిన్సి
... లేక పోలీసులో లాగ అనవసరమాత్రంగా గుడ్ మార్నింగ్
... తూంటాడు. ప్రిన్సిపల్ ఓనాడు మా మేష్టరు దగ్గిర కెళ్ళి
... వంటి తనే ముందు 'గుడ్ మార్నింగ్' అన్నాడు. తరవాత
... జూ ప్రిన్సిపాలు బండీమీద వస్తూంటే, ఈయన వెళ్ళి,

మార్నింగుపెట్టి, ఒకటి, రెండు, మూడు (అన్నట్టు అభినయించి 'చాలా? తృప్తి అయిందా? ఇదేనా నమస్కారం పెట్టేరీతి! అన్నాడు. దాంతో మరి ప్రిన్సిపల్ ఆగిపోయారు.

మూ——మా ఇంగ్లీషుమేష్టరు వచ్చేసరికి సాధారణంగ డబడబళబ్దం జరుగుతుంది. అట్టెండెన్సు వెయ్యగానే కుర్రాళ్లు కిటికీల్లోంచి దూకి పాకి జారి సన్నగిల్లి కాళ్లాచేతులా అవతల పడిపోతారు. నేనోమాటు, ఆయన తనపాఠం మొదలెట్టిం తరవాత, 'నేను ఒకసారి బయటికి వెళ్ళాలండి' అన్నాను ఆయన సరే అన్నాడు. నేను ఆరోజుకి మళ్ళీ రాలేదు. మర్నాడు 'నువ్వు మళ్ళీ నిన్న రాలేదే!' అని రాగానే అడిగాడు. నేను మళ్ళీ వస్తానని చెప్పలేదు అనేసి మాడ్చేశాను.

నా——మా యింగ్లీషుమేష్టరు వాక్కు మంచినీళ్ళప్రవాహం నాలుగు గొంతికలు వినిపిస్తాయి. బ్రహ్మాండివాడు. ఒక్క ముక్క బోధపడదు.

అ——మా మేష్టరు ఊహాగ్రేసరులు. ఇంగ్లీషు ఏమీ బాగుండదు. అభిమాన పదాలన్నీ బజారుసరుకు. నోట్సిస్తూంటే కూడా ఆయనకి స్పెల్లింగు తప్పులే. చాలా కొంచెమే రాసుకోమంటాడు, అది బంగారమే.

రెం——మా మేష్టరు ఆవలింతలు. చాలానుస్తీ. వాక్యం పూర్తి అయేసరికి కర్త మరిచిపోతాం. అసలు ఒక వాక్యం పూర్తిచేసేలోపల ఉమ్మెయ్యడం తప్ప కడం పనులన్నీ నాలి కతో చేసేస్తాడు. డబ్బైప్రశ్నలు పరీక్షముందు, ఆన్సర్లతో

సహా మాచేత రాయిస్తాడు. అవితప్పకుండా పరీక్షలో సిద్ధం అవుతాయి. కాని, ఆ సంగతి పరీక్ష తరవాత గాని తెలుస్తూండదు.

నా—మాకు ఇంకో మేష్టరున్నాడు. ఆయన సహస్రాక్షుడు. ఆ సంగతి నాకు తెలియక నేను ఓనాడు ఆయనపాఠం మొదలెట్టగానే వెళ్ళిపోతానని అభినయించాను. ఆయన, 'ఆ అభినయం ఏమిటి?' అన్నాడు. లెక్చరుకి అడ్డంగావడం ఎందుకని అల్లా చేశానన్నాను. ఆయనకి కోపం వచ్చింది. మర్నాడు క్లాసులో మా గది తలుపు గాలికి కొట్టుకుంటూంటే ఆయన దాన్ని బిగించమని నాకు పని చెప్పాడు. ప్యూన్‌తో చెప్పండి అన్నాను నేను. 'నిన్ను నా ద్వారపాలకుణ్ణి ఒక్క కిటుకుతో, తెలుసునా? సిగు పవరిస్తా నేనే!' అన్నాడు. నాటికి నేను ఆ తలుపు బిగించి రావడమే కాకుండా కదలని అన్నికుడా మూయించాను, ఎందుకేనా మంచిదని.

అ—మా ఇంగ్లీషు మేష్టరు భాష ఆంగ్లసారస్వతంలో కల్లా విన్నూ.

ఆరు—మా మేష్టరికి నేనోసారి బైబిలూ పురాత కోశాలూ బహుమతి తీసికెళ్ళనరికి తరుంకొచ్చాడు.

మొద—మా ఇంగ్లీషు మేష్టరు ఇంగ్లీషు లెక్చరంతా తెలుగునే చానిస్తాడు. ఆయన ఇంగ్లీషు మాట్లాడుతూంటే తెలుగులా ఉంటుంది, తెలుగు మాట్లాడుతూంటే ఇంగ్లీషులా ఉంటుంది. ముఖం ఒక గ్రంథం, నాలిక ఒక ఘంటం

అన్నంత గ్రాంథిక భాష ఆయనకిష్టం. కుర్రాళ్ళని అప్పుడప్పుడు మందలిస్తూంటాడు. 'మీనాన్న పంపిన మనీ అల్లా ఎందుకు బరన్ చేస్తావ్ అబ్బాయి!' అన్నాడు ఓ కుర్రాణ్ణి. 'మనీ ఆక్సైడ్ అనే భస్మం తయారు చెయ్యడానికండి' అన్నాడు వాడు. 'ఇందులో ఉన్నాయి మన తెలివి తేటలు. ప్రిన్సిపల్ నేటివ్ అయినంత మాత్రాన్ని నువ్వు లెక్చరర్లని ధిక్కరించడం పనికిరాదు' అన్నాడు. ఇంగ్లీషు నాటకం బోధించే సమయంలో ఎక్కడేనా గొప్ప వాక్యాలు వచ్చినప్పుడు ఆయన ఆ వాక్యాలు దొరకపుచ్చుగుని వ్యాఖ్యానం చెయ్యలేక, ఆ వాక్యాలు చదవడం మాత్రం చదివి సులోచనాలుతీసి బల్లమీద పారేసి, 'అద్భుతమైన భావాలు, అఖండమైన ఆలోచన! మరి తరవాతి పంక్తులు చూద్దాం' అని ముందు పంక్తులు చదువుకు పోతాడు.

రెండు—మా తెలుగు మేష్టారికి ప్రిన్సిపల్ అంటే హడల్! ఆయన రాగానే కుర్రాళ్ళు తలుపులు వేసేస్తారు. కుర్రాళ్ళని రావాకులా కూచోమని వాళ్ళకంటె గోలగా మాట్లాడుతాడు.

మూడు—మా మేష్టారు అయిదు నిమిషాలు పాఠం చెప్పి ఆ కొసనిమిషంలో తను రాసిన పుస్తకం దగ్గరికి వస్తాడు. ఆయన రాసిందికూడా అదొకటే. ఎవడో ఒకడు అందులో పద్యం ఒకటి తీసి దాని అర్థం తెలియ చెప్పమని ఆయన్ని

ప్రార్థిస్తాడు—బతికున్న వాళ్ళలో ఎవరికీ తెలియకుండగనక. ఆయన సగం చెప్పి, 'అప్పుడు దేవి వ్రాయించినది. వ్రాసినాను. ఇప్పుడున్నానో!' అంటాడు. ఆయన పేపరు దిద్దితే అంతా వ్యాసే. ఓసారి ప్రిన్సిపాల్ 'పరీక్షలంటూ పెట్టిం తరవాత నూటికి కనీసం పదేనా వేలవద్దా!' అన్నారట. అక్కణ్ణించి ఆయన పేపర్లు దిద్దేటప్పుడు పదోది, ఇరవైయోది, ఇల్లాగ్గా ఫేలుచెయ్యడం ప్రారంభించాడు. అందుకని, కుర్రాళ్ళు వారింటికెళ్ళి తమ పేపర్లు పదీ ఇరవై యీ ఇల్లాంటిస్థలాల్లో లేకుండా ఆయనచేతే సర్దించుతారు.

మూ— మా మేష్టరు ఒక్కొక్కడికి తెలుగులో 39·9 మార్కులేసి పరీక్షకి కట్టకుండా ఆపుచేయిస్తాడు. ఆకాస్త వెయ్యండీ పరీక్షకి కట్టేస్తానూ అని కుర్రాడు అడిగితే, 'నువ్వు తక్కిన ·1 కీ అనర్హుడవు' అంటాడు.

నా— మా తెలుగు మేష్టరు తిట్టి చంపుతాడు. పైగా పేపరిస్తాడు. మాట్లాడితే ప్రమాదం. ఏ కవినీ ఒప్పుకోక ప్రతీదీ నేల్నొట్టి కొడతాడు.

అ—మా మేష్టరేమిటో తెలుసునా? సాయంత్రం వెళ్ళి అట్టెండెన్సు వెయ్యమంటే, 'ఊళ్ళో ఉన్నావ్ గా, నీ కెందుకీ శ్రమా! కాకిచేత కబురంపితే వేసెయ్యనుటోయ్!' అంటాడు.

ఆరు— మీ పుణ్యంగనకా! మా మేష్టరు దేన్ని

గురించి ఎవరిమీద అనుమానపడ్డా అందరికీ అటెండెన్సు కత్తిరిస్తాడు, పేపరిచ్చి పరీక్ష గోకేస్తాడు.

మొ:—చివరచివరకన్నారుగనక, మరి ఫిలాసఫీ. మా మేష్టరు నిదానంగా కూచుని, కుర్చీ అంచుమీద మెడ పెట్టి, అద్భుతమైన శైలిలో, దుర్భేద్యంగా ఉండే అంశం పట్టుగుని, తనకంటె బాగా, వినేవాళ్ళకే, ఇదివరకే అది తెలుస్తునా అనిపించేటంత సుబోధకంగా, దేనికది విడగొట్టి చెప్తాడట. ఆయన దగ్గిర వినడాలేగాని రాసుగోడాలు లేవుట. సంగతులు మరచిపోడాలూ లేవుట. కడంవిషయాల వాళ్ళు, 'మేం ఫిలాసఫీమేనా తీసుగున్నాం కాదుగదా, ఈయన్ని వినడం పడడానికి!' అని బాధపడుతూంటారు. మా ప్రిన్సిపాల్సు!

రిం—మా ప్రిన్సిపాల్ కి ఏమీ అక్కర్లేదు. ఇల్లూ కాలేజీయే ఆయనలోకం, సెలవు సాధారణంగా యివ్వడు.

మూ—మా ప్రిన్సిపాల్ ఏక ఆటలు.

నా—మా ప్రిన్సిపాల్ కొంచెం టెన్నిసు ఆడతాడు. కాని, టెన్నిస్ బాగా ఆడే కుర్రాళ్ళని చూస్తే కోపం. డైరెక్టరువచ్చి ఓమాటు టెన్నిసు ఆడదాం అన్నాడు. నేనూ డైరెక్టరు ఓవేపూ, మా ప్రిన్సిపాలూ ఇంకో మేష్టరూ అవతలవేపూ! తప్పనిసరివల్ల మా ప్రిన్సిపాల్ నన్నప్పుడు ఆడనిచ్చాడు. నేను ఒక్కస్మాష్ ఈడ్చి కొట్టాను. అది ప్రిన్సిపాల్కి తగల్లేదుగాని, అది ఆయన

తియ్యబోయి పడ్డాడు. కాలు రాచుకుపోయింది. నేను అది పొగరుతో కొట్టానుట, మర్నాడు నా ఫ్రీస్కాలర్‌షిప్పు కూడ దీసేశాడు.

ఆ—మా ప్రిన్సిపాల్‌కి అన్నీ కావాలి. కలకలలాడుతూంటే తీరిపోనా! నిత్యమూ కోడంటికం యాగీనూ! ఎప్పుడూ పరీక్షు గోలా, మార్కుల రోదనమున్నూ! సున్నావస్తే పూజ్యు డంటాడు, కటాకటీగా మార్కులొస్తే ఇటూ అటూకాని గబ్బిలం అంటాడు, బాగావస్తే 'ఇంకా బాగా వస్తాయను కున్నాను, నీకు పొగరు' అంటాడు. ఏమిఅన్నా అనకపోయినా ఫైనే. నాటకపు రేట్లలాగ ఫైన్‌రేట్లు కట్టేసి ఉంటాయి. పైగా 'సమయానుకూలముగా రేట్లు హెచ్చించబడును.' నేను వెళ్ళిన కొత్తరికం క్లాసులో ఆయన నన్ను ఏదోప్రశ్న అడిగాడు. ఏదో పెద్దవాడు ప్రశ్న అడిగాడు. కాస్త పెద్దమాటతో సమాధానం చెబుతే దర్జాగా ఉంటుంది, పై పెచ్చు క్లాసులో కడంవాళ్ళకి నాయందు కొంత భయమేనా ఉంటుంది, అనుకుని, 'రెండజ్ వుజ్' అనేమాట నా ఆన్సరులో దొర్లించాను. అది 'రెండఁవ్యా!' అని పలకాలట, నాకు ఉచ్చారణలో రెండుతప్పులొచ్చా యిట, అందుకని నాకు రెండురూపాయలు వొడ్డించాడు. ఆ జరిమానా రశీదు మర్నాడు చూపెట్టమన్నాడు. మర్నాటికి అదికొంచెం చిరుగుపట్టింది. 'ఎంత అశ్రద్ధ నీకూ!' అని మళ్ళీ రూపాయి తగిలించాడు.

ఆ—మా వాడు ఎన్ని కాంపోజిషన్లు ఒక్రాడు రాయడో

అన్నరూపాయలు ఇచ్చెయ్యమంటాడు. చేరడానికి వచ్చినవా డొకణ్ణి 'ప్రిన్సిపాలు' అని ఉన్నచోట పొరపాట్న సంతకం చేస్తే, రూపాయి ఫైనేసి కొత్త దరఖాస్తుఫారం ఇచ్చాడు.

ఏ—మా ప్రిన్సిపల్‌కి చాలాజాలి. ఎవరెప్పుడొచ్చినా చేర్చు కుంటాడు. పరీక్షకి కట్టించకపోవడం అంటే ఆయనకి మంట. డబ్బిచ్చి చదివినప్పుడు పరీక్షకి కూచోడం జన్మహక్కని ఆయన వాదన. మొత్తంమీద ఆయన అధికారి. కాలేజీ అనాథశరణాలయం, చిలక్కొట్టుళ్ళకి స్వస్థలం.

ఊ—మా ప్రిన్సిపల్ బిడ్డలతండ్రులైన విద్యార్థుల్ని కూడా, కుంకా, మూర్ఖా, అంటాడు.

మూ—మావాడు మేం ఏం చెబితే అది. ముష్కర్ల మాట ఖాతరీ చెయ్యడు.

ఆ—మా ప్రిన్సిపాలు అంతా యంత్రవతు. నాలుగింటికి—నవ్వు—అని కార్యక్రమం వేసుకుని అప్పుడే నవ్వుతాడు. నాలుగు న్నరకి ఏమవు, అంటే, అప్పుడే. దుష్టుడు మాత్రం కాడు. పైకి యముడు. తనవాళ్ళమీద ఈగ వాలనివ్వడు.

నా—ఒక్కొక్కప్పుడు మా ప్రిన్సిపల్ మాటే అడ్డు. అప్పుడు మాకు మరీభయం.

ఎని—మా ప్రిన్సిపల్ అవతారం! చదివితే యమచదువు, తింటే రావణాతిండి, రాస్తే మైరావణ రాత. అంతా విపరీతం. కుర్రాళ్ళకి ఎంతకోపం వస్తే అంత సహించే మాటకారి. ఆయన పాఠం తయారీ ఓమాటే చేసేశాడు. చాలావనుండి

పుస్తకం ఎంతమాత్రం చూడకుండా వచ్చినవాడు ఆయన మాటలు మరీ రత్నాలే! మహానుభావుడు! మనిషిలో ఏకోశం చూసినా అది ఒక పెద్ద పుస్తకాల బీరువా అన్న మాటే! జేబులో చెయ్యిపెట్టి చేతికెన్నిరూపాయలొస్తే అన్నీకూడా దరిద్రుణ్ణే అన్న విద్యార్థి ప్రతీవాడికీ ఇచ్చేస్తాడు.

కొం— } నిజమే! నిజమే! మహానుభావులు!
మూ— } రకరకాలు! ఇక పడుకుదాం!

[ఈ పైనవున్న 'విద్యార్థుల ఏకాంతపు రిమార్కులు' అనే విషయాన్ని గురించి మరిరెండు మాటలు. 1897, 1905, 1918, 1927 సంవత్సరాల కాలాల్లో వివిధ కాలేజీల్లో చదివి డిగ్రీ పరీక్షకి వెళ్ళిన పలువురు విద్యార్థుల జ్ఞాపకాన్నిబట్టి బాగుచేసినమీదట, పై సంభాషణ 1931 లో రాయబడింది. విశేష సారస్వతజ్ఞానంతో పాటు సరళమైన పరతత్వజ్ఞానం కూడా కలిగి సుప్రసిద్ధులైన ఒకానొక కాలేజీ ప్రిన్సిపాల్‌గారు తనని గురించీ తన సహోధ్యాయుల్ని గురించీ తన విద్యార్థుల్లో కొందరు ఏకాంతంలో ఏమనుకుంటూంటారో ఎట్లానో తెలుసుకుని, ఇది చిన్న విద్యార్థులకి కొంచెం గిలిగిలిగానూ సహోధ్యాపకులకి కొంచెం హెచ్చరికగానూ ఉండే లాగున, ఆ మాటలు తనే విద్యార్థులందరికీ పబ్లికుగా క్లాసులో చెప్పి ఉండడం నాకు తెలుసు. ఆయన చేసి ఉన్న అప్పటి ప్రసంగం గురించిన జ్ఞాపకమే ఈ సంభాషణకి మూలం.

అయితే, ఇది ఆర్ట్సు కాలేజీలో పూర్వవిద్యార్థి సంఘంతాలూకు ఉత్సవ సభలో 24—1—31 నాడు నేను చదివేటప్పుడు కొంచెం దుమారం లేగింది. ఆ రోజు కార్యక్రమంలో, నారచన చదవడానికి నన్ను అసలు ఆలస్యంగా పిలిచారు. కడంది కొంత గబగబా అనేసి కొంతసేపటికి ఈ ఘట్టంలోకి వచ్చాను. అప్పట్లో ప్రిన్సిపాల్‌గారు శ్రీశ్రీ చక్రవర్తిగారు. ఇందులో పదిపన్నెండు వాక్యాలు నేను చదవగానే, మరి అవు చేయించ

వలసిందని వారెళ్ళి అధ్యక్షులైన శ్రీశ్రీ గంటి లక్ష్మన్నగారిని కోరారు ఆయన, వెంటనే ఏ ఆజ్ఞాఇయ్యలేదు. ప్రిన్సిపల్‌కి ఎందుకో ఏదో కోపం వచ్చి ఆపెయించమంటున్నారని జనమంతా అనుకున్నారు. జనంతో పాటు నేనూ అనుకున్నాను. ప్రిన్సిపల్ గురించి ఉమ్మడిగా రెండువాక్యాలు సంభాషణకి మొదట్లో నే రాకడం ఆగడబిడకి కారణమేమోఅని నాకూ అనిపించింది. దానికి తగ్గట్టే అప్పుడు సభలో ఇద్దరు ప్రిన్సిపల్సు ఉన్నారు. సరే, రెండు ఉపమానాలూ చెరోటీ సరిపడేలాగ నేను అప్పటికప్పుడు తెచ్చానని అంతా అనుకుంటూ ఉన్నట్లు కనిపించింది. అందువల్లే శ్రీశ్రీ చక్రవర్తిగారు కోపంలో పడిపోయి సభఆపించేయాలని పట్టుపడుతున్నారని సభ్యులు సంకల్ప పడ్డారు అన్నట్టుగా, జనం అంతా వారికేసి చూడడం, ఈ సంభాషణ చదివే నిమిత్తం నాకు ఇంకా టైం ఇప్పించవలసిందని అధ్యక్షుల్ని అడగడం, 'గో ఆన్ ప్లీజ్' అని నాతో కేకలెయ్యడం సాగించారు. నేను సమస్యలో పడ్డాను. అధ్యక్షులు నాకు కొంత వ్యవధిఇస్తూ, త్వరగా ముగించమని ఆజ్ఞ ఇచ్చారు. నేనూ ఆ వ్యవధి ఉపయోగించుగోవాలని తొందరపడుతూండగా, ప్రిన్సిపాలుగారు అధ్యక్షుల దగ్గిరికి వెళ్ళి మళ్ళీ ఫిర్యాదుచేశారు. ఆ ఫిర్యాదు నా మీదే అయిఉంటుందని అందరికీ తెలిసింది. దాంతో అధ్యక్షులు నన్ను ఆగిపొమ్మన్నారు. నేను తక్షణం అధ్యక్షులమాట శిరసావహించి సభవారికి నమస్కరించి, వేదికదిగి ఎదరకి నిష్క్రమించబోతూ, వెనకాల ఉన్న శాస్త్రప్రయోగశాలలో నేను విడిచివచ్చిన చెప్పులమాట జ్ఞాపకంవచ్చి వెనక్కి వెళ్ళబోతూంటే, శ్రీశ్రీ చక్రవర్తిగారు, "వీడు మళ్ళీ ఏదో ఇంకా చదవడానికే వస్తున్నాడు గావును" అనుకున్నారు గావును, వెనక్కి రావద్దు అన్నట్టు చెయివిదిల్చి నాకు సంజ్ఞచేశారు. ఆయన చెయ్యి విసురు అంతాకూడా గమనించారు. ఆయన దగ్గిర నేను చదువుకునేటంత భాగ్యంతో పుట్టకపోయినా, వార్ని 'మీ రెవరండీ నన్ననడానికి' అంటూ డీకొనక, వారి పెద్దతనం మన్నించి దిగి పోయాను. దాంతో ఆ సభ మాత్తుగా ఆగిపోయింది.

అసలు సంగతి తరవాత తెలిసింది! ఎప్పుడూ అంతే! ఆయనకి

కోపమూ కాదుట, మరోటీ కాదుట! అసలు ఆయనకి అప్పట్లో నేను చదివిన తెలుగుముక్కలు తిన్నగా అర్థమే కాలేదుట! ఆయన ఆ రోజున సరిగ్గా ఎనిమిది గంటలకి ఖరీదైన విందు ఒకటి స్వంతఖర్చుమీద ఏర్పాటు చేసి, కలకటేర్లలాంటి అసలైన జనాన్ని ఆహ్వానించారట. అట్లా పిలవబడ్డ అష్టాదశవర్ణాలజనమూ—ప్రస్తుత విషయం భోజనం గనక—ఒక లిప్తైనా దాటకుండా వచ్చి కూచుని కవాకవా లాడిపోతారేమో, వారిని తపింప చెయ్యడం భాగ్యమా అనిట, ఆయన బెంగయూవత్తూ! అంతేట! అల్లా అయితే ఆ మాట కాస్తా అధ్యక్షులచేత సభవారి చెవిని వేయించినా తీరి పోను! అల్లా చేశారు కారు. సమయానికి సంగతులు పోతాయిగాని తోస్తాయా!

అందుకు ఫలితం లేక పోలేదు. నారచన ప్రమాదకరంగా ఉండే బాప తేమో నని కాలేజీఅధికారులు శంకించుతూండడం, సభలో పఠించడానికి పూర్వం నేను అది తమయెదట దాఖలు చెయ్యవలసి ఉంటుందని నాతో చెప్పడం జరిగింది. అల్లా అడిగినంత కాలం, నేను అక్కడ కనిపించడం మాని, కాలేజీకి నావల్ల వస్తే రాగల అప్రదిష్ఠ తొలగించేశాను! మరికొంత కాలానికి నారచన మీద అంతు తీసెయ్యడం అయింది! ఇప్పుడేమీ లేదు. ఇదీ కథ.]

మ్యూటవరస (3)—1933
ఆర్ట్సు కాలేజీలో
21—1—1933 తారీఖున
పూర్వ విద్యార్థి సంఘ వార్షికోత్సవ సందర్భములో
డాక్టర్ సర్. యస్.
రాధా కృష్ణన్ గారి
అధ్యక్షత క్రింద జరి
గిన సభలో చదివినది.

పాలక సంఘాల్లో ఎన్నికల మజా

కొందర్ని మరికొందరు పాలించడం అవసరం అది నించీ వస్తూనే వుంది. ఎవరేనా కన్య పూర్వం "యావజ్జీవితం నన్ను పాలించవయ్యా" అని తనకి నచ్చిన నాధుణ్ణి స్వయంగా వరించేది. కొంత కాలంపాటు కన్య తరఫున కన్య తండ్రి బయల్దేరి కన్యకి నాధుణ్ణి వరించి పెట్టొచ్చాడు. ఇటీవల మళ్ళీ కన్య తన వరుణ్ణి స్వయంగానే ఎన్నుకుంటూంది. అల్లాగే ఆదిని ప్రజలు తమర్ని కాస్తంత పాలించిపెట్టడానికి నాధుణ్ణి తమరే ఏరి తీసుకునేవారు. కాలక్రమాన్ని, ప్రజల్ని పాలించడానికి మాకుమాత్రమే దేవుడు హక్కిచ్చాడు, ఇంకోడు ఎవడేనా తనకీ అల్లాంటి హక్కుందని చెలరేగితే వాణ్ణిపాతెయ్యగలం అని చెబుతూ కొందరు బలశాలులు బయల్దేరు

తోచ్చారు. ఇటీవల మళ్ళీ ప్రజలే తమ పాలకుల్ని ఎన్ను కోడం ప్రారంభించారు. పూర్వకాలపు వివాహ సంబంధమైన స్వయంవరం పోటీల్లో నెగ్గడానికి ఎవరికైనా ప్రజ్ఞ, బుద్ధి, బలం, ధనం, వగైరాలు అవసరంగా ఉండేవి. ఇప్పటి పరిపాలనతో సంబంధించిన ఎన్నికల పోటీల్లో నెగ్గడానికి ఎవరికైనా, సంగోరుధనం సంగోరు నక్కజిత్తులూ ఉండాలి. లేక ఒకవేళ ధనహీనుడైనా పరిపూర్ణమైన నక్కజిత్తు లుండి, ఇంకోడిచేత ధనం పెట్టుబడి పెట్టించినా చాలు, చక్కటి 'ఛాన్సు' ఉంటుంది. వెనకటి స్వయంవరాల్లో, పేరు పడ్డ వారు, చాలా వేషం వేసుకుని, శృంగార చేష్టలు చేస్తూ, సిగ్గుపడుతూ కూర్చునే వారనన్నీ, అప్పుడు "బాలరావే, పోల నీభూ" లాంటి పాటలో కన్యయొక్క చెలికత్తె ఆయా మహానుభావుల గుణగణాదికం వర్ణించేదనన్నీ, పూల దండకోసం అంతమంది అల్లులు చాచుకుని ఉన్నా, కన్య తనకి నచ్చిన వాడికే వేసేదనన్నీ, తరవాత, అవసరం చొప్పున, వాడు, తక్కినవాళ్ళు తన్నేవాడనన్నీ, చదువుతాం. నేటి నవనాగరికతతో వుండిన ఎన్నికల్లో పేరు లేని వారైనా, చాలా వేషం వేసుకుని, భీభత్సపు పనులు చేస్తూ, సిగ్గుపడుతూనేనా కూర్చొక, తమ ఆస్తి తినేసే తమ ఏజంట్లు తమకి అన్యాయం చేస్తారేమో అనే భీతి చొప్పున తమరే ఊరేగుతూ తమ ప్రభావాదికం వీళ్లే కొచ్చిందని చెప్పి వర్ణించుకుంటూ, తమకు నచ్చిన

కూడట తమకి దక్కవలసిన తమరే విజయ పుష్పమాలని అక్రమంగా ఊడలాగి, తెంపేసి తెచ్చుకొని, మెడకి చుట్టుకుని, అది సక్రమంగానే తమకి సంక్రమించినట్లు నటించుతూండడం, చూస్తూన్నాం. మానవసేవ చేసి, ఆత్మార్పణంచేసి తరించడానికి మాకు ఎక్కడా జాగా కనిపించక పోవడంచేతనే, మేం పాలక సంఘంలోకి జొరపడ్డాం అని చాలామంది పైకి ప్రకటించినా, చేతైతే అధికారం - వీలైతే ధనం - వద్దన్నా నమస్కారాలు వగైరా, అతి స్వల్పకాలంలో సంపాదించ వచ్చుగదా అనే ఉద్దేశం చాలామందికి లోపల ఉండడంవల్లే సంఘసభ్యత్వాలకి అంతంత పోటీ బయల్దేరడం. పల్లెలకి కూడా పాలకసంఘా లున్నాయి. అందుకని కుగ్రామ, గ్రామ, పట్టణ, తాలూకా, జిల్లా, రాష్ట్ర, దేశ - పాలక సంఘాలు ఏర్పడేటందుకుగాను ఎన్నికలు జరుగుతూంటాయి. ఎన్నికలు నాగరికత వెల్లడించే కోడిపందాలు. ఎన్నికల రోజుల్లో విస్తారంగా "కాకు" కూతలు వినిపిస్తూంటాయి. ఎన్నికల్లో ద్రవ్యం అపవిత్రంగా ప్రవహిస్తూండడం వల్ల "ద్రవ్య" పదం ఏకకాలమందే వ్యర్థం సార్థకంకూడా అవుతుంది. ఉపాయాలు నాలుగే అనే మాట కేవలం తప్పనిన్నీ, శతకోటి దరిద్రాలు లేకుండానే యితర అవసరాల్ని బట్టి అనంతకోటి వుపాయాలు మానవులకి తట్టుతా యనిన్నీ ఎన్నికలలో రుజువు దొరుకుతుంది. ఎన్నిక నిఘంటువులో అసత్యం, అధర్మం, అన్యాయం, ద్రోహం, క్రౌర్యం

చారుణం లాంటి మాటలుండవు. ఒకడు, తాను ఏం చెయ్యడానికి వెనుతున్నాడో తెలియకుండానే పెట్టుబడి పెట్టవలసిన అగత్యం ఉండేది ఒక్క ఎన్నికల వ్యాపారంలోనే. ఒకడు పాడు పన్లు చేస్తూవుంటే, మనంకూడా, నెగ్గాలంటే, అంతకంటె పాడుపన్లు చెయ్యవలసి వచ్చేది ఎన్నికల్లోనే. ఎంత పైపైకి ఎగరాలంటే, అంత లోపల లోపల గోతులు తవ్వవల సొచ్చేది ఎన్నికల్లోనే. ముక్కుకి సూటిగా వెళ్ళకూడనిది ఎన్నికల్లోనే. అర్వాంత అనేమాటేనా స్మరించవలసిన పనిక్కలేకుండా చాలామంది జాళ్లు నాచేతులోకి వస్తాయి గదా అని చివరకి నింపు సున్నారావైనా సరే మురియడానికి వీలుండేది ఎన్నికల్లోనే. ఎన్నికల్లో నెగ్గడమనేదే పరమావధి. "వాడెల్లా నెగ్గాడ్రా, ఏడెల్లా జయించాడ్రా" అని ఆశ్చర్యపడేవాడు పూర్వకాలపు ఘటం. ఎన్నికల్లో నెగ్గిన వాడి ఊహ, వాడి పరివారం యొక్క ఊహకూడా ఏమిటంటే, "ఇక చాలు. మనం కోటలో పాగా వేశాం అన్నమాటే" అని. నెగ్గేసరికే ఎవరికైనా అన్ని విధాలా అస్తమయం అవుతోంది గనక, ఆ తరువాత చేసేపని కనిపించదు, కనిపించినా కరచరణాలు ఆడడానికి సత్తువ ఉండదు. ఎన్నికల్లో విజయం పొందిన వాళ్ళకి సాధారణంగా స్థితి పాడైపోతుంది, అపజయం పొందిన వాళ్ళకి స్థితితో పాటు మతికూడా పాడైపోతుంది.

ఒకచోట, ఆశ్రయింపులు, బెల్లింపులు, ప్రార్థనలు, తిట్లు

తిప్పలు తిరుగుళ్లు, మారాముళ్లు, దగాలు, బెదిరింపులు, కోర్టు గోడాలు, అరెస్టులు, వారంట్లు చార్జీలు, వగైరాలతో పాలకసంఘసభ్యుల ఎన్నికలు అనే "ఎలెక్షన్" జాతర జరిగింది. పాలకసంఘంలోకి మొత్తం ౧౫ - గురు ఆసాములు గెల్చి వచ్చారు. వీరిలో చాలా రకాల జనం ఉన్నారు. కాని, భీమయ్యా నారయ్యలనే ఇద్దరు పెండేసిపప్పలు బయల్దేరి చెరో పార్టీ లేవదీశారు. ఎందుకూ? అధ్యక్షుణ్ణి ఎన్నుకోడానికి. ఇక ఎన్నికదినం మూడురోజు లుండనగా, భీమయ్యాపార్టీలో ౧౧ గురు, నారయ్యా పార్టీలో ౪-గురు ఉన్నారు. విజయం భీమయ్యాకి తప్ప దనుకున్నారు. అప్పుడే మహా, భీమయ్య గర్వించిపోయి, అతి నమ్మకంతో, అధ్యక్షుడిపాత్ర ఎట్లా అభినయించాలో "రిహర్సలు" వేసుగుంటూ, బ్యాండువాళ్ళకీ తాషావాళ్లకీ బజానాలు పారేసి టీవగైరా పార్టీలకి ఖర్జాయించాడు. అయితే భీమయ్యా పార్టీలో ఒక అతడు చిన్నతనంనించీ తాగుడుతో వక తీసుకుని, బాధపడేవా డున్నాడు. అతని పేరు తుమ్మయ్యా. ఆ బాధతో సాయంత్రం వేళప్పుడు అతడు మందు వేసుగోడానికి తాగుడాసుపత్రికి వెళుతూంటే, నారయ్యాతాలూకుజనం అతణ్ణి పసిగట్టి, అతడిఅవస్థకి జాలిపడి, అతణ్ణి కారుమీంద ఎక్కించుగుని లేవదీసుకుపోయారు. ఒకపార్టీ పురుషుణ్ణి రెండోపార్టీవారు లేవదీసుకుపోవడం ఎలెక్షన్ నాటకంలో రాక్షసశృంగారం. లేవదీసుకుపోయి, అతనికున్న నూరురూపాయలబాకీ తీర్చడమే కాకుండా అతణ్ణి సారాభ్యంగనం చేయించి, అతగానికి పీపానివానం

ఏర్పాటుచేశారు. దాంతో, అతనికి బాహ్యాంతరాల్లో ఆ అమృత స్పర్శ కలిగేసరికి అతను ఆ అపస్మారక స్థితి లోనే నారయ్యమతస్థుడైపోయాడు. ఉపాధ్యక్షుడిస్తాం అని ఆశపెట్టి ఒక సోమయ్యనీ, మరో మరో ఆశపెట్టి ఒకకోసయ్యనీ కూడా నారయ్యపక్షానికి తిప్పేశారు. మనసారా ఏపార్టీకీ చెందక ఊగిసలాడే అనామకులు, తూకానికి పనికొస్తారు గనక, వాళ్ళ రేటు క్షణానికి రూపాయి చొప్పున పెరిగిపోతుంది; ఆ ఊగిసలాడేవారు నామకులైతే అసలుకే ఉద్వాసన చెప్పేవారు కావచ్చు గనక, వాళ్ళు ఉభయభ్రష్టు లవుతారు. అక్కడితో నారయ్యపార్టీ ౧౦ అయింది, భీమయ్యది ౮ అయింది. ఇక ఆమర్నాడు అధ్యక్షుడి ఎన్నిక. నారయ్య తన ౯-గురు జనాన్నీ ఖైదీలను పట్టినట్టు పట్టి ఓమేడలో జేర్చాడు. వాళ్లు అక్కడే పిండివంటల్తో దిట్టంగా భోజనం కానిచ్చారు. రాత్రి ౧౦గంటలవేళప్పుడు ఒకతను—తుమ్మయ్యో గావును—బాహ్యానికి వెడతా నన్నాడు. నారయ్య ముందు తనే దొడ్లోకెళ్ళి, దానికి ఇతరదార్లు ఏవీ లేవని ముందు తణిఖీ చేసి చూసి, గోడమీదొకణ్ణి కాపలా కూచోబెట్టి, వాడు మళ్ళీ అవతలకిపోతాడేమో అని వాణ్ణి గొలుసుతో తాళం వేసి, అప్పుడు తుమ్మయ్యని పంపి, తను ఇవతల కాపలా ఉండి, అతడు వచ్చింతరవాత, వాళ్ళిద్దర్నీ మళ్ళీ మేడెక్కించాడు. అంతా పడుకున్నారుగాని, నారయ్యకి కునుకు లేదు. రాత్రి ౧౨ గంటలకి సోమయ్యకి ఓటెల్లిగ్రాం ఉందంటూ ఒకభంట్రోతు

వచ్చి తలుపు కొట్టాడు. కాని నారయ్య, సంగతి ఊహించుగుని తలుపు తియ్యకుండానే,'సోమయ్య ఇక్కడలేడు' అని కేకేశాడు. 'పోనీ మీరు పుచ్చుగోండి' అని భంగ్రోతు కేకేశాడు. 'నేను నిద్దరోతున్నాను ప్రస్తుతం' అని నారయ్యఅనేసి ఊరుకున్నాడు. నారయ్యపార్టీవారంతాకూడా రామాయణాలు నెత్తిమీద పెట్టుకుని, ఒకరికి ఒకరుద్రోహం చెయ్యకూడదనీన్నీ, కలిసి ఉండాలనీన్నీ ప్రమాణాలు చేసుకున్నారు. రామాయణాలు పెట్టుగున్న కారణం ఏమిటంటే, వారు పురాణాలు ఎంత పాటిస్తారో ప్రమాణాలుకూడా అంతే పాటించాలనే ఊహ ఉందని చెప్పడానికి! తెల్లారింది. వారు కాఫ్యాదులు అక్కడే పుచ్చుగుని, భోజనం అక్కడే చేశారు. మధ్యాహ్నం, ౧౨ గంటలకి కచేరీకి వీళ్లు వెళ్లాలి -- ఒక మారుమూలదారంట. ౨మైళ్లు వెళ్లాలి. పదకొండుగంటలకే రెండుకార్లు తెచ్చారు-- నాలుగుపక్కలా గాలిచొరకుండా గంతలుకట్టి. కాని ఈలోపల తెలిసిన సంగతిబట్టి బయల్దేరడానికి జంకారు. ఏమిటానంగతీ? మధ్య దారిలో భీమయ్యపార్టీజనం కాసి, నారయ్యకార్లనీ కార్లల్లో జనాన్ని మెత్తగా గుండెకింద కొట్టేస్తారనిన్నీ, అధికారుల్లో బంధువు లుండడంవల్ల వాళ్లు నిర్భయంగాఉన్నారనిన్నీ! మచ్చుచూద్దాం అని చెప్పి, నారయ్యస్నేహితుడు ఒకాయన బయల్దేరి ముందు కార్లో వెళ్లాడు. వెళ్లేసరికి, భీమయ్యజనం కర్రా కంపా పుచ్చుగుని ఈకారుమీద పడ్డారు-మెంబర్లకారేమో అనుకుని. డ్రైవరు తెలివిగలవాడవడంచేత కాయకించిత్ డామే

జీతో దాటించి. ఇన్నాళ్ళకి ఇంకో స్నేహితుడూ అల్లానే కారు మీద వస్తూంటే అతణ్ణి బడితబాజా చేస్తూ, "ఈదాన్ని కారెల్లా వెడుతుందో చూస్తాంగా!" అన్నారట. అంటే అతడు వెనక్కి మళ్ళిపోయి, ఒక గట్టి ఉద్యోగస్తుణ్ణి ఒక కారులో కూచో పెట్టి ఆదాన్ని పంపించాడు. భీమయ్యాజనం ఆ కార్ని ఉతికారు. అతను కారు దిగి, ఉద్యోగపుకర్రలూ పనిముట్లూ తిప్పేసరికి, భీమయ్యాజనం చెల్లాచెదరై పోయారు. అప్పుడు ఆ ఉద్యోగి వెనక్కి వెళ్ళి, దగ్గిరుండి, నారయ్యా మెంబర్ల కార్లు బయలుదేరదీయించాడు. పాపం, మెంబర్లంతా అందులో కూచున్నారు, ఘోషాస్త్రీలలాగ, చిన్న చిన్న సందులు చేసుకుని ప్రపంచంలో జనాన్ని చూస్తూనూ! హైస్కూలు ముందే కార్లు కచేరిలో ఆగాయి—జంతువులుండే సర్కస్ బళ్ళు మైదానంమీద ఆగేటట్లుగా! నారయ్యా తన జనాన్ని దిక్కులు చూడనియ్యకుండా (చూడనిస్తే, ఏ గుంపు రేనా అవతలపార్టీని ఎక్కడ మోహించి ఏక్షణంలో లేచిపోతాడో అని) లోపలికి నడిపించుకు వెళ్ళి, కూచోమని, వోట్లు వెయిపించాడు. సోమయ్యమాత్రం నారయ్యా నెగ్గడం సంగతి రూఢికదా అనే సంతోషం పట్టజాలక, "నా వోటు నారయ్యాదే!" అని పేరుచెప్పి కేకేశాడు. దాంతోటి అక్షరాస్యుడవడంవల్ల అతని ఓటు కందిపప్పు కాటాయి నట్టయి మూలబడిపోయింది. ఆయినా సర్కే ఒక్క ఓటు

ఎక్కువతో, నారయ్య అధ్యక్షపదవి లాగేశాడు. భీమయ్య ఆత్మహత్య చేసుకుందాం అని సంకల్పించుకోకపూర్వమే అతని జాతకం బాగుండచ్చునని ఎవరో జ్యోతిషం చెప్పగా ఆగిపోయాడు.

సోమయ్య ఓటు నవుంసకం కావడంచేత, అతను నారయ్యకి చేసిన సాయం లేకపోవడంచేత అతనికి ఉపాధ్యక్షపదవి దొరకలేదు. అతనికి మొహం జేవురించింది. బుట్టలో పడిపోయాడు గాని నారయ్యపార్టీ అంటే అతనికి ఇష్టం లేదు, అసలు వైరం కుడాను. ఇంతలో మరోటి జరిగింది ఈ సంఘంతరపున ఉన్న ఒకబళ్ళో ఒక మేష్టరీ ఖాళీ వచ్చింది. ధాన్యం చవకైం తరవాత మేష్టరీ ప్రియమైంది. సోమయ్య మేనమామ కొడుకొకడు పరీక్షలై, ట్రైనింగై, కడంవి అన్నీకుడా అయి, మేష్టరీపోస్టు నిరీక్షిస్తున్నాడు—లకుముకి పిట్ట చేపకోసంలాగ! అతగానికి ఆ కాస్త పోస్టూ పారెయ్యవలిసిందని సోమయ్య నారయ్యని లోపాయికారీగా కోరాడు. శాస్త్రం చెప్పినట్టయింది. నారయ్యకీ మేనమామలున్నారు. వాళ్ళకి అమాంబాపతూ ఆరుగురు కొడుకులున్నారు, మేష్టరీ చెయ్యడానికి తలపాగా చుట్టుకుని సిద్ధంగా కూచున్నవాళ్లు! వాళ్ళలో ఎవరికి, ఆపోస్టు ఇస్తే, కడంవాళ్ళకి ఏం కోపాలొస్తాయో అని ఎటూ పాలుపోకుండా ఇదవుతున్నానని నారయ్య సోమయ్యతో చెప్పుకున్నాడు. సోమయ్య, "సరేలే, కాస్కో" అని నార

య్యాతో అని, అతణ్ణి విసర్జించి, ఆటట్లోనే వెళ్లి భీమయ్య పార్టీలో జేరి, అతని కార్లో షికారు వెళ్ళాడు. నిప్పులు గక్కుతూన్న భీమయ్యకళ్ళకి కాస్త చల్లగాలి సోకింది. ఇక వ్యవహారం తిరగదోడడానికి అతను ఎత్తులు పన్నాడు. ఆ సాయంత్రమే నారయ్యపక్షంలో మరొకడైన తుమ్మయ్య పనుండి కల్లుదుకాణానికి వెళుతున్నాడు. ఈసంగతి భీమయ్యకి తెలిసి అతడు తన జట్టుతో వెళ్ళి, కాపు ఆవకుండానే అతణ్ణి కారులోకి ఈడ్చుగుని, చక్కాపోయాడు. అప్పట్లో అతని ఆనందం, శోభ, ఆపేక్షామాత్రం పోల్చాలంటే, సాక్షాత్తూ ఆ రుక్మిణీదేవిని రథంమీద వస్తూనే తీసుగెళ్ళిన శ్రీకృష్ణుడు జ్ఞాపకంవస్తాడు. ఆఫలంగా తుమ్మయ్యకి పెద్ద బోయిలరులాంటి పీపాకొనడం అయింది. దుకాణం దగ్గిర్నించి తనయింటికి ఒకపైపు పెట్టించవలిసిందని అతడు వరం కోరుకున్నాడు. సరేనని అతణ్ణి గ్రామాంతరం లాక్కుపోయి భీమయ్య బంధువులింట, అతణ్ణి అజ్ఞాతవాసంలో ఉంచేశారు. ఇక్కడికి నారయ్యపక్షంలోంచి ఇద్దరు పరపక్షం అయిపోయారు. నారయ్య పార్టీలోనే మరోసభ్యుడికి ఋణాలవల్ల దివాలా స్థితిలాంటిది వచ్చి మతి పోయేటంతపని జరిగింది. దివాలా తీసినా పిచ్చెత్తినా సభ్యత్వం పోతుంది. సభ్యులు కావడానికి ఎవరేనా బతికగలిగి మతిగలిగి ఉండద్దూ మరి! ఆసమయంలో, భీమయ్య వెళ్ళి, ఆ మెంబరుయొక్క ఋణదాతలచేత

ఆమెంబరికి ఉత్తరాలు రాయించాడు—ఏమనీ? "దక్షిణా కక్కు! లేదా, భీమయ్యపక్షమైనా చేరు" అని. దాంతోటి ఆమెంబరు భీమయ్యలో కలిశాడు. మరొక మెంబరుకి "నువ్వు భీమయ్య పార్టీలో చేరకపోతే నీకూతుర్ని వొదిలిపెడుతున్నా" నని ఆతని అల్లుడు చేత ఉత్తరం కొట్టించారు. ఆమెంబరు "విడాకులచట్టం వచ్చి పడుతోంది; ఇక అల్లుడంటే నాకు భయమేమిటీ!" అనుకున్నాడు గావును, ఆ బెదిరింపులికి జడవలేదు. తరవాత ఆతణ్ణి తన్నుతాం అని ఆతనికి శుభలేఖ రాశారు. ఆతగాడు కొయ్యయి, ఎందునా బొంగక తటస్థుడై పోయాడు. అక్కడితోటి భీమయ్య బలం ౧౧, నారయ్యకి ౬ అయింది.

వెంటనే, భీమయ్య కత్తులూ కటార్లూ నూరి, అధ్యక్షుడైన నారయ్యమీద విశ్వాస రాహిత్య తీర్మానం పెట్టించి నెగ్గడానికి మీటింగు పెట్టించమని నారయ్యని కోరాడు. నారయ్య, మరో ఆకు ఎక్కువ చదివి ఉన్నవాడవడంచేత అందుకు ఒప్పుకుని ఆ వకోనాడు సంఘసమావేశం అన్నాడు. అధ్యక్షపదవిలో ఉండి నిరంకుశత్వం చెలాయించకుండా చెయ్యడానికి, విశ్వాస రాహిత్య తీర్మానం పుట్టింది. అక్కణ్ణించి, ఎవరు అధ్యక్షుడైనా, తక్కిన వాళ్ళకి ఆతనిమీద విశ్వాసం లేకపోవడం మామూలైంది. పరవిశ్వాసం మాటలా? ఆత్మవిశ్వాసం మాత్రం ఎంత కష్టం! ముందు ఆత్మ ఉండాలి, తరవాత విశ్వాసం ఉండాలి. ఆ మీటింగులోకి

భీమయ్య సపరివారసమేతంగా వెళ్ళి కూచున్నాడు. విశ్వాస రాహిత్య తీర్మానానికి అనుకూలంగా ౧౧ గురు, ప్రతికూలంగా ౬ గురు అయారు. నారయ్యకి అధ్యక్షపదవి ఊడిపోడానికి ఆ తేడా చాలదుగాని తాత్కాలికంగా అతనికే అపజయం. ఆ సంగతి సమావేశ చర్యాసంగ్రహ పుస్తకంలో రాయవలసిందని నారయ్యగార్ని కోరారు. అతడు 'అనుకూలురు ౧౧-గురు ప్రతికూలురు ౬-గురు, సంగతి పై వారికి తెలుపబడును' అనే రాశాడుగాని, 'సదరు తీర్మానం నెగ్గింది' అని మాత్రం అందులో రాయలేదు. భీమయ్యగారి పార్టీవారు, ఆ రాసింది పైకిచదివి వినిపించమన్నారు. నారయ్య అట్టాంటిది అవసరం లేదని చెబుతూ, నవ్వుతూ, చల్లగా, ఆ పుస్తకం దాచేసి, మెల్లిగా బైటికి దారితీశాడు. అతడు వెళ్ళి సోమయ్యని కలుసుకుని, "రామాయణం నెత్తిమీద పెట్టుగుని ప్రమాణంచేసి, తిరిగిపోవచ్చా!" అని అడిగించాడు. అందుకు సోమయ్య, "మీరంతా నా చేతులోది రామాయణం అనుకున్నారు గావును, పాపం! అది అంతేస్సైజులో కుట్టించిన తెల్లకాగితాల బైండు బుక్కు! ఎక్కడో, తెలియకుండా మాట్లాడుతారేం!" అన్నాడు. నారయ్య తనపార్టీసంఖ్య గురించి మరి మూడకమరోవుంత తొక్కాడు. భీమయ్య ఆపుంతా కాశాడు. పదవిలాక్కోవాలని ఒకరూ, ఉంచుగోవాలని ఒకరూ రాక్షస చాణక్యుల్లాగ ఎత్తుపై ఎత్తులు వేస్తూనే ఉంటారు. పాలకసంఘం పాలించవలసిన మేరలో ఉన్న జనంసంగతి ఎవరికీ అక్కర్లేదు.

జనం పంపినమీాదట పాలకసంఘంలోకి వెళ్ళి, వెంటనే ఆ జనాన్ని మరిచిపోడమే ఎన్నికల్లో మజా; ఒకవేళ జ్ఞాపకం ఉంచుకున్నా, ఆ జనుల్లో మొదటి జనుడు తనేగదా అనుకోడం మరీమజా ! !

సంగతులు

(1) ఒక కుర్రాడు నకలగడ్డీకరించి బస్తీలో బంధువులింటో ఉండి ఇంగ్లీషులు చెప్పుకున్నాడు. పనిపుట్టక పబ్లికు సర్వీసు పరీక్షకి వెళ్ళాడు. ఆ పరీక్షలో ప్రశ్నలు బి. యే., యం. యే., జడ్. యే., వాళ్ళుకుడా పల్టీకొట్టేటట్టున్నా, ఎవరేనానరే ప్యానయ్యేటట్టున్నా, కావలసిన వాళ్ళని పైకిలాగడానికి వీలుగానున్నా ఉంటాయి. ఆకుర్రాడు అందులో తేలాడు కాని పనిదొరకలేదు. అయినా ఆ బంధువులింటోనే ఉంటూ ఊళ్ళో కచ్చేరీలలోకివెళ్ళి "వాలంట్రీ" చేసి వస్తూండేవాడు. ఎక్కడపడితే అక్కడ ఆ అబ్బాయి తనసంగతి చెప్పుకోడంలో —ఆ బంధువులు చాలా మంచివారనీ, డబ్బున్నవారనీ, తనకి భోజనం మస్తుగా పెడతారననీన్నీ అని వాళ్ళని మెచ్చుకుంటూండేవాడు. ఒకనాడు ఇంకంటాక్సు కచేరీలోకివెళ్ళి ఇల్లా చెప్పాడు. తక్షణం ఆ బంధువుకి 150 రూపాయలు ఇంకం టాక్సు అంటుగుంది. మండేసుగొచ్చి ఆయన ఆ కుర్రాణ్ణి ఇంటోంచి గెంటేశాడు.

(2) అచ్చువెయ్యడానికి వీలుగా ఉండే తెల్లకాగితం పరాయి దేశాల్నించి వస్తుంది. ఆ కాగితంమీద పన్ను హెచ్చింది. ఇటువంటప్పుడు స్వదేశీ పేపరు మిల్లులు ఆడితే నయమే. మన పేపరు మిల్లుకి ఇంకా ఆటాలేదు పాటాలేదు పాపం! కాని, మొన్న పుష్కర ప్రదర్శనాల్లో కించిత్తు డబ్బు ఆర్జించింది. ఆ డబ్బు పేపరువల్లనే చేసిరంటే జనం ఇంకా సంతోషించి ఉందురు.

(3) భూములమీద పన్నులు పైకిపోయి, ధాన్యపుధర్లు కిందికి పోవడం గురించి మాట్లాడుతూ ఒక తెలుగు లెక్కల మేష్టరు, "దీన్నే, విలోమ నిష్పత్తి అంటారు" అన్నారు. వారి స్నేహితుడు ఒకాయన, "ధాన్యప్రసంగంలో పత్తి లేక పోవడమునూ, పైగా లోమం కూడా ఏమిటయ్యా!" అని శోషించాడు. అప్పుడాయన, "అనగా ఇన్‌వర్స్ రేషియో అండీ" అని విడమరిచి స్నేహితుడుతో చెప్పాడు. అప్పుడు ఆ స్నేహితుడు, "అదా! అట్లాయితే, పాఠాలన్నీకూడా తెలిసేటట్టు ఇంగ్లీషులోనే చెబితే నయం" అన్నాడు.

(4) ప్రపంచంఅంతా చదువుకోని వాళ్ళనిరుద్యోగసమస్యతో తంటాలుపడుతూంటే, మనదేశం ఇంగ్లీషు చదివినవాళ్ళ నిరుద్యోగంతో మూలుగుతోంది. చీనాలో కాలేజీలు వగైరాలు ముప్పైఏళ్ళదాకా మూసేశారట. మనదేశంలో ఎందుకు మూసెయ్యరో ఇంకా! మేష్టరు పండితుల్ని ఏంచెయ్యాలో తెలియకగావును! ఇంగ్లీషు చదివిన నిరుద్యోగుల్ని పల్లెటూళ్ళమీద వద

మని అంతా నలపాయిస్తూంటే ఆత్మగౌరవం పోతుందని చాలా మంది ఆ పని చెయ్యలేకుండా ఉన్నారు. ఈ మధ్య అలాంటివారు ఓ పదిమంది కలిసి ఓ సంఘం ఏర్పరిచారు. వాళ్లు సంచారం బయల్దేరి కొందరు కొందర్ని చూడ్డం పెట్టుకున్నారు. ఎవర్ని అంటే, ఎలక్షన్ పోటీల్లో ఓడిపోయినవాళ్ళనీ, తప్పుమీంచి దిగిపోయిన అధ్యక్షుల్నీ, వగైరాలనీ. ఎంచేతంటే వాళ్ళని ప్రస్తుతస్థితిలో చూసేవాళ్ళూ ఆశ్రయించేవాళ్ళూ ఎవళ్ళూ ఉండకపోడంవల్ల, గుడ్డిలేకుండా చూస్తారనిన్నీ చెవుడులేకుండా వింటారనిన్నీ, సావకాశంగా మాట్లాడతారనిన్నీ. ఈ రీతిగా ఆ పదిమంది నిరుద్యోగులకి అన్నం వెళ్ళిపోతోందని పనికిడి —వెళ్ళిపోడం అంటే పొట్టగడిచిపోడం అన్నమాట. మరేం కాదు.

(5) యల్. టి. అనే మేష్టరీ పరీక్ష పేరుపోయి, బి. యి.డి. అని రావడానికి కారణం! బి. యి. డి. అనగా ఇంగ్లీషులో, పడుకునే పక్క, గదా, బియిడీలు ఉద్యోగాలులేక మంచం పట్టాలనే ముందుచూపుతో పైవారు పాతపేరు మార్చి ఈ నామకరణం చేశారా అని ఒక అక్షరజ్ఞాని వాదిస్తున్నాడు.

(6) ఎవరిమనస్సునుబట్టి వారు ప్రపంచానికి అర్థం చెబుతారు. కొందరు పాలక సంఘాధ్యక్షులకి మేష్టర్లని బదలాయించడం తప్ప మరోక సంగతి ఎంతమాత్రం తెలియదని ఒక మేష్టరు వాదించాడు. అది కేవలం పొరపాటనిన్నీ, కొందరు అధ్యక్షులకి మరోక సంగతికూడా తెలుసుననిన్నీ, అదేమిటంటే,

ఆడమేష్టర్లు స్వయంగా బయల్దేరి వెళ్ళి తమదర్శనం చెయ్య నందుకు వారిమీద ఆగ్రహం దాల్చడం అనిన్నీ, ఒక ఆడ మేష్టరు వాదించింది.

(7) వసుదేవుడు కృష్ణుడిమీది ప్రేమకొద్దీ, ఒక శిల్పిని రప్పించి, కృష్ణవిగ్రహం చేయించి పూజచేస్తూ ఉండేవాడుట. ద్వాపరయుగాంతంలో ఆ విగ్రహాన్ని జాగ్రత్తగా భూమిమీదికి దింపి బృహస్పతిగారూ వాయువుగారూ ఇండియాలో ప్రతిష్ఠించారట. బృహస్పతిని గురుడు అని అంటారు గనక ఆ ఊరు గురువాయూరు అయిందిట. ఇదిగాక, మరికొందరు మోస్తర్లుగా గురువాయూరు అర్థం ఉందిట. గురు—అనగా బృహస్పతులంత పండితులకిన్నీ, వాయు—అనగా గాలికబుర్లు చెప్పేవాళ్ళకిన్నీ వాదన్లు జరుగుతాయి అనిట! మరొక అర్థం ఏమిటంటే; గురు గొప్పదైనటువంటి, వాయు-కీళ్ళవాయువు—నొప్పిలో, ఇక్కడే ఉంటాం ముందుకినడవలేం—అని బాధపడుతూ కొందరు వాదిస్తారనట. నాగ్వాదనలో అంతార్థైతే, క్రియాసాధన మాత్రం వేరు.

(8) అభినవ హరిశ్చంద్రుడు సత్యవ్రతం దాల్చడం అవసరం అని గ్రహించి కొంత లోకజ్ఞానం సంపాదిస్తున్నాడు. అయినా, అతడు వనంలో ఉండడంవల్ల చెట్టుక్రింద ప్లీడర్లని ఋణసమస్య గురించి సలహా అడుగుతున్నాడు. అభినవ విశ్వామిత్రుడికి రాయవలసిందని వాళ్ళు చెప్పారు. ఇతడు సుమారుగా రిఫ్రెష్మెంటు రూములో దొరికాడు. అతడు హరిశ్చంద్రుణ్ణి తిట్టినా

అన్టిల్ ఫర్దర్ నోటీసు హరిశ్చంద్రుడికి మారటోరియం ఇచ్చేశాను. అభినవ చంద్రమతితో పడలేక హరిశ్చంద్రుడు సత్యవ్రతాన్ని ఉపసంహారం చేసుకుని, తాను మనిషైనట్టు ప్రపంచానికి దాఖలాయిస్తాడని అనుకుంటున్నారు.

(9) భక్తి, మనస్సుదైనా, కొందరు తమభక్తి సంగతి దేవుడికి తెలిసినా మానినా, తోటిమానవులకి తెలియదేమో అనే భయం చొప్పున, వాక్కాయకర్మలచేత మాత్రం ప్రకటిస్తారు. కొందరు ఉపకారరూపేణా మాత్రం ప్రకటిస్తారు. బాహ్యప్రకటన చేసే ఒకాయన కొయ్యబారి పోవడం, చుట్టుపక్క జనానికందరికీ ఎందుకో తెలియకుండా ఆనంద బాష్పాలు రావడం, అప్పుడు ఇంత హారతికర్పూరం వెలిగించిం తరవాత ఆయనకి స్మారకం రావడం జరుగుతోచ్చింది. ఒక దాసు నేను మట్టుకు ఈ మాత్రం కొయ్యవలేనా అనుకుని, మర్నాడు, జనంతో మాట్లాడుతూ మాట్లాడుతూ 11 గంటలవేళ విరుచుకుని పడిపోవడానికి సన్నాహంచేశాడు. కొందరు "అరెరే! దాసుగారు పడిపోతున్నారు, హారతికర్పూరం తెండి, తెండి!" అని కేకేశారు. అక్కడున్న ఒక గుమాస్తా, "ఇప్పుడు దుకాణాలుండవ్!" అన్నాడు. అది ఎక్కడ వినపడిందో దాసుగారికి వినపడి, ఆయన ఆ రాత్రికి కొయ్యవడం మానుకున్నాడు.

(10) ఒకచోట గారడీ జరిగింది. రెండువందల జనం పోగయ్యారు. గారడీవాడు చేస్తానన్న పన్లలో ఒక తమాషా ఏమిటంటే మనిషిని మాయంచెయ్యడం. సభవారు తమ ఇష్టం

వచ్చిన మనిషిని చూపిస్తే ఆ మనిషిని మాయంచేస్తానని గారడీవాడు చెప్పుగున్నాడు. అప్పుడు ఒక బల్లమీద ఒక్కగా కూచున్న ఒక ఆసామీని వెళ్ళి బుట్టలో ప్రవేశించండని సభ వారు పట్టుపట్టారు. అతడు ఒక్కక్షణం నసిగి మెట్టుకి ఒప్పుగుని బుట్టలో దూరాడు. గారడీవాడు అతణ్ణి మాయంచేసి ఒక అర గంటకి మళ్ళీ తెప్పించాడు. సభవారు గారడీవాణ్ణి మెచ్చుకుని బహూకరించారు. కాని, మాయమైన మనిషికి చిక్కొచ్చింది. అతడు బేడ్రెడన్సులో ఉండేపోలీసుట ! అతడు మాయమైఉన్న టైములో మరొక అధికారి అక్కడికివచ్చి సభ గమనించి అతడు డ్యూటీలో లేడని రాసుగుపోయాడు. తరవాత, సభవార్ని గారడీవాణ్ణి సాక్ష్యంవేసుగుని తనక్కడ ఉన్నట్టు మాయమైన మనిషి రుజువు చేసు గున్నా అతడు సభయొక్క కార్యక్రమంలో పాల్గొన్నాడని పై అధికారి మళ్ళీ రాసుగుని పోయాడు. అతణ్ణి ఆ పన్లోంచి తగ్గించి మరోభారీపని యిచ్చారు.

మాటవరస (4) 1934

భూకంపం

మొన్నటి భూకంపంయొక్క ఫలితాలు అందరూ వినిఉంటారు. ఔదార్యందాల్చి బిహారులో కష్టపడుతూన్న వారికి సహాయంచేసి ఉంటారు.

పరదేశ జ్యోతిష్కులు ఎవళ్ళూ దీన్ని గురించి ముందు చెప్పకపోయినా ఒక హిందూ జ్యోతిష్కుడు మాత్రం చెప్పాడు. ఉత్తర హిందూస్థానానికి నాశకరం అయి, దక్షిణహిందూస్థానానికి కొంచెం పైత్యకరంగా మాత్రం పరిణమించింది. ఇక్కడ ఎవరిముట్టుకువారు నూని పిండిపంటల అమితస్వీకరణంవల్ల హెచ్చైన పైత్యం మూలాన్ని కలిగిన శరీరకంపం అనుకుని కొన్నిచోట్ల దగా చేసిన తిలఘాతుకుల్ని దండించడానికి వెళ్లారట. ఒకచోట క్షౌరశాలలో ఒకాయన క్రాపుచేయించుకునే వేళ చెవి కత్తిరించుకుపోయి, ముక్క ఊడి అవతల పడగా తనూ మంగలీ నువ్వాకదిలావంటే నువ్వాకదిలావ్ అని అతనిజుట్టు ఇతనూ ఇతనికి మిగిలినజుట్టు అతనూ పట్టుకుని వీధులోకి రాగా భూకంపం సంగతి వారికి బోధపరిచి, వార్ని విడిపించడంలో, ఒక సనాతనుడు "పొద్దున్నే క్షౌరం చేయించు

గోవాలని ఎందుకన్నారుమరీ!" అన్నాడట ఒకాయన కొంచెం భారీమనిషి, అనగా టన్నులో ఒకదశ ఆయనకు పట్టింది. ఆయన వచ్చి, "నేను కూడా మా అరుగు మీంచి దొర్లానండీ!" అన్నాట్ట అప్పుడు ఆయనకి భూభారం ఆరు మహాక్షితుల టన్నులనిన్నీ (మహాక్షితి—అంటే 1 తరవాత 21 సున్నాలు మాత్రం రాయాలి)—అల్లాంటి భూమింతో తిన్న పోల్చుగోడం ఆక్టే పీల్చుండదనిన్నీ నచ్చ చెప్పారట. భూకంప కారణాలుగా శాస్త్రజ్ఞులు చెప్పినవి ఉన్నాయిగాని, అవికూడా ఊహలే, అనుమానాలే. భూ భాగం ఎక్కడేనా అండజారినట్టు జారినా, కొత్తపర్వతాలు చీలి ఏర్పడినా, అగ్నిపర్వతం తయారీలో ఉన్నా, గాలి ఒత్తుడు పడిపోయి శీతకాలం అయినప్పుడు ఇవి వస్తా యన్నారు. ఆ శీతానికి భూమికి కూడా వణుకుపుడుతుందనీ, లోపలఉండే బొగ్గుగనులు అంటుగుంటాయనీ ఒకాయన అన్నాడు. అది బీహారు, అస్సాములోనే రావడం ఏమిటా అంటే ఇండియాయొక్క నిర్మాణప్రకారం అస్సామే ఇండియా మొత్తానికి కేంద్రమంటారు, అమెరికాకి చిల్లీ లాగ. ఆ దేశపు ప్రజల సంఘాగ్రహాచారమని పామరులు అనుకుంటారు. 1897 లో దారుణ భూకంపానికి అస్సామే దెబ్బతింటా. ఇతర కారణాలు మాత్రం కొన్ని చెప్పాలి తీరాలి. ఇండియాలో జరిగి ఉన్న పాపాలకని కొంద

రన్నారు. హరిజనోద్ధరణ చెయ్యలేక పోవడంవల్లనని కొందరు, చెయ్యడానికి యత్నించడంవల్లనేనని కొందరు. పంచములు దేవాలయప్రవేశం చెయ్యడం నించి అక్కడవాళ్లందరికీ —అనగా దేవుళ్లకి, వాళ్ల పెళ్లాలకీ, పరిచారకులకీ వగైరాలకీ భయం వెయ్యడంవల్లనని కొందరు. ఇద్దరు శ్రోత్రియులు ఒకచోట దెబ్బలాడుకోడంలో "శారదా చట్ట మేమిటి, లేకపోతేనూ! భూకంపం రాదూ!" అన్నాడు ఒకడు. రెండో ఆయన, "అది నేను ఒప్పాగో వయ్యా! భూమి ఇప్పుడు ఊగిసలాడుతూ ఎందుకంటే, చట్టం అవుదామా వద్దా అని ఊగిసలాడుతూన్న విడాకుల చట్టంమీద కోపంకొద్దీనయ్యా! మహాప్రభో!" అన్నాడు. ఒక కాలేజీవిద్యార్థి నడిగితే "కాలేజీల్లో ఇంతేసిమంది కుర్రాళ్లని పరీక్షకి పంపకుండా ఆపేసెయ్యడం ఏమిటండీ, లేకపోతేనూ! ఏమిటి దాని అర్థం—వాడ్డజిటేషన్? ఇటు వంటప్పుడు "ఎర్తుక్వేక్" అన్నమాటేమిటి, "హెవెన్ క్వేక్" కూడా వస్తే రావచ్చు!" అని కోపపడ్డాడు. ఒక బియ్యే నడిగితే, "డబ్బెట్టి చదివి నిరుద్యోగశాఖలో చేరి ఉన్నవాళ్ల జీవితభారం వహించడానికి భూమి తహ తహ లాడుతోంది." అన్నాడు. తనతోనే లోకం— అధమం భూలోకం!

పేపరుమిల్సు

ఆంధ్రుల యొక్క ధనం, ఆంధ్రుల యొక్క కలిసికట్టు తనం. ఆంధ్రుల యొక్క కార్యనిర్వాహకత్వం, ఆంధ్రుల యొక్క ఓర్పు, ఆంధ్రుల యొక్క పరవిశ్వాసం— ఇవీ యింకా బోలెడు వీటికి సంబంధించిన లక్షణాలకీ శాశ్వతమైన ఉదాహరణగా పేపర్‌మిల్సు వెలిసింది. దాని సంగతి ఏమైనా చాలామంది అడగనే అడగరు. అదీ ఆంధ్రత్వమే! ఇంగ్లండులో తయారవుతూన్న తెల్లకాగితం కంటె (తెల్ల కాగితానికి ఇంగ్లీషుభాషలో వైట్ పేపరు అంటారు) మిక్కిలి తెల్లగా ఉండే కాగితం తయారు ఎట్లాచెయ్యాలా అన్నీ, అది ప్రజ అంగీకరించి స్వీకరించేటట్టు చెయ్యడానికి మార్గాలు ఏవా అన్నీ ఆలోచన జరుగుతూండడంవల్ల ప్రస్తుతం ఆగిపోయిందని ఒకరు అన్నారు. కాని, నడపలేకపోయి దాన్ని అట్లానే ఉంచిన వారికన్నీ నచ్చి నడుపుతాం అని పూనుకున్న అభయహస్తం ఇస్తూండే వారికన్నీ జరిగిన ఒడంబడికలో పరమాణుకాలం ఇష్టం లేదు అన్నీ అందులో కొంత గ్రహించి యిక కొంతే మిగిలి ఉన్నాయన్నీ, వ్యవహారం గురించిన కాగితాలు కట్టుదిట్టంగానే ఉన్నాయన్నీ, కాగితాల మీదనే దాని వ్యవహారం ఉండగా క దాన్ని పేపరుమిల్సు అనడంలో ఏమీ తప్పులేదనిన్నీ. ఒకరు సమర్థించారు.

విమానం మీద పన్ను

రైలుపడ్డ కొత్తల్లో, పట్టాలు ఏ ఊరిమీదుగా పడ్డాయో, ఆ ఊరివాళ్ళకి కొంచెం గర్వాంగా ఉండేది. స్టేషను పడిందనుకోండి మహా, ఓ, మరీ ఇదిగా ఉండేది. ఆ చుట్టుపక్క పల్లెటూళ్ళ వాళ్ళకి కొద్దిగా చిన్నతనంగా ఉండేది. కాని, విమానం ధర్మమా అని దాని పడక్క పట్టాలు లేవు. అది పల్లెటూళ్ళమీంచి కూడాపోతూండడం వల్ల, వాళ్ళకి కూడా కొంత పదవి హెచ్చింది. టపావిమానాలు తరుచైన తరవాత చాలా కుగ్రామాలకి మంచి పేరొచ్చింది. కాని, మునిసిపాలిటీలకి కొంచెం ఆలోచనగా ఉంది. విమానం ఊరుమీంచి వెళ్లేటప్పుడు, అది మునిసిపల్ హద్దుల్లో వెళ్ళినట్టే అనీన్నీ, అది దారుణమైన నాదం చెయ్యడంవల్ల, బస్తీప్రజ కంపరికి పని చెరుపనీన్నీ, 'పైన పడితే మిమ్మల్ని ఏంజేశాం!' అని విమాన యజమానులు అనకూడదనీన్నీ, పైకి గాలి యెంతవరకు వ్యాపించి ఉంటుందో అంతమేరలోనూ ఉండే గాలీ — దాని తాలూకు వాననాదిద్రవ్యాలూకుడా కేవలంగా మునిసిపల్ సొత్తే అనీన్నీ, అందుచేత హద్దులలోంచి వెళ్లే విమానాలమీద, వబురు ఒక్కంటికి ఇంతా అని పన్ను ఉంటుందనీన్నీ, ఒక వేళ గడుసుదనంగా ఎవరేనా హద్దులుదాటించి వెళ్ళే మొదల వాళ్ళకి ధ్వనిగురించిన పన్ను ఉంటుందనీన్నీ, ఒక వేళ ధ్వనిలేని విమానాలు కొద్దిరోజుల్లో వచ్చినా రూపం

కనపడడం చేత పన్ను ఆగిపోయి తీరతాయి గనక యావం గురించిన పన్ను ఉంటుందనీ, ఒక మునిసిపాలిటీవారు విమాన యజమాన్లకి రాయవలసిందిగా తీర్మానించు కున్నారు. పైకి. చూడడంవల్ల జనానికి మెడనొప్పులకి తాము ఎంతమాత్రం బాధ్యులం కాం అని కూడా వారు ప్రచురించారు. ఒకవేళ విమానంవారు, అందరికంటే పై వారు గనక, ఈ చర్య సక్రమం అని ఒప్పుకోక ఉదాసించి పారిపోతే, మరి గత్యంతరం లేదనీ, అందుకు నేలమీద వాళ్ళే తగు సంజాయిషీ రాతపూర్వకంగా ఇవ్వవలసి ఉంటుందనీ, సరదాగా జనంవచ్చి చూస్తారు గనక వారి దగ్గిర ప్రేక్షణసుంకం తప్పకుండా వసూలుచేస్తారనీ, పతన్విషయంలో తగు ఏర్పాట్లుచేసి వసూళ్ళలో అక్రమాలు జరక్కుండా చూడడానికి ప్రేక్షకుడు ఒక్కంటికి ఇద్దరేసి గుమాస్తాల్ని—ఒకర్ని ఒకరుమింగేవాళ్ళని—నియమిస్తారనీ, వచ్చిన గబ్బెట్టి దుమ్ము రేగని రోడ్లు వేయిస్తారనీ తెలుస్తోంది. ఒకవేళ పైన పోయేవారు ఏ ఉడుకుమోత్తనం చేతో ఊరిమీద బాంబులుగాని విషవాయువులు గాని వదిలివెళ్ళిన పక్షంలో బస్తీజనం చూడడానికి రాకూడదనీ వస్తే నాసికా రక్షలతో రావాలనీ, తమ ఆజ్ఞకు విరుద్ధంగా ఉత్త ముక్కుల్తో విహరించి విషవాయువులు పీల్చి గతించినవాళ్ళ దగ్గిరనిలబడ్డపాట్న మరణపు పన్ను వసూలు చెయ్యవలసిన అవసరం రావచ్చు ననీ కూడా వారు చాటించారు.

[మాటకరస (5)—1937
ఆర్ట్సు కాలేజీలో
28 — 2 — 1937 తారీఖున
పూర్వ విద్యార్థి సంఘ వార్షికోత్సవ సందర్భములో
శ్రీ వల్లూరి సూర్యనా
రాయణ రావు గారి
అధ్యక్షత క్రింద జరి
గిన సభలో చదివినది.]

బస్తీ — దు[illegible]

బస్తీరోడ్డుకేసి చూస్తే జీవితం అంటే పెద్ద పోటీ పందెం అనిపిస్తుంది. ఈ పందెంలో ఎవడి బాధ వాడిది అని తెలుస్తుంది. సకల మానవసమత్వం తెలిసి నమ్మినప్పటికీ, ప్రతివాడూ మరొకణ్ణి దిగదొక్కి ముందుకి తను పెందరాళే వెళ్ళాలని చేసే ప్రయత్నం ప్రత్యక్షం అవుతుంది. పెందరాళే వెళ్ళాలంటే వేగం ఎక్కువుండాలి. ధనవ్యయం చేస్తేగాని వేగం సిద్ధించదు. అందుచేత ధనవంతుడు బయల్దేరి, అనవసరంగా, తాత్కాలికంగా తనంతట తను తనకి ఆరోపించుకున్న అధికారాన్ని ప్రపంచంమీద చలాయిస్తాడు. ఆ చలాయింపుకూడా మనం చూడచ్చు. మనిషిని తప్పుగోమని బళ్ళవాళ్ళు. అందులో రెండెడ్ల బండివాణ్ణి ఒంటెద్దు బండివాడు, వీళ్ళిద్దర్నీ జట్కామనిషి, వీళ్ళ,

ముగ్గుర్ని రెండుగుఱ్ఱాల కోచివాళ్లు, వీళ్లనలుగుర్ని సైకిల్ వాళ్లు. పాపం, రెండెడ్లబండివాడు మనుష్యుల్ని తప్ప మరెవర్నీ తప్పుకోమని తిట్టడానికి వెనుకున్నాడు. కాని, ఒకచోట ఒక రెండెడ్లబండివాడు ముందున్న ఒకబండిని తప్పుకోమంటున్నాడు. తీరా ఏమిటా అని చూస్తే, ఆ ముందున్నది పోలీసుబండీ! సరే, ఇదో ఖర్మం, ఏది సరి తప్పుకో మని తిట్టడానికి ఏ కారణం లేదనుకున్నాను. కాని, మనా సంవత్సరంలో ఒక పోలీసుబండివాడు ముందున్న బండీ వాణ్ణి 'తప్పించు, కళ్లా పొగ్రా?' అని గట్టిగా విసు తున్నాడు. ఏంచేస్తాం అని మానేసరికి — ఆ ముందుబండికి కట్టింది ఒక యెద్దూ ఒక దున్నపోతూ! పెత్తనం ఇచ్చే డూ తెలిసేలా ఉండాలి గాని, పెత్తనం ఇచ్చి నెత్తియెక్కించు కునేసరికి, 'నేను కూడా తలంతా కొంచెకెమ్ము . గలదు. వీళ్లందరికీ పైవాడు సైకిలిస్టు. ఇతను నోరు విప్పకుండానే గంట గిలగిలలాడించి అథార్టీచేస్తాడు. వీళ్లందరికీ పైవాడు మోటారుసైకిల్ గాడు. అతను కేవలం జనం వగైరాల్ని హారెత్తగొట్టి దబదబలాడించి దారి పుచ్చుకుంటాడు. అతని ధోరణిలో కొంత బలం ఉందని నానశాస్త్రజ్ఞులు చెప్ప లేకపోతే అడపాదడపా, పాదచారుల ప్రాణానికి అది ప్రళయంగా ఉంటుంది. దుమ్ము రేకొట్టడంలో అతడు ప్రథముడు. వెన్ను వీరికి పైనబాట. మహాబస్తీలో తప్ప ఇంకచోట్ల వీలయినంతమందికి నోటు మట్టిగొడితేగాని దానికి తోచదు.

ఒకవ్యక్తి తాలూకు స్వంతకారు వచ్చేసరికి వీరంతా దారి వదలాలి. డ్రైవరుయొక్క ఔన్నత్యం, చక్రత్వం గమనించడానికి ప్రస్తుతం సావకాశం చాల్దు. "బతకవురా! సావాలనుందా! నూకల్లేవురా! కళ్ళులేవురా! చెవుద్రా! బుద్ధిలేదురా! వెధవా!" అనే మార్దవంగాఉండే మందలింపల్లోనూ, అవాచ్యాలైన మరి యితర మాటల్లోనూ, ఎంత గొప్పవాడైన పాదచార్లైనా సరే సాధారణంగా ఉత్తపుణ్యానికి డ్రైవర్లు కొందరు సరదాగా, అలవాటు చొప్పున హెచ్చరిస్తారు. అందుచేత ఎంతహడావిడి అల్లరి చేసి, ఎంతదుమ్ము రేగకొడ్తే రోడ్డుమీద అంత గొప్ప వాడుకదా అని మనకి తెలుస్తుంది. ఒకస్వంత వ్యక్తిది కాకుండా, ఒక సంఘంతాలూకు కారైతే, ఆ డ్రైవరికి భూమిమీద ఎవ్వరూ అడ్డు ఉండకుండా తప్పుకోవలసిందే. కాని ఈశ్వరవేరు ఉండితీరుతుంది. రావణుడికి మైరావణుడుంటాడు. అల్లానే ఎంతకొమ్ముల్తిరిగిన కారుడ్రైవరుకీ కూడా అప్పీలుంది. గట్టిపదార్థాలు చెప్పమంటే ఓ కుర్రాడు 'ఇనుము' అని చెప్పాడట. ఇంకా గట్టిది 'ఉక్కు' అని చెప్పాడట. ఇంకా గట్టిపదార్థం ఏది అని అడిగినప్పుడు 'దున్నపోతు' అన్నాట్ట. మేష్టరు, 'అదేమిరా, దున్నపోతు ఉక్కుకంటే గట్టి?' అని కోపపడ్డాట్ట. అప్పుడు కుర్రాడు, 'అవునండి, ఉక్కుతో చేసిన కార్ని దున్నపోతు ఆపేస్తుందండి' అన్నాట్ట. అల్లాగ్గా, దున్నపోతుగారుగాని,

లేక వారి కాలూకు పట్టుమహిమచేకాని, ఎంత కారువారు ఎంత హోరుచేసినా లక్ష్యపెట్టక చెక్కు చెదరకుండా కార్ని ఖగాయింది ఆపేది, అవలీలగా పైకి బిజ వృచ్చుగుంటుంది. ఇక్కణ్ణించి మనం దుమ్ముఘట్టంలో ప్రవేశిస్తాం. అందుచేత, ప్రస్తుతం బస్తీరోడ్లమీద మనకి కనిపించే యితరదృశ్యాల్ని వొదిలేసెయ్యాలి. అవి ఏవి అనగా,

సైడుకాలవలు : సైడుకాలవల్లో ఉన్ననీళ్ళ వర్ణభేదాలు ఎక్కడా లేవు. అవి ఓ ప్రక్కగా ఏడవండ్రా అంటే అల్లా ఏడవక, స్థితి పాడుచేసుకుని, రోడ్డుకి అడ్డంగా పడుస్తాయి భయభక్తుల్లేకుండా ! వాటిలోనీరు : దానికి, రామరామ, బొత్తిగా సిగ్గులేదు. పాకనీరు ఎండమంటే ఎండదు, ఆయిలు ఒలికినా మండమంటే మండదు, పోనీ కంపులేకుండా ఉండమంటే ఉండదు. తననిగురించి అడ్డమైనవాడూ తలో మాటా అని తలో తిట్టూ తిడుతున్నారని అది లోపల్లో లోపల తెగి కుళ్లికుళ్లిపోతూంటుంది. 'నిజం దేవుడెరుగును, నీరు పల్లం ఎరుగును' అని శాస్త్రం. మనం నిజాన్నీ దేవుణ్ణీ కూడా ఎరగం గనక, నిజం దేవు డెరుగునని నమ్మితే నమ్మొచ్చు. కాని ఈ సైడుకాలవలకేసిచూస్తే 'నీరు పల్లం ఎరుగుండడం' సందేహించవలిసొస్తోంది. వాటిల్లో నీరు 'నీరు' అనే, శబ్దానికికూడా అప్రతిష్ఠ తెస్తోంది, ప్రతిష్ఠతో ఉంటున్నాననుకొని. దానికి పల్లం ఏవేవో తెలియకపోతే చస్తామా మరీ ! పొద్దున్న తూర్పుకి వెడుతూం

టుంది. మనం ఏదేనా పని చూసుకుని కాస్సేపట్లో చక్కా వచ్చి మళ్లీ చూసేసరికి పడమటగా పోవాలని తంటాలు పడుతూంటుంది, ఉక్కుమాలి తంటాలుపడడం ఇదీనూ! ఇవిగాక, పైపులు: ఎక్కడ స్నాన, పాన, ప్రక్షాళన, గ్రహణ, క్రీడ వగైరా ఉద్దేశాలతో అనేక జనం పోగవడం! ఒకొక్కప్పుడు కుంభమేళా: ఘటవాయిద్యాం: మాతృ భాషలో ఉపన్యాసపు పోటీలు: అక్కడే యుద్ధాలు–శస్త్రాస్త్ర ప్రయోగాలు. ఆ పైపుల ప్రక్క– బస్సు జంతువులు: అనేకదూరం, శ్రమపడి, తొందరగా తిరిగి రావడంవల్ల అనేకరకాల మాలిన్యం పొట్టనెట్టుకుని స్వగ్రామం వేం చేసిన అంచీబస్సులు. వాటిని పరిశుభ్రంగా పై చెప్పిన మాలిన్యం యావత్తూ ఇక్కడా అక్కడా పడిపోకుండా, మంచినీళ్ళు తీసుకునే పోటే కరిచి ఉందంటే, యథాశక్తిగా జనం ఆరగిస్తారు, ఎక్కడికక్కడికే ఆయింటి అని పైపు పక్కనే, పల్లెటూరిచెర్లో గేదెల్ని కడిగినట్టు, ఈ బస్సుల్ని కడిగడం. ఇంక రకరకాల కంపులూ; వాటికి ఆలవాట్లులూ: వగైరా వగైరా ఉన్నాయి. అవన్నీ వొదిలి దుమ్ము గురించి మాత్రం కొంచెం ముక్కుపట్టుకుందాం.

దుమ్ము హైరోడ్డుమీద ఎక్కువ ఎత్తుగా లేస్తుంది. అల్లా పైకి లేచిపోవడంలో దానికి దురుద్దేశం ఎంతమాత్రం లేదు. సరిగదా, దాని గోలంతా ఏమని అంటే, 'హైరోడ్డు' అనే వాట్లో 'హై' అనేది సార్థకం చెయ్యాలనే.

అందుకనే కోటిబళ్ళమీద కూర్చుని, అశ్వాల్నితోలేవాళ్లూ వాళ్లూకూడా 'హై' అనడం. పైగా ఆ దుమ్ముని [illegible] మన్నారు? అల్పులు ఎగిరిపడతారేమోనన్న, నీచస్థితిలో వాళ్ళని కదిపితే, ఇల్లూనే, కదిపిన వాడిమీదే కాకుండా దారిపోయే వాళ్ళ నెత్తిమీదకూడా బైఠాయిస్తారు అవి కూడా [illegible] [illegible] అని బాధపడ్తోంది. బస్తీదుమ్ము బాగా పెరిగి కొందరు పొడుం పీల్చడం మానేశారు. అందుకని నస్య పత్రికలు కొనేవాళ్ళు పొడుంగొట్లు ఎత్తేసి, దాంతో ఐ పి. పెట్టేశారు. కొందరు. పొడుం వేయగొట్టడానికి గాని, కొట్టు బాగా [illegible] ప్రకించిన వాళ్ళు, హైకోర్టు [illegible] [illegible], [illegible], [illegible] తాతగారి [illegible], [illegible] మూడేసి [illegible] దుమ్ము పీలుస్తూంటారు. [illegible], [illegible], జాతిమత వివక్షత లేకుండా, బస్తీదుమ్ము మూలాన్ని [illegible] నడిచిపోతూ, (ఉట్టిగోడలకే [illegible] పిల్లే [illegible], అంతమాత్రంచేత [illegible]) [illegible] ధర్మం [illegible], యోగసాధన విషయంలో ప్రథమప్రయ త్నాలు బలవత్తరం చేస్తున్నారు. ఈ దుమ్మువల్ల ఉఫ్ అంటే ఎగిరిపోయే జనంకూడా కొంచెం [illegible], భారీతనం సంపాదిస్తున్నారు. బస్తీదుమ్మువల్ల హైకోర్టు పక్కల గోడలకి మందం పెరిగిపోడాన్ని చూసి, గోడలకి కూడా పెరగడం ఉంటోంది గనక, చెట్లలాగ ఏదో ఒక

రకం జీవం పీటికికూడా ఉండితీరాలని ఏ ధురంధరుడో కని పెట్టకపోతాడా, అపూర్వవ్యాసాలు ప్రకటించి పట్టావుచ్చు కోకపోతాడా అని, కొన్ని పరిషత్తుల్లో తన్నిమిత్తం పట్టాలు చేయించి, మెరుగెట్టించి, 'రడీ' లో ఉంచారు. 'దుస్థితి' అంటే దుమ్మువల్ల కలిగేస్థితి అనే విగ్రహం చెయించాలని కొందరు అన్నారు. సృష్టి, స్థితి, లయాలు దుమ్ములోనే వని మనికి బస్తీదుమ్మువల్లే తెలిసొస్తుంది. దుమ్ముకేసి చూస్తే, అన్నిందాలా మానవుణ్ణి తను కనిపిస్తూంటే, మానవుడు కనికరంలేకుండా తనని ఉపయోగించినందుకు, మరి ఓర్చుకోడం దుర్భరమై భూమి మానవుణ్ణే దుమ్మెత్తి పోస్తూండా అనిపిస్తుంది. ఇప్పటిదాకా కొందరు జనం 'కళ్లి జోణ్ణి' పట్టుగుని 'ముక్కద్దా' లనీ, 'ముక్కుజో' డనీ కూడా వాడేస్తున్నారు. ఇక అల్లాంటివాళ్ళ ఆటలు సాగవు. బస్తీదుమ్ము ధర్మమా అని ముక్కురాష్ట్రానికి ప్రత్యేకపు జోడు ఏర్పాటుకావచ్చు. కాళ్ళకి రకరకాల జోళ్లు ఉన్నా యనీ (అంటే బంగారంవీ, వెండివీ, ఇనపవీ, కర్రవీ)– చేతులుకి జోళ్ళున్నాయనీ, కళ్ళకి జోళ్ళు సరే సరి అనీ,– చివరికి కర్మనిశ చెవలకి గుడా జోళ్ళుండడం ఏమిటి, మాకు లేకపోవడం ఏమిటి అని ముక్కు రంధ్రాలు చిరకాలం భగ వంతుణ్ణిగురించి వాయుభక్షణ మాత్రం చేస్తూ తపస్సు చేశాయిట. "క్రమేపీ చుట్టుప్రక్కలవాళ్ళందరికీ రాష్ట్రాలు ఏర్పడనీండి. ఆ పని జరిగిపోయిం తరవాత మిగిలిపోయింది

దానంతట అదే మన స్వంతరాష్ట్రంగా ఏర్పడుతుంది. ఇంకోర్ని అడగా అక్కర్లేదు. వాళ్ళు ఇవ్వా అక్కర్లేదు. మనం దానం పట్టా అక్కర్లేదు" అని ఆంధ్ర జనవేదాం తుల్లాగ ఊరుకోక అని తపస్సుచేసేసరికి, "మీకు జరిగిన అన్యాయాం కారుయుగం రానీండి తొలగిస్తాను" అని ఆయన అన్నాట్ట. కారుయుగం అంటే కాలేజి. అదే ఇంగ్లీషులో గాలేజి అని అంటున్నారు—అరవ సాంప్రదాయంలో 'క' కారాలు 'గ' కారాలుగా మారతాయి గనక. ఎంత గొప్పవాళ్ళైయితేం, పట్టపగలు ఆకాశమధ్యానికీ, కళ్లల్లో దుమ్ముచల్లగలవాళ్ళుంటారుగదా అని రోడ్డు మీదే తెలుస్తుంది. అటువంటప్పుడు, ఇక రాత్రివేళ అడిగారా కథ ! సాయంత్రం పడ్డతరవాత కార్లు, ఇంటిముహాం పట్టిన మొద్దులాగ మరీ జోరుగానడుస్తాయి. ఎందుకంటే, పగలైతే వినపడడం కోసం చెయ్యాలి. రాత్రికనబడితేచాలు. వెలుగు యొక్క వేగం శబ్దం వేగానికి లక్షరెట్లు, మళ్ళా మాట్లాడితే పదిలక్షలరెట్లు. అందుకని రాత్రివేళ కారు చాలా దూరంలో ఉండగానే ఆధూళిమండలంలో కారు దీపోదయం అయి మనకీ వచ్చే కారుకీ మధ్యనుండే జన జంతు శకటాదులు అన్నీ ధూళితెరమీద ఆడుతూన్న నవీనయుగపు తోలుబొమ్మల్లాగ, తెల్లకాగితంమీద సిరాబొమ్మల్లాగ మిక్కిలి శోభగా ఉంటాయి. అందరికీ ఏకరంగు ప్రసాదించడంవల్ల వర్ణభేదం నశించ దానికన్నీ, మధ్య భాగాలో ఉండే వీర్నీ

వాళ్ళకుడా ఏక కాలమందే అది తాకుతూఉండడంవల్ల అస్పృశ్యతా దోషం తొలగిపోడానికిన్నీ బస్తీదుమ్ము కిందామీదా తెలియకుండా పనిచేస్తోందని చెప్పచ్చు. బస్తీప్రాంతోద్యానంమీద, రాత్రివేళ, జట్కాలో వెళుతూ, మాన్నేహితుడొకాయన, — అతడు ప్రబంధకవిత్వం తప్ప మెచ్చడు — 'స్మర శిలీముఖ కుసుమ కేసర పరాగధూళి' — అనేది జ్ఞాపకం తెచ్చుకుని, అప్రస్తుతం అని తెలిసినా శ్రీనాథుణ్ణి పొగిడి, కుచ్చి ఆ పాటితో ఆగక, ఆ దుమ్ముమీద కవిత్వం యత్నించి, బస్తీశృంగార. స్వర్ణహార ప్రారంభోత్సవం సూచించడానికి బయల్దేరిన హస్తకాణ నీలాంపఫలితం అన్నాడు. కొన్ని చోట్ల వీధిదీపాలు తామే చీకటికి భయపడి కళ్ళు మూసుకున్నట్లు కనిపిస్తాయి. ఒక్కొక్కప్పుడు మూడు నాలుగు గజాల ఇటూ అటూ ఒకే క్షణంలోనే వెళ్ళడం గనక వెలిస్తే. వీధి దీపాలు ఎక్కడుంటాయో చెప్పుకోడానికి ఇతరసాధనాలు ఉండావాలి. ఏమైనా చెప్పడం గగనం. రాత్రిభాగంలో వెలుగు కిరణాలకి దుమ్మురేణి ఒక వైభవం తేవడంవల్ల, వెలుగులూ అద్దూ నీడలూ కనుపించి, గ్రహణాల కారణాలూ, శకాలూ, ముఖ్యం మానుకుని నేర్చుకోవచ్చు నని భూగోళధూళి శాస్త్రప్రియులు చెబుతున్నారు. ధూళిలేని పక్షానికి వర్షాలు నశించుతాయి గనక, ఇది మానవులకి అత్యంతోపయోగం అని కొందరిమతం.

పదిరూపాయల టిక్కట్టు

పొద్దూ పద్దూ లేకుండా తిరగడాన్ని గురించి చెప్పేటప్పుడు తెలుగువాళ్ళు, కాలుగాలిన పిల్లిలా తిరగడం, మారని డబ్బులా తిరగడం, తడిమన్ను పొడిమన్ను అయేట్టు తిరగడం, ఆసుకండిలా తిరగడం, అరువు సైకిల్ లాగ తిరగడం అని అంటూంటారు. రైలు కంపెనీవారి ధర్మమా అని ఇటీవల 'పదిరూపాయల టిక్కట్టువాడులాగ తిరగడం' అంటున్నారు. తిరగడానికి నిర్ణయించిన కాలం వెనక నెల ఉండేది. ఇటీవల అది చిక్కి సగం అయింది. ఆరోజుల్లో జనం కొత్తవార్ని కలుసుకోగానే, 'ఎప్పుడు రావడం?' అని హెచ్చరించి, 'నేను ఈమధ్య పదిరూపాయల' అని అవతల వారు అనగానే, ఇంకా ఏం దస్త్రం విప్పుతారో అని, 'అల్లాగా? నాకు పనుంది సెలవు' అని చెప్పేసి బలవంతపు సెలవు పుచ్చుకుని పోతూండడం జరిగింది. ఈరీతిగా తెలుగు భాషలో చరితార్థులైనవాళ్ళని అందర్నీ అభినందించవలసిందే. రైలువాళ్లు మంచిపని చేశారని కొందరన్నారు. తెలుగువాళ్ళ ప్రథమావేశం, వేలంవెర్రి, డబ్బుఖర్చు వేదాంతం ఎగసందోసి సొమ్ము చేసుకున్నారని కొందరన్నారు. "ఉన్న పన్లన్నీ దబ్బున చూసుకోవచ్చు, రండయ్యా!" అని రైలువాళ్ళు పిలుస్తూంటే రాం అని పట్టుపట్టడం భావ్యంకాదని, పన్లున్నవాళ్లూ, పన్లు ఉన్నాయి అనుకున్న

వాళ్ళూ పనిలేనివాళ్ళూ, ఏదోపని ఏర్పాటు కాకపోతుందా అనుకున్నవాళ్ళూ, 'ముందు టిక్కెట్టు కొనేసి ఓమూల్నించి పర్యటన ప్రారంభిస్తే ఏ ఊళ్ళోదిగినా అక్కడ ఏ ఎరుగున్న వాడో, వాడిలాంటివాడో దొరక్కపోతాడా, ఎక్కడో ఎల్లానో మకాం వెయ్యలేకపోతామా, కానీ! దేవు డున్నాడు!' అనుకున్నవాళ్ళూ, ఇంకా చాలామంది ఇతరులూ కూడా ఆ తరుణం ఉపయోగించుకున్నారు. టిక్కెట్టు పదిరూపాయలైనా, వందలకొద్దీ జనం చిన్న - పెద్ద - స్త్రీపస్లకి కూడా ఎగబడి, వేలకొలది టిక్కెట్లు కొనుక్కోగా, రైలువారి కొచ్చిన డబ్బు లక్షలమీదా, బయల్దేరి తిరిగినజనం సంక ల్పించుకున్న పన్లు కోట్లమీదా, ఈ జనమూ వీరియొక్క దర్శన సమావేశ, పరిచయ ఆతిథ్యభాగ్యం పొందగలిగిన ఇతరజనమూ పడిన కష్టాలు శతకోట్లమీదా ఉంటా యని మాన్నేహితుడు ఒకాయన మదింపువేశాడు. వీరిలో చాలామందికి నెరవేరిన పన్లు లెక్కకి అందవు. కొందరికి పన్లు ఒకట్లమీద అయినాయి. కొందరికి ఒకటేపని నెరవేరింది — ఇంటికి చేరుకోడం — చాలామంది పని అయిపోయింది — కాలం అయిపోయి ఇల్లుచేరేసరికి కొందరికి ౧౫ రోజులపాటు నిరుద్యోగ సమస్య తెగిపోయింది. అందరికీ నిష్పక్షపాతంగా 'దశ' మారి పోయింది. రైలువారు జనానికి, ఇటువంటివే నూతనదశలు త్వరత్వరగా ఇప్పిస్తారనిన్నీ, వందరూపాయల టిక్కెట్టుమీద సంవత్సరమున్నూ, వెయ్యిరూపాయల టిక్కెట్టుమీద యావజ్జీవి

తమున్నా తిరిగి పనులు చూసుకోవచ్చును అని అంటారనిన్నీ అప్పుడు బ్రతికున్న తెలుగు వాళ్ళంతాకూడా రైళ్ళెక్కి ఇటో అటో ఎటో తమకే తెలియని స్టేషన్లు వెతుకుతూంటారనిన్నీ అప్పుడు బస్తీల్లోదుమ్ముతగ్గి, కంపుపోయి, జనం అందరు గవక ఆరోగ్యం హెచ్చి, ఇళ్లు చౌకై ఇంకాబోలెడు సదుపాయాలు వాటంతట అవే సిద్ధిస్తాయనిన్నీ, ఎల్లానో అల్లా ఆఖైరులోనే కొత్త ఎన్నికలు పడేటట్టుచేసి కొన్ని కక్షులవారు ఒకటి మెజారిటీ తోటైనా నెగ్గాలని చూస్తున్నారనిన్నీ పామరులు అనుకుంటున్నారు. ఈరీతిగానే వెయ్యిరూపాయలకి ఓడమీద భూగోళ యాత్రా టిక్కెట్టిస్తున్నా, మరికొంతకాలానికి ఓలక్షరూపాయలకి విమానంమీద సంపూర్ణగ్రహచారపు టిక్కెట్టున్నా దొరుకుతాయనిన్నీ, అప్పుడుజీవరాసులు సశరీరంగా ఈరేడులోకాలూ పర్యటనంచెయ్యవచ్చుననిన్నీ శాస్త్రజ్ఞులు నమ్ముతున్నారు.

కొత్త వోట్లు

'వోటు' అనేది తెలుగులోకి దిగిన ఇంగ్లీషుమాటల్లో ఒకటి. పట్లాటలో ఉన్న 'వటు' అనేది దీనికి కొంత సంబంధం గల తెలుగుమాట. కాని దానికి కేవలతుల్యంకాదు. మొన్నటి ఎన్నికల్లో అక్షరాస్యులు కాని భారతీయులుకూడా చాలా మంది తమవోటుసాధించారు. కంటపడే వస్తువు కాకపోడంనించి 'వోటు' అంటే చాలామందికి తెలియలేదు. క్రమేపీగాని తెలియదు. 'ఉయ్యాల వోట్ల సంబరంట, వోటంటే యేటిబాబూ!'

అని నన్ను ఒక పరిచితుడు అడిగాడు. 'వోటు' అంటే 'ఇష్టం' అని చెప్పాను. 'నా యిష్టమేనా, బాబూ' అన్నాడతడు. 'నీయిష్టమే కాదు, ప్రతివాడి ఇష్టమూ కనుక్కొని, దాన్ని పరిపాలించడానికి మంత్రులు వగైరాలని తయారుచేస్తారు' అన్నాను. 'మరి, నాయిష్టం అన్నారు కాదు బాబు, మరి!' అని మళ్ళీ అతడడిగాడు. 'అవును. నిన్ను ఎవరి సలహామీద పరిపాలన చెయ్యాలో ఆవ్యక్తిని ఎన్నుకోమన్నారు. అంతేగాని ఆలనా పాలనా లేకుండా నీయిష్టం వచ్చినట్లు ఉండమన్లేదు' అన్నాను. 'బస్. ఇంతేనా బాబు. అయితే నాకు తెల్దు' అనేశాడు. ముసలాయన ఇంకా చల్లగా ఉండి దౌర్జన్యరాహిత్యమో అని ఉరుముతూండడంవల్ల కాకపోతే ఎన్నికలు ఇంత నెమ్మదిగా నడిచి ఉండవ్ అని చాలామంది నమ్మకం. ఈసారి ఎన్నికల్లో ముఖ్యవిశేషాలు రెండు. మొదటిది ఎన్నికలు రంగురంగులుగా జరిగాయి--వర్ణఆశ్రమధర్మాన్ని అనుసరించి వ్యాపారం జరిగింది. ఈ వర్ణవిశేషాలు మన రాజధాని మరికొన్ని చోట్లానూ. ఇతరచోట్ల జంతువిశేషాలు! పోటీగా నిల్చే అభ్యర్థుల్ని పార్టీవారే రంగులు కోరుకోమన్నారు. ఒకపార్టీ ఎరుపు కోరుకున్నారు. ఎరుపురంగుకి అధిష్ఠానదైవం అంగారకుడు. ఎరుపురంగు మ్యాపులమీద ఇంగ్లీషువారి రంగు. ఆరంగు తేతది దంభానికీన్నీ, ముదరది క్రోధానికన్నీ, శక్తి, బలం, పట్టుదలా వీటికి చిహ్నమని జ్యోతిష్కుల సిద్ధాంతం. అల్లానే పసుపు రంగు. దానికి దైవం బుధుడు. అది జ్ఞానానికి చిహ్నమని

గ్రంథాలు చెబుతున్నాయి. ఆరీతిగానే ఆకుపచ్చకి, దైవం చంద్రుడనిన్నీ, రెండురకాల ఆకుపచ్చ ఉందనిన్నీ ఒకటి దగాకిన్నీ, రెండోది కరుణకిన్నీ చిహ్నాలనిన్నీ కూడా పుస్తకాలు చెబుతున్నాయి. ఇదిగాక తెలుపు. తెలుపు వర్ణమే కాదనీ, ఒక వేళ వర్ణమనుకుంటే సకలవర్ణ సమావేశమనిన్నీ ఉంది. 'రంగులు—వాటితత్వములు' అని ఈ నడుమనే ప్రచురంఅయిన ఒక గ్రంథంలో ఆకుపచ్చ అనే వర్ణం, పసుపుపచ్చలోంచి విడిచిపోయిన వర్ణం అనికూడా ఉన్నది. నేను విలోమజ్యోతిష్కుణ్ణి అవడంచేత సంగతి జరిగిపోయిం తరవాత చెప్పవలసొచ్చింది.

జీర్ణం కాకపోయినా 'వోటు' అనేమాట తెలుగు వాళ్లు ఎల్లానో మింగి ఇదవుతున్నారుకాని, ఈ తెలుగువాళ్ళప్రాలుద్ధం కొద్దీ మరోమాట బయల్దేరింది. అది చాలా ప్రమాదాలుకూడా తెస్తోంది. ఒక ఇంగ్లీషు చదువుకున్నాయన ఒక రైతుతో 'ఏమయ్యా 'బూతు' కి వెళ్ళివచ్చావా ?' అని అడిగేసరికి అ రైతు నాలుగువేళ్లూ అంటుకునేటట్టు ఆ పెద్దమనిషిని ఎడం దవడమీద ముద్రకొట్టాడు. 'ఏమిట్రా ఫూల్' అని ఆయన అనేసరికి, రైతు ఆ ముక్క ఇంకోటిచ్చుకుని, 'ఇంగ్లీషు సదివావు! బూతేటయ్యా నీకు !' అన్నాడు. అప్పుడు నలుగురూపోగై, రైతుని ఆపి, ఆయనమాటల్లో వ్యత్యాసం ఏమీలేదని, అది ఎన్నికల బూతనీ, చెప్పి రైతుని ఒప్పించి సాగనంపారు. 'ఈయాల పోలితీర్థంట్రోయ్' అని జనం అనుకోడంకూడా వినిపించింది. అది 'పోలింగు' కి వచ్చినపాట్లు! ఆ వోట్లువేసే భవనాలకి

ఎదట నీడఎక్కడా లేకపోవడంవల్లా, జరాజరా మనుష్యుల్ని లోపలికి వొదలడానికి స్త్రీలుకూడా ఉండడంనించి వీళ్లేకా కొందరు ఎండలో చాలాసేపు ఖణాయించి, లోపలికి, వెళ్ళేసరికి, కళ్ళు పచ్చపడిపోయి, కామెర్ల మనిషల్లా అయి, అన్నిపెట్టెలూ పచ్చగా కనిపించి అసలు పచ్చ ఏదో కనుక్కోడానికి బాధపడ్డారు! అందులికి పెట్టెలుండే వరస చెప్పి పంపించారట. భర్తపేరు చెబితేగాని ఒకావిణ్ణి పీల్లే దన్నారట. పక్కవాళ్లు చెప్పినాసరే, ఆవోట్ల ఉద్యోగి, ఆవిణ్ణే చెప్పమని పట్టుపట్టారట - తలుపు దగ్గిర అమ్మలక్క లంతా పట్టుబట్టినట్టు! ఆవిడ సిగ్గుచొప్పున చెప్పలేక వోటు పోగొట్టుకుందిట! ఆవిడ చర్యలో పౌరుషప్రకటన ఎంతమాత్రం లేకపోడంవల్ల ఆ వూరి స్త్రీ సమాజంవారు తమ సభలోంచి ఆవిణ్ణి తొలగించినట్టు తెలుస్తుంది. ఈఎన్నికల్లో రెండో విశేషం జమిలి వోట్లు, ముప్పేటవోట్లు. కలిసి వెళ్ళినప్పుడు ఉమ్మడి ప్రచారాలూ, విడివిడిగా వెళ్ళి నప్పుడు జమిలివోటుగాని, ముప్పేటవోటుగాని తనికే ఇమ్మనీ, తక్కిన ఒకదూ గాని, ఇద్దరూగాని మన్నే అనీన్నీ ప్రచారాలు జరిగినట్టు వదంతులు. సత్యాసత్యాలు తెలిసే వ్యాపారం కాదిది. అసలు వైరిపక్షుల్లో సభ్యులు ఇటువంటి ప్రచారాలు చేశారేమోకూడా తెలియదు. పచ్చరంగూ ఎర్రరంగూఅంటూ వర్ణభేదాలు వచ్చింతరవాతా మన్నా, జమిలివోట్లు వచ్చింతరవాతానున్నా బయల్దేరిన ప్రమాదం ఇదే. కొన్ని పెట్టెల్లో ఓటుచీట్లుకాక కరెన్సీ నోట్లు కూడా దొరికాయని జనం అనుకున్నారు. మన్యంవేపునించి

వచ్చిన ఓ పెట్టెలో తెలుపిల్లలు కనిపించాయిట, వోట్లుమాత్రం లేవట! పరీక్షలు జరిగిన కొన్నాళ్ళకిగాని ఫలితాలు తెల్పడం కష్టం. పరీక్షలు తీసేస్తే బాగా చదువు సాగుతుందని చాలా మంది ఉద్దేశం. ఒకవేళ అవి తీసేసినా జీవితపరీక్ష తప్పదు. ఫలితాలు రాకపూర్వం అభ్యర్థులు మార్కులు మదింపులు వేస్తూంటారు. ఇప్పుడంటే మార్కులుకూడా ప్రశ్నలచివర అచ్చుకొట్టి చెప్పేస్తున్నారుగాని కొంతకాలంక్రిందట మార్కులనేవి తెలుసుకోవాల్లాగ పరీక్షాధికార్లు తమదగ్గిరే ఉంచుకొనేవారు. ఆ మదింపులు చాలా చిత్రంగా ఉంటాయి. ప్రతివాడూ, ఎంత అధముడైనా సరే, ఆ మదింపులలో నూటికి 35 వచ్చేటట్టు వెయ్యగలడు. "వస్తూరికి 10 తీసేస్తా దఫుకో, ఫలానాప్రశ్నకి సగం పోతుందనుకో, ఓటడిగితే మరోటి రాశాను గనక ఫలానాప్రశ్నకి 15 పోతాయనుకో, పేజీ తిరగేస్తే మరి రెండు ప్రశ్నలున్నాయి నేనవి అక్కడ చూడలేదు గనక వాటికి 20 పోతాయనుకో, అయినాసరే నాకు ప్రతిసబ్జెక్టులోనూ హీనపక్షం 35 రావాలి. ఫలితాలు తెలిశాక తిరవాత ఆ విద్యార్థి కనిపించడు. ఎందుకంటే వాడికి మార్కులన్ని సబ్జెక్టులూ కలిపి 35 వచ్చిఉండవ్. అల్లాగే, ఎన్నికల అభ్యర్థులు కూడా వోట్లు లెక్కవేసుకుని విజయం మదింపు వేసుకుని ఉంటారు. కాని ఓడటంలేని విజయం ఉండదు. తిట్లు, ధనం, శ్రమ, ఎత్తులు జిత్తులు, ప్రతివ్యూహాలూ, నిజాన్నిమించే అబద్ధాలూ వగైరా ఉంటేనేగాని నెగ్గడం ఉండదు; ఓడటం ఉండదు!

కోతులు

ఎల్లాగైతేం, చివరకి, రాజమండ్రీకి కొన్ని కోతులు దిగాయి. ఇవి మన్యపునరుకా, అద్దరివా, ఇద్దరివా అనే మీమాంస తేలలేదు. పెంకాములు కొత్తగా కాల్పించిన వారు కుమ్మర్లతో కుట్రచేసి, పురపాలక సంఘానికి అర్జీపెట్టుగుని, వార్ని విశ్వాస రాహిత్య తీర్మానంతో బెదిరించి, వారిచేత మరోజిల్లావార్ని ఒత్తుకుచేయించి వీటిని తెప్పించారని కింవదంతి. యథార్థం నరుల్లో తేలనప్పుడు వానరుల్లో అసలుకష్టం. అయినా మా స్వకీయవిలేఖరి కొంతకాలంనించి వాటితో పరిచయం ఉన్నావాడవడంవల్ల ఇట్లా రాస్తూన్నాడు.

ఇవి కోతులు. అనగా పండుకోతులు. కొంతకాలం కిందట కొన్ని కొండముచ్చులు కూడా రాజమండ్రీ వచ్చాయి. అవి నల్లకోతులు. ముప్పై నల్లవాటికీ ఒక ఎర్ర కోతి సమాధానం చెబుతుంది. ఇవీ అవీ కూడా వెనక అద్దేని ఒకతోటలో ఉండేవి. చుట్టుపక్కల్నించి రోజూ సాయంత్రపువేళా, సెలవు రోజుల్లో పగలంతానూ, వాళ్ళ సన్నిహితజ్ఞాతులైన పిల్లలు కొందరు కుక్కలతో కూడా వచ్చి వాటిని పరామర్శించి పోతూండేవారు. మనిషికీ కోతికీ సంబంధం ఏమంటే జంతుజాలంయొక్క ప్రెసిడెంట్, వైస్‌ప్రెసిడెంట్ సంబంధం. వెళ్ళే పిల్లల్లో కొందరు కొండముచ్చులికి రొట్టెముక్కలు వగైరా గిరవటేస్తుండేవారు. వాటితో యుద్ధంచేసి ఆ ముక్కలు ఎవరికీ

అందకుండా చేస్తూండేవి కోతులు. కొండముచ్చులు జీవించడం దుర్భరం అయింది. ఒకనాడు అవన్నీ అక్కణ్ణించి పోవాలనుకుని ఓపడవ ఎక్కాయి. పడవవాళ్ళు బేజారెత్తి దిగిపోయారు. అప్పుడు ఆ యిద్దరు పల్లెవాళ్ళనీ ఓపాతిక కోతులు చుట్టేసి పడవ ఎక్కించింది, వాళ్లు దర్శించి పడవ పాయు ద్రోసిందాకా ఊరుకోలేదు వాళ్లు గ్రహించుకుని, ఓపూట శ్రమపడి పడవ నడిపి వాటిని ఆగట్టున దిగవిడిచి పోయారు.

పండుకోతులు ఇదంతా చూస్తూనే ఉన్నాయి. తమరిపని బాగానే ఉందనుకున్నాయి. కాని ఆచుట్టుపక్కల భూస్వాములు వీటిబాధ పడలేక వీటినికూడా వలలేసి పట్టి రెండుమూడు పడవలు ఇవతలిగట్టుకి రవాణాచేశారు. అవి ఈఊరు రాగానే ఈఊరు కుర్రసమాజపు గౌరవకార్యదర్శికి వర్తమానం మొదట అందింది. ఆతడు తన సంఘంతోకూడా వెళ్లి, 'కోతీయ్! నీ ముక్కు నాముక్కు దురద' అని ప్రతీదాన్నీ ఆహ్వానించాడట. అనగా గోక్కోడం అనేది నీకూ నాకూ సామాన్యధర్మం. మనిద్దరం ఓటే-అని. తక్షణం ఈకుర్రాళ్లు లోగడ అనేకచోట్ల గెల్చిపొందిన అల్లరి 'షీల్డు' వెంటనే తమ రేంగే సేద్దాం అనా ఏమిటి దప్మా అనిపించేట్టు ఆ కోతులు ఇళ్ళన్నీ సోదాచేశాయి. వాటికి అవ క్ష్యాహార మతం అవడంచేత కాయలూ పళ్లూ వాడుకున్నాయి. అవికూడా సంఘజీవులు గనక మనిషి ఒంటరిగా ఎక్కడేనా దొరికినప్పుడు మీద పడతాయి. ఈమధ్య ఒక ఇంగ్లీషు చదివిన ఆయన వాటిని కర్రతో బెదిరిస్తే, అవి తిరగబడేసరికి, ఆయన

వీటికి కండలేని మనిషి గనక చటాల్న ఇంటో కెళ్ళి ఇంగ్లీషులో వాటిని చెప్పుకుంటూ ఫెడీమని తలుపు వేసుగుని కుర్చీ ముక్కలయేటట్టు కూర్చున్నాడట. ఒక కొంటెపిల్లవాణ్ణి కూడా అవి గీకేశాయట. తమలో కొందరేనా అర్హులైనవాళ్లు ఉండక పోరు, వారిని ఏదో ఫీజుకి అప్రెంటిస్‌లుగా స్వీకరించి తగిన తరిఫీదు ఇప్పించవలసిందని, కుక్కసంఘం, మర్కటసంఘ గౌరవాధ్యక్షుడికి అర్జీ పంపినట్లు చాలామంది అనుకుంటున్నారు.

[మాటవరస (6)—1938
రాజమండ్రి
ఆర్ట్సు కాలేజీలో
27 _ 2 – 1938 తారీఖున
పూర్వ విద్యార్థి సంఘ వార్షికోత్సవ సందర్భములో
అధ్యక్షులైన
శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి సమక్షంలో,
చదివిన మాటలు]

౧. భూమి యుద్ధాలు

భూమిమీద యుద్ధాలు జరుగుతూనే ఉన్నాయి. యుద్ధం అనేది ఎక్కడా కలికంలోకేనా లేకుండా రూపుమాపా లనే ఆదుర్దాలో గొప్పజాతులవాళ్లు యథాశక్తిగా వీలైనన్ని ఆయుధాలు తయారుచేసుకుంటున్నారు. యుద్ధాల్లో ప్రాచ్య యుద్ధాలూ, అప్రాచ్య యుద్ధాలూ కూడా లేకపోలేదు. ఆంగ్లేయులు ప్రతిచోటా గోడమీద పిల్లి వాటంగా ఉంటారని వదంతి. అదిగాక వారిలో వృద్ధజంబూకతుల్యులుగా ఉండే రాజ్యాంగ వేత్తలు చాలామంది ఉన్నారని పుకారు. అతి మధురంగా ఉండి ఇవతలవాణ్ణి బుటక వేయించే సమర్థింపు సమాధానాలు చెప్పడానికి వాళ్లకికి సాటిలేరు. ఇటీవల ఆబిస్సీనియా, స్పెయిన్, చీనా దేశాల్లో గదా యుద్ధాలు జరిగింది? వాటిని ఇంగ్లీషువారు ఎట్లా సమర్థించారో చూడండి. 'ఎబిస్' అంటే ఇంగ్లీషులో అఖాతం అనే అర్థం ఉండడంచేతనున్ను, తమరి కవి అయి

వున్న డాక్టర్ జాన్సన్‌గారు పూర్వకాలంలో 'రాసిలస్' అనే గ్రంథంలో అబిసీనియా వారిని గాలిలోంచి దిగి ఎవరో తంతారని జోశ్యం చెప్పిఉండడం చేతనన్నా అబిస్సీనియా పోయింది, మనం ఏంచేస్తాం అన్నారు. ఇక, స్పెయిన్ అనే మాటలో 'పెయిన్' అంటే బాధ రాసిపెట్టి ఉండడంవల్ల స్పెయిన్ దేశం బాధల్లో పడిపోయింది, ఎవరేం చెయ్యగల్రు, పొమ్మన్నారు. మరి, చీనా అంటే ఇంగ్లీషులో పింగాణీకి యాథ్యర్థం అవడం వల్ల ఆ దేశం ముక్కలుముక్కలు అయిపోతోంది. దేవుడు దిగొచ్చినా ఆ ముక్కలు అతుక్కోవు ఊరుకోండి అని అన్వయించి చెప్పేశారు. [ఈరచనచేసిన కొన్నాళ్లకి జర్మనీవారు ఆస్ట్రియాగాని ఆపోశనం పట్టారు. ఇదివరదాకా మింగుడుపడే దేశాలయొక్క ప్రారబ్ధం గురించి వాపోయే ఇంగ్లీషువారు ఈ మాటు మింగే దేశంయొక్క మహిమనే సమర్థించారు. 'జర్మ్' అంటే ఇంగ్లీషులో పురుగు గనుక, జర్మనీవారు తమ చుట్టు పక్క దేశాల్ని (అనగా, లోగడ రైన్‌లాండు నేడు ఆస్ట్రియా, రేవు సుముహూర్తం రాగానే జెకోస్లోవేకియా వగైరాలు) వేటినైనా సరే పురుగుపట్టినట్టు పట్టి కొట్టేస్తారు. మనం కళ్లప్పగించి చూస్తున్నా సరే, లేక ఒక వేళ దైవాద్యా కళ్లు నెప్పెట్టిన పక్షానికి మూసుకున్నాసరే నాయుద్ధాగాని ప్రత్యవాయముగాని లేదని రాసిస్తాం అన్నారు.] కాని యుద్ధాల్ని అరికట్టడానికి నానాజాతిసమితి భూమిమీద కల్లా ఉత్కృష్టమైన సంఘం అని కొందరి ఊహ. అది ఉండబట్టే భూమిమీద ప్రజ ఇప్పటి

లాగ ఏదో ఒక మాదిరిగా నేనా మన్నగలుగుతున్నారు నయం కదూ అని వారనేది. ఇతరులు: అసలు ఈ నానాజాతిసమితి వల్లే యుద్ధాలు ఎక్కువయినాయి, బహుశా ఆ సమితికి తగని పని కలిపించడానికే యుద్ధాలు మరీ చెప్పినమాట వినకొచ్చి, వెనకటికంటె విస్తారంగానూ ఘోరరూపాంతరకంగానూ అవుతున్నాయని అంటాము. కొందరు: జాతులన్నీ శక్తివంతం అవుతున్నాయి అంతకంటె ఎక్కువశక్తి ఉంటేనేగాని జాతుల్ని అదుపెట్టగల సత్తా సమితికి ఉండదు. జాతులికి చతురంగ బలం ఉంటూన్నప్పుడు, వీళ్ళని అదుపాజ్ఞల్లో ఉంచడానికి, జాతిసమితివారికి రెట్టికి రెట్టుగా అష్టాంగబలం గాని, తప్పితే పంచాంగబలంగాని ఉండాలి, జాతులకి విమవాయుబలం ఉంటే జాతిసమితివారికి విమాకాశబలం ఉండాలి. అటువంటి సాధనాలు ఈ సమితికి చేకూరడం అసంభవంఅయి సమితివారు జాతులకి తత్వోపదేశం చెయ్యడం బరిమీదపడి దోచుకుపోయే రౌడీమీద వల్లూడిన బ్రాహ్మణ్ణి తోసిబెదిరింపులా ఉంటుందని, నమ్ముతారు. అనవస్సులో ఊహ మంచిదైనా దండించే ప్రాణం తక్కువైనప్పుడు న్యాయ ప్రతిపాదన కల్లవార్త. అందుకని, వీరికి శాస్త్రాంతి అప్పీలుగా ఒక చిన్న నానాగ్రహ సమితి ఏర్పాటయితే యుద్ధం అనేమాట లేకుండా చెయ్యచ్చునని న్యాయప్రియులు పలుకుతూన్నారు. సమితిలో గ్రహాల్ని చేర్చడం మనం అనుకునేటంత కష్టం కాదని వీరి వాదన. ముందు చంద్రుడు. చంద్రుడి దగ్గిరికి 49 గంటల 24 నిమిషాల్లో

వెళ్ళచ్చుట, వెళ్ళి అక్కడ ఒక పార్లమెంటు స్థాపించవచ్చుట. అదివరకే అక్కడ ఏదేనా కాఫీహోటలులుగాని ఉన్నట్టాయినా దాన్నే పార్లమెంటుగా ఒప్పించవచ్చుట, తీరామోసి అదే మిలిటరీహోటల్ అయితే అదే పార్లమెంటుగా ఒప్పుగోవచ్చుట. ఇల్లాకే, అంగారకుడు దగ్గిరికి వారంరోజుల్లో క్షేమంగా చేరవచ్చుననిన్నీ అక్కడ నీరు ఉష్ణాతికముప్వీనమున్నా నేల పాతిక వీనమున్నా అవడంచేత అంగారకజనం భూజనంకంటె అధమం నాలుగురెట్లు శారీరకులూ బుద్ధిమంతులూ అయివుంటారు గనక అంగారకుణ్ణి గ్రహసమితిలో చుల్కాగా చేర్పించవచ్చుననిన్నీ, శుక్రుడికి ఒక కన్ను లేకపోవడంచేత అతణ్ణి ఒక పత్తాసికి లాక్కురావచ్చుననిన్నీ, సూర్యుడు దూరానికి దుర్నిరీక్ష్యుడుగాని దగ్గిరకెడితే మనమాస్త్రరే అనిన్నీ, బుధుడు సూర్యుడికి కేవలం తెలిపిగల సత్తరకాయి గనక వాడి విషయంలో అట్టే యిబ్బంది ఉండదనిన్నీ, గురుడు శుద్ధమెట్టరున్నావట్టి నాయినా గనక పెండికట్లూ అతనూ మన్ని చూసే నరికే వాడిలి మన పక్షం చేరతాడనిన్నీ, సెలవిస్తారు. ఇక ఒక్క శనిమాత్రం మిగిలిపోతాడు, వాడు కొంచెం పేచీలు పెట్టి సమితిలో చేరడేమో, 'ఏడెక్కడో శనిలాగ పోగయాడు రా మరీనూ' అని వాణ్ణి శనివిరగడ చేసుగునైనా సరే, భూమిమీద మరియుద్ధం అనేది రానీకుండా కట్టుదిట్టం చేస్తారని జ్ఞానులు ఊహిస్తున్నారు. ఇన్ని గ్రహాలయొక్క కూటమి జరిగినప్పుడు భూమి అనేదే ఏవూ ఆనవాలూ లేకుండా పోతుంది గనక, అప్పుడు జరిగే

భూమియుద్ధాలు సమేతూ దృష్టికి అందవు కాబట్టి వాటినిఅనతే జరగనివాటికింద కట్టుగోవచ్చు, ఆక్షేపణ లేదు, అని దైవజ్ఞులు కూడా పైమాట భాయవరుస్తున్నారు. ఆగ్రహ సమితిలో ఉండతగ్గ ప్రాతినిధి ఏజాతి, ఏమతం, ఏభావ వాడు అయి ఉండాలో (పాతరాజులు తోసిరాజు లయూరు గనక) నిరంకుశ రాజుల దగ్గర్నుంచి సిఫారసులు తీసుకుని సిద్ధంచేసి ఉంచడానికి ఒక ముక్తసరు కమిషను ఏర్పాటు చేస్తున్నారు. ఈకమిషనులో ఎవరెవరు ఉండాలి అనేదాన్ని గురించి ప్రస్తుతం దారుణం అయిన వాదోపవాదం జరుగుతోంది.

౨. మంత్రివర్గం.

ఎవరిపని మీద వారుంటారు. కాంగ్రెసు మంత్రులు ప్రతి రోజూ ఉదయాన్ని టెలిఫోనులో, "నేను ఈరోజు మంత్రినేనా" అని తమ పైవార్ని పిల్చి కనుక్కున్న, ఆ తరువాతే కాగితాలు చూస్తూంటారని వింటాం. ఈమధ్య బీహారు మంత్రుల రాజీనామా, ఒకటి భూకంపంలాగే వినబడింది. దాని దెబ్బ మద్రాసుకి కూడా తగుల్తుందా అని కొందరికి ఊహకలిగింది. ఆసందర్భంలో తమరికి మంత్రిత్వం దొరుకుతుం దేమోనని కొందరు జాతకాలు పట్టిగెళ్లి జ్యోతిష్కులికి చూపించారు. వాళ్లు రా దేమో అనిచెప్పగా వాళ్లనికొట్టి వాళ్ళచేత అవచ్చు అనిపించుకున్నారు. కొందరు ఘాటో, టీపార్టీ, ప్రాణాయామం

లేకుండా అవుట్లతో ఊరేగింపూ ఏర్పాటుచేసి, లోపాయికారీగా బజానాలు పారేసి ఒక వేళ తమ కేమంత్రిత్వం గనక వస్తే ఏమేమి చెయ్యదల్చుకోవాలో దాని తాలూకు డ్రెస్ రిహార్సల్ వేసుకున్నారు మేష్టర్లకి భయం పట్టుకుంది. ఈమధ్య కోట్లుఅక్కర్లేదు మామూలుగా మనిషి వెళ్లి పాఠం చెప్పినా తెలుస్తుంది. ఒకడు వేషం వేసుకుంటే ఇంకోడికి గౌరవాగౌరవాలు హెచ్చనూ హెచ్చవ్ తగ్గనూ తగ్గవ్ అని పైవారు ఒప్పుకున్నారు. అంచేత డబ్బులేని మేష్టర్లు కూడా కోట్లాదిగా దానం చెయ్యడానికి తరుణం వచ్చింది. కాంగ్రెసు మంత్రివర్గం పోతుందేమో అని అనుమానం రాగానే మళ్లీ ఆదానం చేసిన కోట్లు ఎవళ్లకిచ్చేశారో కనుక్కుని, వాళ్ళకి స్వరూపానికి ఇంకోచొప్పున ఇస్తాం అని చెప్పి వాళ్లు అవిలోగడ తొడుక్కున్నా. మరి ముందు తొడుక్కోవద్దు కేటాయింపుగా తమరు చెప్పే వరకూ ఉంచమన్నారట. ఈలోపుగా వైస్రాయిగారు ఋణ నివారణ అంగీకరిస్తారా లేదా, మద్రాసుకి, అన్నప్పుడు మరీ భయం చాలా ముందికి వేసింది. ఇప్పుడిప్పుడు కొంచెం సర్దుకుంటున్నారు.

3. రైలు - బస్సు

రైలు రాక్షసవాహనం అని శ్రోత్రియుల నమ్మకం. అందుచేతనే అందులో వేసే బొగ్గుని 'రాక్షసి బొగ్గు' అంటారని వారి వాదం. బస్సుకూడా యమవాహనం అయిన దున్న యొక్క కోవకి చెందిన ఇనపజాతి అవడంవల్ల, రైలుకీ బస్సుకీ

ఎప్పుడూ సవితి పోరే. బస్సు గర్వం ఏమనంటే, తను గడప గడపకీ కూడా వెళ్ళగలనని! రైలు, అల్లా ఆ బిగించిన పట్టాల మీదే గాని, అవి దాటి ఇవతల కాలెట్టలేదు. ఆ పట్టాల గొడవ కాస్తా వొదిలిపోతే, ఎక్కడికి బడితే అక్కడికి రైళ్ళు కూడా వేంచేసి బస్సుని పాతిపెట్టేసి ఉండేవి. రైలు వాడికి ఈ విషయమైన దుగ్ధ పట్టుగుని బస్సులాంటి రైలుకారు వేశాడు; అద్దమైన చోట్లా ఆగడం సాగించాడు, తంటాలు పడుతున్నాడు గాని, పట్టాలు విసర్జించడానికి వీల్లేకొచ్చి ఇదవుతున్నాడు. బస్సువాళ్ళు బస్సుని పొడిగించి క్రమేపీ యాభై మందికీ వందిమందికీ, ప్రయాణ కాలంలో కూడా శుభాశుభాలకి అక్కరకొచ్చే రకంవి చెయిస్తారట. వీరి పోటీల్లో, ఉభయులూ రేట్లు తగ్గించుకోడం జరిగింది. కానైతే, ఎక్కిన వాళ్ళకి, ఇంకా అరటి పళ్ళూ గట్రా ఎదురివ్వడం దాకా రాలేదు. ఇల్లాగ్గా రైలు వారూ బస్సువారూ అన్యోన్య వైషమ్యాలున్న వాళ్ళైనా, జనానికి పుణ్యం ఆర్జించుకునే మార్గాలు చూపెట్టడంలో సమానులు. రైలువాళ్ళు స్త్రీలనీ అంధుల్నీ చర్మరోగుల్నీ వికలాంగుల్నీ ఉచితంగా పంపించి, ప్రయాణీకులు స్వల్పదానంతో సశరీరంగా తరించే తరుణం కల్పించి పెడుతున్నారు. రైలులో సీజను టిక్కెట్లతో యాచించేవాళ్ళూ, రైలుపాష్టితో వడ్డీ వ్యాపారాలు చేసేవాళ్ళూ ఉన్నారు, నేను వాళ్ళతో ప్రసంగించాను. బస్సువారుకూడా సబురు ఒకటికి తల ఒకటికి ఒకకాని చొప్పున బలవంతంగా వసూలుచేసి, వద్దన్నా పుణ్యం ప్రయాణీ

కులకి కట్ట బెట్ట దలచి, వాళ్ళ శరీరాలు బస్సులో బంధింప బడ్డా వాళ్ళ ఆత్మలకి మునుముందు శాశ్వత బ్రహ్మలోక ప్రాప్తి సిద్ధించేలాగు, ఆ డబ్బుపెట్టె శ్రీరామనవమికి పందిళ్ళు కన్నుల వైకుంఠంగా వెలిసింది, అక్కడ మళ్ళీ జ్ఞానమూ మోక్షమూ వత్తూ చిత్తూ అంటూ కూడా అరతేని వాళ్లు అప తీను చేతినే లోగడ 'క్యాస్టు' పొందిన శరీర సౌందర్యమూ నృత్యకళా లయాగాల కళానిధుల్ని పురమాయించి, ఇహం ఏమిటి పరమే గాని అప అడివంటో కబుర్లు చెబుతోచ్చిన వేదాంతులుకూడా పాడిఅన్నం తిని, వెళ్ళి, ప్రొద్దు కూకకుండానే మేళం వెంట్లో హాజరై పోబట్టు చేసి, , సూక్ష్మంలో మోక్షం కరతలా మలకం చేస్తున్నారు. రోడ్డు సుష్టుగా లేదని తెలిసీ కూడా కొత్తసి బస్సుల్ని మనోవేగంతో పోనిచ్చే పాలక వంశంతో పాటు బస్సు యజమానికీ చోదకుడికీకూడా, దాని గమనంవల్ల రేగిన దుమ్మువల్ల పుట్టే వ్యాధుల బాధ్యతలో వాటా ఉండితీ రుతుంది. అంతకంటె ఎక్కువది బస్సువాళ్ళు ప్రజకి చేసే మేలు మరొకటుండి ఉంది. బస్తీలో గేదెలు అరుకు.పల్లెల్లో గేదెల్ని చెరువుల్లో కడుగుతారు. అవి అప్పుడే నీళ్లు అరగిస్తాయి. కాని, చెరువు ఋణం అట్టే సేపు ఉంచవు. బస్తీలో బస్సుల్ని కుళాయిల దగ్గిర కడుగుతారు. బస్సురోజుకి అధమం—తన్నైతేం ఇతరులు తొయ్యడం వల్లనైతేం—యాభై మైళ్ళు నడుస్తుంది. సాధారణంగా రోడ్డుమీద నడుస్తుంది. కాని, చాలా గ్రామాల్లో బాహ్యార్థలంగా ప్రయోగపడే రోడ్ల పక్కల్ని కూడా—

తప్పంగోవలసొచ్చినప్పుడూ అప్పుడూ—నమస్తూంటుంది. అది తిరిగి బస్సు చేరేసరికి దానికి అనువుగ ఉండే చక్రాల పానుగ్రికి ఓ పాతిక చదరపు అంగుళాల మేర ఓ అంగుళం కళనా కాటి గలాంటి కంకర దేహం మూంది పారంలాగ పట్టుగుని ఉంటుంది. మళ్ళీ నేను నున్నాగా బయలుదేరే లోపల దాన్ని శుభ్రపర చడానికి—అవనా, అనేక స్థలాలకి అది స్వయంగా వెళ్ళిఅక్కడ అద్దించుకుని పట్టుగొచ్చిన మహాపాత్యాల ఫలితం అయిన గంధ ద్రవ్యాన్ని పోగొట్టడానికీ—దాన్ని కుళాయి దగ్గరికి తోల్తారు. ఒక్కొక్కప్పుడు క్లీనరు చక్రహస్తుడై మూర్ఖుని, తన వులుంటా ట్సులో ముఖం దాక్కొంగా, కుళాయినీళ్ళ కొచ్చిన అమ్మ లక్కలలోల స్తుతిచేసుకుని 'వస్తాడే' లాంటి గాలవరికి [illegible] పాను తూంటాను. క్లీనరు అనుగున దూరి బస్సుని తోమి కడుగు తూంటాడు. క్లీనర్ని కూడా కుళాయి దగ్గరకడిగితే, ఇక ఆశే లేదు. భూదేవి ఎంత మార్దవంగా ఉండగలదో నీళ్ళకొచ్చిన వాళ్ళకి తెలుస్తుంది, వాయువు ఎంత సుగంధం వహించగలదో ఆవీధి వాళ్ళకి తెలుస్తుంది. బీడిపొగ పైకి వస్తున్నా ఒక్కొక్క గంటకేనా ఆక్లీనరు పిల్లగిలి బయటికి రాడు. బస్సుకి ఈ తలంటు— తలంటు అనేమాట అతిక్కపోతే 'చక్రంటు' అనాలి—పూర్తి అయేసరికి, తను కాని చోట్లన్నీ తిరిగి విశేష శ్రమపడి కాన్త కాస్త పొవ్వానే బెల్లించి తెచ్చిన పదార్థం యావత్తూ ఆ కుళాయి ప్రాంతం యొక్క పరం అయిపోగా, బస్సు 'చూశారా, నాత్యాగం!' అన్నట్టు నిరసంగా ఊరు

కుంటుంది. కొన్ని బస్సులు మంచి రకంవి కాకపోవడంచేత రాలవలసిన పరిమాణంలో దుమ్ము బురద ప్రతీ ఒక కుళాయి దగ్గిరా రాలక పోతుందేమో అనే దిగులు చొప్పున, ఒకే కుళాయిదగ్గిర నాలుగే సిటీలు కూడా రోజుకి కడుతూండడం కద్దు. నగర పారిశుద్ధ్యం ఇందుమూలాన్ని దశనరి అవుతుందని ఒవ్వాగోని వాళ్ళు మందకొడిగా ఆలోచిస్తున్నారని చెప్పాలి.

౪. వార్త

తగుదుం అని తమరు వాదలాదిగా జీతాలు పుచ్చుకుంటూ పెద్దగుం మళ్ళీ మాట్లాడితే దారి చూపెట్టేవాళ్ళం అని పేరు పెట్టుకుని, కుమస్త్రీ నలుగురు గొప్పవాళ్ళు, ఒక యావత్తు సంసారాన్ని చటుక్కున లాక్కెళ్ళి తయారీ లేకుండా నోటీసు లేకుండా భర్తనీ భార్యనీ పిల్లల్నీ, పాపంగాని పుణ్యంగాని మరోటిగాని ఎరగని వాళ్ళని అమాంతంగా షూట్ చేసి, చక్కాపోయారట. మర్నాడు ఆసంసారం వాళ్ళు తమకు పట్టిన పదవికి సంతోషించి, జనానికి టీపార్టీ ఇచ్చారట. చచ్చినవాళ్లు మళ్ళీ ఎల్లా బతికారా అని ఈవార్త విన్న వాళ్లు కొందరు బాధపడగా, “ఓరి మాయిల్లు బంగారం గానూ, ఆ సంసారంవాళ్ళు చావలేద్రా. వాళ్ళని ‘షూట్’ చేసింది ఒక సుప్రసిద్ధ ఫిల్ము కంపెనీవారు రా బాబూ! టాకీలలోకి వెళ్ళడానికి సజీవులైనవాళ్ళు ఎవళ్ళైనా సరిపోతార్రా! తక్కిన

వాళ్ళు కూడా వనికొస్తారు గాని స్థావన, దహన, ఉద్బంధన క్రియల ధర్మమూ అని, ఆనకం దొరకరట్రా! అని గ్రహించుగున్న వాళ్ళు తెలియచెప్పారట!

౫. కల

ఒక ఊళ్ళో ఒక విద్యార్థికి ఈమధ్య ఒకనాటి రాత్రి కలొచ్చిందట. అందులో తనకి ప్రస్తుతం పాఠాలు చెబుతూన్న మేష్టర్లంతా ఒకేసారి గతించిపోయినట్లు అనిపించిందట. ఆసంగతి అతడు తన ముఖ్యస్నేహితుడితో ఒట్టెట్టించుకుని చెప్పాడు. వాడెళ్ళి మార్కులకోసం ఒక మేష్టరుతో ఈ కాస్తా ఊదాడు. ఆ మేష్టరు మొదటికుర్రాణ్ణి పిల్చి. 'ఏమోయ్, నేను పోయాను అన్నావుట గా!' అని అడిగాడు. 'నేను అల్లా చస్తే అన్లేదండి' అని కుర్రాడు మొగాయించాడు. 'పైగా, అబద్ధా లోటా?' అని కుర్రాణ్ణి మేష్టరు గదమాయించాడు. 'నేను మొత్తం మీద చెప్పినప్పుడు మిమ్మల్ని ఒక్కర్నే అన్నట్టు మీరు దేవుళ్ళాడ్డం ఎందుకు?' అని కుర్రాడు అన్నాడు. కతనగా నంగతులు మోసే జనం అధికార్లకి ఈ జట్టీసంగతి మోసేశారు. ఆ మేష్టరు సజీవుడా నిర్జీవుడా అనే సంగతి తేల్చడానికి ఒక ఉపసంఘాన్ని వారు ఏర్పాటుచేశారు. మేష్టరు సంఘసభ్యుల్ని యథాశక్తిగా, వీలైతే వాళ్ళ ఇళ్ళకి కూడా వెళ్ళి దర్శించి, ఆశ్రయించి, తను బతికున్నట్టే వారు తీర్మానించేలాగు చూసు

గున్నాడు. ఈ సంగతి ఊరంతా పనగలిసిపోయింది. విద్యార్థులంతా ఆగ్రహించి, ఒక మేష్టరు మాత్రుడు తమసాటి విద్యార్థిని అనవసరంగా తూలనాడి కూడా క్షమాపణ వేడుకోని కారణంచేత తమరికి పాఠాలమీదా, సెలవుకాని రోజులమీదా, మేష్టర్లమీదా అసహ్యంపుట్టి, సమ్మెకట్టి కట్టి రైల్లో వెళ్ళిపోయారు. చాలా గందరగోళంగా ఉంది. ఈసంగతి పైకి తంతికొట్టి, శ్రీ గిరిగారిని అక్కడికి రప్పిస్తారనిన్నీ, రాజే కుదరవచ్చు ననిన్నీ అనుకుంటున్నారు.

మాటవరస (7)—1943

[15-12-43 తేదీని రాజమండ్రీ ఆర్ట్సు కాలేజీ వర్ధంతినీ, పూర్వ విద్యార్థిసంఘం వార్షికోత్సవమున్నూ జాయింటుగా కాలేజీలో జరిగిన సందర్భంలో, సాయంత్రసమావేశానికి అధ్యక్షులైన శ్రీ కొండి వెంకట రామమూర్తిగారి సమక్షంలో, కార్యక్రమం భారీగా ఉన్నప్పటికీ కాలయాపన నిమిత్తం నాకు ఇవ్వబడిన వ్యవధి పురస్కరించుకుని నేను ఈ క్రింది రచనలో చాలాభాగం అనేశాను.]

(1) చాలామంది తెలుగువాళ్ళ నమ్మకప్రకారం పెద్ద దేవుడు ఒకడే. అంతవరకు సరియే. కాని ఆ ఒక్కడూ సంస్కృత 'నేతి' పదార్థంలో పురశ్చరణచేసిన మీదట తయారవుతాడే కాని తెలుగుదివసునకి అందడు. మరి ఆ ఒక్కడికీ తమన్ని సిఫార్సు చేసి పెట్టేందుకు తెలుగువాళ్ళు నియమించుకున్న చిల్లర దేవుళ్ళు ముక్కోటి. వాళ్ళల్లో ముఖ్యంగా ముగ్గురు ఎవరంటే, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు! బ్రహ్మకి సంస్కృతమే కాని తెలుగు రాదుకదా! మహేశ్వరుడి వ్యాపారమే ఆఖరు మాటగనక అది తెలుగైతే, ఏమైతేం! వారిలో తక్కిన విష్ణువు (బుక్కయినప్పుడు భాగవతటాకీల్లో వేషాలెయ్యడమే కాక) అవతారాలెత్తాడు. ఆ మొదటి నాలుగింటిల్లో ఏభాషా లేదు. వామనంలో పాతాళభాష. శ్రీరాముడికి జన్మతః హిందీ, వ్యవహారతఃరంగా అరవసింహళభాషలూ వచ్చునట! పరశురాముడికి కూడా ఉత్తరాదిభాషేట. బలరామకృష్ణులకి గుజరాతీ, బుద్ధుడికి టిబెట్టు అప్పుడే క్రీస్తుపభాషా స్వంత

భాషలు. కలికి సంగతి ముందు తేలవలసిందిగనక, కలికి తెలుగు వస్తుందనుకోడానికి వీల్లేదు. సనకసనందనాదిమునిసంతతికి పరాపశ్యంతులేదు. తెలుగువాళ్ళ పూర్వ మతకర్తలైన శంకర, రామానుజ, మధ్వులవి ఆంధ్రేతరభాషలే. నేటికాలంలో కొన్నికొన్ని తెలుగుకుటుంబాలలో నవీనమతకర్తలుగా ఎంచబడే రామకృష్ణ, రధోస్వామి, హరనాధ్, సాయిబాబావంటి వాళ్ళది తెలుగుకాదు; వాళ్ళకి తెలుగురాదు. తెలుగులో ‘చనినా రాధ్యరు చక్రవర్తులు’గదా అంటే వాళ్ళల్లో ఎవడూ తెలుగులో పుట్టనేలేదు. తెలుగు కవనం చెప్పిన కృష్ణరాయుల వంటివాడికి వచ్చిన భాషలు గమనిస్తే అతడి మాతృభాష తెలుగే అని తేల్చడం కష్టం. తెలుగువాళ్ళ రాజుల్లోనూ రాజ్యాల్లోనూ చాలామంది తెలుగుని పోషించినా, దూరసంబంధ బాంధవ్యాలు కలవాళ్ళవడంచేత, వాళ్ళల్లో పలువురికి తెలుగు రాదు; వచ్చినా లిపి తెలియదు; తెలిసినా అన్వయం చిక్కదు. తెలుగూ వచ్చి, తెలుగుపోషణా చేసినవాళ్ళు గుడుగుడు గుంచంలో పడ్డారు. నేటికీ గొప్ప తెలుగువాళ్ళు తెలుగు వచ్చినా వాడరు. తెలుగు వాడకుండా ఉంటేగాని తెలుగు వాళ్ళచేత గొప్పవాళ్ళనిపించుకోలేరు. తెలుగుదేశం విడిచి అన్యత్రా వెళ్ళిన తెలుగువ్యక్తి యొక్క గొప్పతనంగాని తెలుగు వాళ్ళకి అన్తూండదు. వీటినిబట్టి చూడగా ఆరాధించడానికీ, పూజించడానికీ, మెచ్చడానికీ, నమస్కరించడానికీ, దాసోహం చెయ్యడానికీ, శిరసావహించడానికీ, విశ్వసించడానికీ, అంతర్యాం

ఇవ్వడానికి అంతలవాళ్ళు - దేవుళ్లు, చిల్లర దేవుళ్లు, ఋషులు, చిల్లర ఋషులు, మతకర్తలు, చిల్లర మతకర్తలు, పాలకులు, చిల్లర పాలకులు - యావద్విశిష్టమూ తెలుగుప్రమేయం లేని వాళ్ళు అయితే తప్ప తెలుగుజనానికి మనస్సు స్థిమితపడదు గావును, హృదయం తృప్తిపడదు గావును అని తెలుస్తుంది. పై చెప్పిన మధ్యవర్తుల్లో ఎవరు తెలుగుబాధ అవగాహన చేసుకుని పెద్ద దేవునికి సమర్ని సిఫార్సుచేస్తారనో తెలుగువాళ్ళ ఉద్దేశం! తెలుగు తెలియని పై మధ్యవర్తుల ముఖతా పెద్ద దేవుడు తెలుగుక్షోభ ఇంతవరకు ఒఖ్ఖమాటైనా వినివుంటాడా అని! జోం! చిత్రమవుతుంది. కాగడ ఎప్పుడూ తెలుగురవళ్ళే విని ఉండకపోతే పెద్ద దేవుడికి ముందుముందు మనం ఏని తెలుగు తెలుస్తుందో ఇంజెక్షన్ ఇవ్వాలో! అదిసరి, కీడెంచి మేలెంచ మన్నాడు - అసలు ఆ పెద్ద దేవుడికి తెలుగువచ్చునో, లేకపోతే. తగిన తెలుగువాళ్లెల్లి ఆయన్ని మొదట తెలుగుబళ్ళో వేసి అధమం ఏ 'బేసిక్' తెలుగో సృష్టించి నేర్పి తరవాత తెలుగులో ఆతడితో వ్యవహరించాలో! ఏమో! తెలుగుగురించి పెద్ద దేవుడికి ఇంకా ఏం పాట్లు రాశాయో ఎవడెరుగును !

(2) ఒక తెలుగువాళ్ల ఇడెన్ పార్టీలో ఇడెన్ యొక్క ప్రథమసృష్టికర్తలు అరవలా, ఆంధ్రులా అనే మీమాంస వచ్చింది. మూడువందల వళ్ళకిందటినించీ ఆ పేరు తెలుగులో ఉందని ఒక ఆంధ్రుడు ప్రమాణాలిచ్చాడు. కాని వస్త్రవ్యయం లేకుండా, నేవళికంగా ఇడెన్ చెయ్యడంలోని నేర్పూ, ఇడెన్‌కి

సాంబార్‌కీ ఉండే అన్యోన్యరసాయనిక మైత్రి ఆవిష్కరించడంలోని సూక్ష్మబుద్ధి కనపరచినవాళ్ళు అరవలేగనక అరవంలోంచే 'ఇడెన్' తెలుగులోకి వచ్చిఉంటుందని ఇంకో ఆయన అన్నాడు. వయినం తెమల్లేదు. వాళ్ళిద్దరూ కేకలేసుకుని, తిట్టుకుని ఇడ్డెన్లు పుచ్చుకుని కొట్టుకున్నారు. తక్కినవాళ్ళు యథాశక్తి చొప్పున ఏమీ చెయ్యలేక నోరుతెరిచి మధ్య నుంచున్నారు. తరవాత ఒక చిన్న పార్లమెంటరీవాదన పూర్వ లిఖితం చేసి అక్షరాలా, ఒడుదుడుకుల్లేకుండా, కానిచ్చారు. అయినా కేసు పైసలుకాలేదు. ఆఖరికి, పోనీ గొప్పవాడుగదా, నేడో రేపో వృద్ధిలోకి రాబోతున్నాడు ఆ మాత్రం తెలియకుండా ఉంటాడా అనుకుని, లండన్‌లో మంత్రిగావున్న సర్ ఆంటోని ఇడెన్‌గారికి రాసి ఈ సంగతి స్థిరపరచడానికి ఒప్పుకున్నారు. ఉభయపక్షాలకీ జయకరమైన సరియైన జవాబు ఆయన ఇవ్వకపోతే వెంటనే ఎంత ఖర్చైనాసరే ఈ విషయం యూడామ్‌కీ, ఈవ్‌కీ అప్పీలుచేస్తారని అనుకుంటున్నారు. కొన్ని కొన్ని విషయాల్లో ఆంధ్రులకి మా చెడ్డ పట్టుదల!

(3) ఈ మధ్య ఒక ముఖ్యపట్టణంలో నటనక్షత్రాల్నీ, రంగకారల్నీ పోగుచేసి సంగీతనాటకం ఆడిస్తానని ఒకరు పూచీపడి శపథంచేశారు. మొత్తం రు. 1500 నక్షత్రాలకి ఇవ్వడానికి ఒప్పుకుని ఉత్తరప్రత్యుత్తరాలు నడిపి, 15 రోజుల పూర్వం నించీ టిక్కెట్లు అమ్మించారు. ప్రదర్శనం తేదీనాటికి ఎనిమిది వందల రూపాయలు టిక్కెట్ల అమ్మకంవల్ల వచ్చి

న్నట్టూ, నక్షత్రాలకి సొమ్ము పూర్తిగా పంపకపోవడంవల్ల వాళ్ళు ఊళ్ళోకి రావట్టూ తెలిసి నాటక ప్రదర్శనం ఆగింది. టిక్కెట్లు కొనుక్కున్న జనం నిమిత్తం లేక వాళ్ళ ఎదట కోపం వహించి మోటైన తెలుగు వచనంలో ప్రతిజ్ఞలు చేశారు. ప్రదర్శనానికి రూ. 1300 కొత్తపెట్టుబడితో మరోసుముహూర్తం పెట్టబడింది. టిక్కెట్లు కొనుక్కున్న వాళ్ళు క్రోధానికి కళ్ళెం పెట్టి 'ఆలస్యం అయితే అయింది, ఏం చేస్తాం కర్మం' అనుకుని ఆగలేక, ప్రదర్శనశాలకి ఎక్కడారు. ఆరోజుకి కూడా అనుకున్న నక్షత్రాల్లో ఒక నక్షత్రం కారణాంతరాలచేత రాక, అనుమతి లేకుండా తన పేరు అడ్వర్టయిజ్ చేసినందుకు పూచీదారుమీద డిఫమేషన్ వేస్తానని రాశారుకూడానూ! రాగనాటక సభవాళ్ళు ఆశాభంగంవల్ల కోపం వెఱ్ఱి కెత్తిపోయి టిక్కెట్టుసొమ్ము వాపసు కోరారు. నాటక రసాస్వాదన సశాంతంగా, సక్రమంగా జరిగేటట్టు చెయ్యాలని వచ్చిన పోలీసులు పూచీదార్ని అరెస్టుచేసి నాటక రంగంమీదకి హాజరుపెట్టారు. పూచీదారు "డబ్బంటే వాపసుఇచ్చెయ్యమన్నగాని, డబ్బు అయిపోయింది" అన్నారు. సభవాళ్ళు అంతవరకే నాటకం చూసి మరీ ఎంతో కోపం వచ్చి వెళ్ళిపోయారు. ఏవిధమైన హాని పూచీదారుకి కలగకుండా కాపాడి పోలీసులు పంపేశారు. టిక్కెట్లు కొనుక్కున్న వాళ్ళ కోపం ఇంకా పెరుగుతూనే ఉందనిన్నీ, ఆ కోపం రికార్డుచేయిస్తారనిన్నీ, అది ఎవరిమీద చూపెట్టాలో అనే సంగతి నిర్ణయించడానికి ఓ కోపకళాపరిషత్తు పెడతా

రవిన్నీ అనుకుంటున్నారు. మొత్తంమీద వెలుగుడి దగ్గరా ఉండే సొమ్ము ఏకమై ఎవరిద్వారానో బ్యాంకులో పడడంవల్ల ఆ నగరంలో కొంత ఇన్ఫ్లేషన్ తగ్గిందనీన్నీ, అల్లాంటివి దేశోపకారమేఅనిన్నీ ఆ సందర్భంలో టిక్కెట్టు కొనుక్కోనివాళ్ళంతా ఏకగ్రీవంగా తీర్మానించారు.

(4) ఆంధ్రులకి 'ఆదర్శం' 'పూర్ణం' అంటే ఇష్టం. ఏదైనా సరే, ఉంటే ఎల్లా ఉండాలీ అంటే ఆదర్శప్రాయంగా, పరిపూర్ణంగా ఉండాలి, లేకపోతే అసలుండకూడదు. పని ఏదైనా చేస్తే, ఎల్లాచెయ్యాలి? ఆదర్శంగా చెయ్యాలి. (అనగా ఏమిటేమిటో ఎవడూ, తనూ కూడా చెప్పడానికి వీల్లేనంత మహాఘనంగా చెయ్యాలి) లేకపోతే!- లేకపోతే పని మానేసి, నోరుమూసుకుని వాజమ్మలా కూచోవాలి. సర్వసాధారణంగా ఈ రెండో మార్గం జరుగుతూంటుంది- అనగా శూన్యం! ఇదే ఆకాశం. అందుకనేగావును నేటి అధ్యక్షులైన తెలుగుఅధికారి పృథివ్యాపస్తేజో వాయురాకాశాల లబ్ధిగురించి ఆలోచించి తెలుగుజాతికి ఆకాశపదార్థం సమృద్ధిలో ఉండడంవల్ల మరి సప్లై చెయ్యవలసిన అవసరం లేదని గ్రహించుకుని, పృథివ్యాపస్సులు ఇప్పించడానికి ఏర్పాట్లు చేయిస్తూ తేజోవాయువులు వాడుకోడానికి సలహాలు ఇస్తూఉన్నారు. భూతపంచకాన్నీ, ఆంధ్రజాతినీ వీరు చాతుర్యంగా శోధించారు. "శాంతి శోధిస్తుంది" అని శాస్త్రంగదా!

(5) ఒక అబ్బాయికి జబ్బుచేసి, కాళ్ళే కాళ్ళే చుట్టంటే

జోకుపుట్టింది. ఆ జబ్బులో చుట్ట ముట్టేవాడు కాడు. మళ్ళీ అతడు చుట్ట కాల్చగలగడం అనేది రోగం మళ్ళిం దనడానికి సూచనగదా అనిగాబోలు, వాళ్ళ నాన్న "మావాడు మళ్ళీ హాయిగా ఎప్పుడు చుట్ట కాల్చుకుంటాడోగదా" అంటూ బెంగెట్టుకునేవాడు. అల్లాగే మేం చిరకాలం ఆంధ్ర పేపరుమిల్లు గొట్టం కేసి చూస్తూ "ఈ మర ఎప్పుడు ఆడి ఈ గొట్టంలోంచి ఎప్పుడు పొగ వస్తుందో కదా!" అని బెంగెట్టుకున్నాం! కొంత కాలానికి మిల్లు నిర్వహించడానికి ఆంధ్రేతరులు వచ్చేంతరవాత అంతపనీ జరిగింది. ఆంధ్రంలో పని జరగడానికి ఉండవలసిన ఒక లోటూ పూడింది, మరి అంతరాయాలు లేకుండా మర నడుస్తుంది అనుకున్నాం! కాని ఇంతట్లోనే మళ్ళీ ఆగిపోయి ఊరుకుంది. ఒక స్ట్రైకుంటుంది. తెలుగుగడ్డమీదకి బంగాలీ మరాటీ గుజరాతీవంటి ఏ ఆంధ్రేతరుడొచ్చినా కూడా పని ఇంతేగాబోలు నిస్సందేహంగా ఈ స్థలంలో ఏదో మాహాత్మ్యం ఉంది. లక్ష్మణుడు రాముడిమీద కేకలేసి కొట్లాడని గాథ చెప్పే స్థలం ఇదే అనో, దీనికి చాలా దగ్గరనో ఏదేనా శాసనం దొరుకుతుందేమో ఆ తెలుంతిగా వచ్చింది వ్యవహారం!

(6) ఈ రాజమండ్రి కాలేజీ పూర్వ విద్యార్థిసంఘంలో చాలా మంది వృద్ధ పురుషులు ఉన్నారనే విచారమేనా లేకుండా, చిరకాలంనించి ఓల్డ్‌బోయిస్ ఎసోసియేషన్ అని ఉంటూండే పేరు పోగొట్టి ఈ సంఘానికి ఓల్డ్‌స్టూడెంట్స్ ఎసోసియేషన్ అనే మారుపేరు పెట్టించడానికి తగినకారణభూతులైన సోదరీ

మణులు విద్యానంతరం ఆంధ్రగృహాభ్యుదయానికే కాక, ఆంధ్ర దేశాభివృద్ధికి కూడా తోడ్పడ గలందులకు తీర్మానించుకున్నారని తెలుస్తుంది.

(7) పురపాలకవర్గాన్ని చూస్తే ముచ్చటేసిపోతుంది. తమకి డబ్బు ముష్టివేసిన మహామహులకే తను ఓటు అనబడే మాన పత్యాన్ని అమ్ముకుని, పురమహాజనం పాలకవర్గ సభ్యాన్ని సృష్టించుకుంటారు. విశేష వ్యయంతో అటువంటి గౌరవ సభ్యత్వం ఆర్జించిన పాలకసభ్యులు స్వంత పెట్టుబడి సంగతిమరిచి పోవాలనిన్నీ, నిష్కామ కర్మ మాత్రమే చేస్తూ నిరంతరం జన సేవ సాగిస్తూ ఉండాలనిన్నీ పురజనంయొక్క తరవాత కోరి కలు! ఎక్కడ సాగుతాయీ! అక్కళ్ళు కూడిస్తే కొంగాము ణేలు పండుతాయా? డబ్బోసి సభ్యత్వం కొనుక్కోడం వెట్టి చెయ్యడానికీ, మాట్లాడవడానికీనా! పెట్టుబళ్లేనా దక్కాలా! పుర జనానికుండే ఉమ్మడిఆస్తులు బోలెడు: దొడ్లు తోటలు పండిళ్ళు భవనాలు వీధులు బజాళ్ళు విశాలమైన భూమి-కాలవలుమురుగు కాలవలు చెరువులు నూతులు వగైరాలలోని జలం- ప్రాణం తీసే శత్రుక్రిమికీటకాలు స్నిహమ్మత్తులు లేని దీపాలు-వీటిల్లోంచి గుణవృద్ధిగా బయల్దేరే సువాసనతోనూ, దోమల్తోనూ ఉండే వాయువు- ఊరుదాటి కొంత మేరవరకూ కూడా ఆకాశం! ఇల్లాగా పంచభూతాత్మకం! ఇటువంటి ఉమ్మడి ఆస్తిని జనం తరఫున రక్షించి ఉద్ధరించడానికి డబ్బు కావలసిఉంటుంది గనక అది పురజనం దగ్గిర్నించి పన్నులరూపంగా వసూలు చెయ్యడవు విషయంలో పురపాలక వర్గంలో సభ్యులు ఒక్కడా అన్నట్టు

కలిసి పోతారు. ఇదితప్ప బహుశా అంతా కలిసే విషయం మరోటి ఉండదు. అక్కణ్ణించి నిష్కామకర్మలో చెయ్యవలసిన వ్యాపారం గురించి వర్గంలో పార్టీలు పుట్టడం, ఆపార్టీలు రెండుకంటే ఎక్కువకాకుండా చెయ్యడానికి తడియత్నాలు జరగడం! కాని వాటిల్లో చిన్నపార్టీ ఏదో, పెద్దపార్టీ ఏదో తేల్చడానికి బ్రహ్మశక్యం కాకుండా ఉండడం! ఎంచేతనంటే, చిన్నపార్టీలానే కనిపిస్తూ కన్ను మూసి తెరిచేవరికి అది ఆంజనేయులుతోకలాగ పెరిగిపోయి కనిపించడం, మరోటి మంచి మేతమేసిన పెద్ద పార్టీలాకే కనపడుతూ మనం అల్లావెళ్ళి ఇల్లా వచ్చేసరికి శల్యావశిష్టంగా కుమ్మించిపోడం జరుగుతూంటాయి! ఇక అంత చాంచల్యంగల పార్టీల్లోని సభ్యులు అదృష్టవశంచేత పురం పాలించడం ఎరగనివాళ్ళో, ఒకవేళ పురం పాలించడం అనేది విశ్వప్రయత్నంచేసి తెలుసుకున్నా ఆ ఒక్కటీమాత్రం ఎప్పుడుపడితే అప్పుడు చటుక్కున మరిచిపోగల ప్రజ్ఞ ఉన్నవాళ్ళో, తమరి హక్కుల్ని గురించిన నిబంధనలుమాత్రం బోధపడి తమ బాధ్యతల గురించిన నియమాలు అవగాహన కానివాళ్ళో, జబ్బపుష్టి శరీరదార్ఢ్యమూవా కలిగి ఏ దేనా కుర్చీలాంటిది ఎదటివాడిమీద విసరవలిసొచ్చినా, అవతలవాడు చిన్న కోసుబిల్లలాంటిది తమమీద గిరవాటేసినప్పుడు కానుగోవలిసొచ్చినా సామర్థ్యం, నేర్పూ, సాహసం, నిస్పృహా కలవాళ్ళో అయినారా, పురజనానికి బొందెలోనే మోక్షం! ఒకే శరీరంయొక్క కాలు కలని తన్ని, నోరు

చేతిని కరిచి, కాలు కన్నొడిచి, చెయ్యి పొట్టని కుమ్మి వ్యవహారం చేటవ్వాను ఆ శరీరాన్ని పాలించడం కష్టమూ, కష్టతరమూ! అల్లానే పురపాలనకూడా చాలా కష్టం! పురం అంటే శరీరంకూడానూ!

(౮) ఇది యంత్రయుగం. జీవితసౌకర్యాల నిమిత్తం దినదినమూ కూడా కనిపెట్టబడే యంత్రాలకి హద్దులేదు. ఎటొచ్చీ, అవన్నీ జనానికి అందుబాటులోకి వచ్చేసరికి ఆలస్యం అవుతూ ఉంటుంది అదికాక చంద్రుడియొక్క ప్రతిబింబం భూమిదగ్గిర్నించి ఇరవైఆయిదుమైళ్ళ దూరంలో మాత్రమే పడేటట్టు చెయ్యగల లెన్సు తయారుచెయ్యగలిగారు. ఆ లెన్సులో ఒకవేళ అంగారకుడులో జనం గనక ఉంటే, వాళ్లుకూడా ప్రత్యక్షంగా మనికి కనపడిపోతారట! ఇక, నిజంగానే అంగారక జనం కలిపించారా, యూరప్, అమెరికాఖండాలవాళ్లంతా వరిగట్టి అంగారకుడులో వలసరాజ్యాలు స్థాపించి, తప్పనిసరి అయితే యుద్ధాలు చేస్తారు. ఉన్నట్టు అల్లాంటి వలసలో కూడా మనకీమనకీ కొట్లాటలు జరగకపోదాన్నించి స్వరాజ్యం చేతిలో పడదు, పడినా మనవాడే మరోడు అది ఉన్నవాడి దగ్గిర్నించి ఊడలాక్కుని పార్సెల్ కట్టి అంగారకుడిలోకి పంపించేస్తాడు. ఏ గ్రహాలు ఏమట ఆయేది యథాప్రకారానికి లోటు లేకుండా మనకి తయారవుతుంది!—మరొకటి. ఆమధ్య ఆకాశం మీద ఎక్కడో తెల్లటి మచ్చలాంటిది ఒకటి గోచరించిందట. కొత్తగా తయారుచేసిన ఒక పెద్ద లెన్సుతో దాన్ని చూడగా

అందులో పది వేలకి పైగా నక్షత్రాలు ఉన్నట్టునూ, ఒక్కొక్కటి మన సూర్యుడికి ఓ వెయ్యిరెట్లు సైజులో ఉన్నట్టునూ తెలిసిందట. మన సూర్యుడికి నత్తరకాల్లు అయిన మన భూమి మీద ఉండే పబ్లిక్కి ఎన్నుకోబడ్డ ఒక్కొక్క అధ్యక్షుడు మరి తనంతటతాను సృష్టిలో పేదననుకోవలసిన అవసరం కనపడదు! కాని అనుకునేవాళ్లున్నారు!! మరో చిత్రమైన యంత్రం కనిపెట్టారు. అది ఒక టోపీ ఆకారంలో ఉండే ఎలెక్ట్రిక్ యంత్రం! అది ధరించి విద్యార్థి క్లాసులో నిద్రపోవచ్చునట-కాదు, నిద్రపోవాలిట! ఆ యంత్రం అప్పుడు జరిగే సంగతులన్నీ విద్యార్థి మెదడుకి బదలాయించి తాను లేవగానే ఆ సంగతులన్నీ వాడి స్మృతికి తెస్తుందట! ఆరీతిగా విద్యార్థియొక్క స్మృతిలోకి వచ్చిన సంగతులకి మరుపు అనేదే ఉండదుట! పరా:—అటువంటి రకము నిద్రపోతూన్న మేష్టరుచేత పుస్తకమనుకున్న పాఠం చెప్పించగల యంత్రం వచ్చినా బాగానే ఉంటుంది కదా అని పరితపించే మేష్టర్లు ఉంటే ఉండవచ్చు. వాళ్లందరికీ ప్రస్తుతం అలాంటి యంత్రం రాలేదు కనక మన సానుభూతి. ఆ యంత్రంకూడా వస్తే వాళ్ళకి మన ధన్యవాదాలు!

(9) ఆరితేరినవాళ్లకి పవిత్రాపవిత్రాలంటూ ఉండవు కాని, అల్పులకి ఉంటాయి. అందులోనూ కొందరు పవిత్రమని ఎంచే దాన్నే మరోకొందరు అల్పులు అపవిత్రం అని ఎంచడం చాలా సార్లు జరుగుతూంటుంది. మనుష్యులతోపాటు భాషలూ అల్లాగే అయినాయి, వాటి కేమొచ్చిందో! చూడండి. 'పార్'

అంటే ఒక భాషలో 'పవిత్రం', 'ఇస్తాన్' అంటే 'స్థానం' అని అర్థాలు! అటువంటి పవిత్రస్థానాన్ని ఆ భాషలో ఉచ్చారణ చెయ్యగానే మరో భాషలో అర్థం పవిత్రం కాకపోడం సరిగదా కేవలం అపవిత్రంగా కూడా ఉంటూండడం చాలా శోచనీయం. భాషల ఘోషవల్ల ఎన్ని మారాముళ్లనుకున్నారు, అక్క-మాలిన మారాముళ్లు!

(10) పరోక్ష సంగతి. ప్రస్తుతం యుద్ధం ఆగి, శాంతి సూర్యోదయం అవడానికి అరుణోదయం అయిందని యుద్ధ నేతలు సెలవిచ్చారు. యుద్ధం ఆపోసం మూడు మాత్రల్లగా—ఒకటి: ఒకరు కాళ్లు అప్పగించగా రెండోవాళ్ళు కాళ్ల బేరానికి రావడం! రెండు: కొట్టుకునేవాళ్ళకి విసిగెత్తిపోడం! లేక, మూడు: యుద్ధానికే విసిగెత్తి అది ఏ అంగారకుడులోకో లేచిపోడం! ఏ విషయంగానూ కూడా జోస్యం చెప్పడం కొంచెం ఇబ్బంది. అందులో ఏదేనా సంభవానికి ముందే స్పష్టార్థపదాల్లో జోస్యం చెప్పడం మరీ చిక్కు! అయినా సాహసించి ఇల్లా చెప్పవచ్చు: చాలాభాగం ఈ సెలాఖరుకో, ఇంకా ఏమన్నా సశేషం ఉంటే వచ్చే ఏప్రిల్ నాటికో యుద్ధం ఫీదాగా ఆగిపోతుంది! "ఎల్లా చెప్పగలవ్? ఒకవేళ ఆక్కరాలే!" అని ఎవరికేనా సందేహం కలగవచ్చు. ఒకవేళ ఆక్కరాకే, పోనిండి, దానిమాట దానికే ఉటుంది! న్యాయాన్ని నయాన్ని చెప్తా! వాళ్ళావేళ్ళా పడి ఛేమాల్తాం! నోరూ నెత్తీ బాదుకుని కేకలేస్తాం! "ఏమానం" రోజులు గనక